నేటి దినపత్రిక
ఉత్తరాంధ్ర
# సూర్య
శనివారం
29-03-2025
పేజీలు 8
విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం
విజయనగరం
శ్రీకాకుళం






## నరసన్నపేటలో
# బెట్టింగ్ భూతం

- లక్షల్లో క్రికెట్ బెట్టింగులు
- కొన్ని ప్రాంతాల్లో పేకాట శిబిరాలు
- వీధిన పడుతున్న కుటుంబాలు
- సామాజిక మాధ్యమాలలో ఫిర్యాదులు
- సమగ్ర విచారణకు ఆదేశించిన ఎస్పీ

**నరసన్నపేట, మార్చి 28, మేజర్ న్యూస్ :** నరసన్నపేట ప్రాంతంలో క్రికెట్ బెట్టింగుల జోరు కొన్ని కుటుంబాలను కుదిపేస్తుంది. ఐపీఎల్ సీజన్ వేళ జోరుగా బెట్టింగ్లు సాగుతున్నాయి. ఇంజనీరింగ్ విద్యార్థులు, యువత, ధనవంతులు,ధనవంతుల బిడ్డలు, ఈ ఊబిలో పూర్తిగా కూరికికుపోయినట్లు తెలుస్తుంది. ఆన్లైన్ గేమింగ్ బెట్టింగ్ కు యువత ఆకర్షితులై లక్షలాది రూపాయలు పోగొట్టుకుంటున్నారు. నిర్వాహకులు ప్రత్యేక శిబిరాల ద్వారా ఈ వ్యవహారం నడుపుతున్నారు. ఆన్లైన్ గేమింగ్, బెట్టింగ్ ఊబిలోకి యువతను దించుతున్నారు. నరసన్నపేట జూనియర్ కళాశాల మైదానంలో ఈ బెట్టింగ్ వ్యవహారం కొన్ని రోజులపాటు నడిచిందని, నేడు రాష్ట్రంలో పలు పట్టణాలకు తమ సామ్రా జ్యాన్ని విస్తరించారు. ప్రత్యేక బృందం ద్వారా యువతతో టచ్లో ఉంటూ ఆన్లైన్ లో కోట్లాది రూపాయల్లో బెట్టింగ్లు సాగిస్తు న్నారు. క్రికెట్ సీజన్ లేని సమయంలో పే కాట స్థావరాలను, నరసన్నపేట పట్టణంలోని పలు వసతి గృహాలలో (లాడ్జిలు ) నిర్వహిస్తున్నట్లు సమాచారం . జ పేకాట ఆడేవారిని, శని, ఆదివారాల్లో ప్రత్యేక వాహనాల్లో బరంపురం, భువనేశ్వర్, గోవా మొదలగు ప్రాంతాలకు రిసార్టుకు తీసుకువెళ్లి అక్కడ పెద్దమొత్తాల్లో పేకాట శిబిరాలు నిర్వహిస్తున్నారు. ఐపీఎల్ మ్యాచ్ ఆరంభం నుంచి పట్టణంలో జోరుగా బెట్టింగ్ నడుస్తోంది. వివిధ సామాజిక మాధ్యమాల ద్వారా, కొన్ని ప్రాంతాలలో కోడింగు డీకోడింగ్ ప్రక్రియతో ఈ వ్యవహారాన్ని గుట్టు చప్పుడు కాకుండా నడుపుతున్నట్లు సమాచారం. బొంతల వీధి పరిసర ప్రాంతాలలో పెద్ద ఎత్తున పేకాట శిబిరాలు కూడా నిర్వహిస్తున్నట్లు సామాజిక మాధ్యమాలలో విస్తృత ప్రచారం జరుగుతుంది. బెట్టింగ్ నిర్వాహకులపై , జూదగృహాలపై పోలీసులు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. పేట పోలీస్ స్టేషన్ పరిశీలించిన ఎస్పీ : నరసన్నపేట పట్టణంలో జరుగుతున్న బెట్టింగ్ జూధాలపై కఠిన చర్యలు చేపట్టాలని పోలీసులకు సామాజిక మాధ్యమాల ద్వారా విజ్ఞప్తి చేసిన మాజీ ఎంపీటీసీ తెలుగుదేశం రాష్ట్ర వాణిజ్య విభాగపు కార్యదర్శి జామి వెంకట్రావు. 'నరసన్న పేటలోని పెద్దపేటలో ఒక బెట్టింగ్ ముఠా బారిన పడి ఇంజనీరింగ్ విద్యార్థి సుమారు (తరువాయి 2వ పేజీలో)

## విశాఖను అగ్రస్థానంలో నిలిపేందుకు
# సమష్టిగా కృషి చేయాలి

### కలెక్టర్ హరేంధిర ప్రసాద్




**విశాఖపట్నం, మార్చి 28, మేజర్ న్యూస్ :** స్వర్ణాంధ్ర సాకారంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని, అధికారులు సమష్టి కృషి చేసి విశాఖపట్టణం జిల్లాను అగ్రస్థానంలో నిలపాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ నిర్దేశించారు. ప్రజలకు సంతృప్తికర రీతిలో సేవలందిస్తూ, అభివృద్ధి - సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ, సమ్మిళిత ఆర్థిక విధానాలకు పెద్దపీట వేస్తూ ప్రతి ఒక్కరూ వారి కర్తవ్యాలను నిర్వర్తించాలని సూచించారు. ఈ నెల 25, 26వ తేదీల్లో రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి అధ్యక్షతన జరిగిన మూడో విడత కలెక్టర్ల సదస్సు అంశాలను శుక్రవారం కలెక్టరేట్ మీటింగు హాలులో జరిగిన సమావేశంలో జిల్లా అధికా రులకు వివరించిన ఆయన పలు అంశాలపై వారికి దిశానిర్దేశం చేశారు. అన్ని రంగాల్లో విశాఖ జిల్లాను ప్రథమ స్థానంలో నిలపటమే లక్ష్యంగా బా ధ్యతగా పని చేయాలని హితవు పలికారు. రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన స్వర్ణాంధ్ర ఏ 2047 విజన్ ప్లాన్ (తరువాయి 2వ పేజీలో)

# తాగునీటి సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలి



- ఉపాధి కూలీలకు పని గంటలు మార్చాలి
- పాఠశాలల్లో ప్రతి రెండు గంటలకు వాటర్ బెల్
- పశువులకు నీటి తొట్లెలు ఏర్పాటు
- తాగునీటి సమస్య, వడగాల్పులపై కంట్రోల్ రూమ్ ఏర్పాటు
- కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్

**విజయనగరం బ్యూరో, మార్చి 28, మేజర్ న్యూస్ :** ఈ వేసవి లో ఎక్కడా తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలని జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్. అంబేద్కర్ తెలిపారు. వెంటనే అన్ని గ్రామాల్లో ఉన్న అన్ని బోరు బావులను తనిఖీ చేసి, వినియోగంలోనికి వచ్చేలా చూడాలని ఆదేశించారు. పైప్ లైన్ల లీకేజీ లు లేకుండా చూడాలని, రెగ్యులర్ గా క్లోరినేషణ్ చేయాలనీ సూచించారు. శుక్రవారం కలెక్టరేట్ ఆడిటోరియం లో జిల్లా స్థాయి, మండల స్థాయి, నియోజకవర్గం స్థాయి అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి తాగునీరు, వడ గాల్పులు , ఉపాధి హామీ పనులు, పించన్ల పంపిణీ తదితర అంశాల పై కలెక్టర్ పలు సూచనలు జారీ చేసారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వేసవి ప్రణాళికను ఇప్పటికే వేసుకోవడం జరిగిందని, అయితే ప్రతి రోజు వాటిని పర్యవేక్షించాలని తెలిపారు. శనివారం మండల ప్రత్యేకాధికారులు మండల స్థాయి లో సమావేశం ఏర్పాటు చేసి గ్రామ స్థాయి అధికారుల వరకూ పిలిచి ప్రతి గ్రామ పరిస్థితి పై సమీక్షించాలని ఆదేశించారు. తాగు నీటి సమస్య పై మీడియా లో రాక ముందే అధికారులు చర్యలు తీసుకోవాలని, ఈ విషయం లో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని స్పష్టం చేసారు. (తరువాయి 2వ పేజీలో)

## ఎన్టీఆర్ బెల్లం మార్కెట్ యార్డుకు
# పూర్వ వైభవం



### కలెక్టర్ విజయకృష్ణన్

అనకాపల్లి ప్రతినిధి, మార్చి 28, మేజర్ న్యూస్ : ఎన్.టి.ఆర్. బెల్లం మార్కెట్ యార్డు అభివృద్ధికి చర్యలు చేపట్టడం జరుగుతుందని జిల్లా కలెక్టరు విజయ క్రిష్ణన్ తెలిపారు. శుక్రవారం స్థానిక శాసనసభ్యులు కొణతాల రామకృష్ణతో కలిసి బెల్లం మార్కెట్ ను జిల్లా కలెక్టరు సందర్శించారు. బెల్లం మార్కెట్ యార్డు లో ప్రస్తుతం అందుబాటులో గల షెడ్లు, గోదాములు వివరాలు, ప్రస్తుతం వినియోగిస్తున్న వాటి వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ మార్కెట్ యార్డులో గల సమస్యలను, అభివృద్ధికి తీసుకోవలసిన చర్యలు గూర్చి జిల్లా కలెక్టరుకు వివరించారు. జిల్లా కలెక్టరు రైతులతో మాట్లాడి బెల్లం తయారీ విధానం గూర్చి రైతులను అడిగి తెలుసుకున్నారు. మార్కెట్ యార్డులో సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టరు తెలిపారు. మార్కెట్ యార్డులో రైతు బజార్ ఏర్పాటు ద్వారా వ్యాపార కేంద్రంగా అభివృద్ధి చేసి మార్కెట్ యార్డ్ కి పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు కృషిచేస్తామని తెలియజేసారు.

# రైతులకు సకాలంలో విత్తనాలు పంపిణీ చేయాలి: అయ్యన్నపాత్రుడు

**నర్సీపట్నం మార్చి 28 మేజర్ న్యూస్:** రైతులకు సకాలంలో అవసరమైన విత్తనాలు అందించాల్సిందిగా స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు అధికారులను ఆదేశించారు. శుక్రవారం నర్సీపట్నం స్పీకర్ క్యాంప్ కార్యాలయంలో అగ్రికల్చర్ అధికారులతో సమావేశం నిర్వహించిన ఆయన, ఉగాది తరువాత ఏరువాక ముహూర్తం ప్రారంభమయ్యే సమయానికి రైతులకు అవసరమైన విత్తనాలను అందుబాటులో ఉంచాలని సూచించారు.

నర్సీపట్నం ప్రాంతంలో ఆర్‌జెఎల్, సాంబ మసూరి వరి విత్తనాలను రైతులకు సరఫరా చేయాలని అగ్రికల్చర్ అధికారులను ఆదేశించారు. తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడినిచ్చే కొత్త రకాల విత్తనాలు ఉంచనున్నట్లు అధికారులు తెలిపారు. నియోజకవర్గ స్థాయిలో రైతులకు అవసరమైన ఆధునిక వ్యవసాయ యంత్రాలు ఎగ్జిబిషన్ ఏర్పాటు చేసి వాటిపై అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం సమగ్ర శిక్ష అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.



నియోజకవర్గంలోని కేజీబీవీ జూనియర్ కళాశాలలకు నూతన భవనాల కొరకు సుమారు కోటి 20 లక్షల రూపాయల నిధులు మంజూరైనట్లు తెలిపారు. మాకవరపాలెం, వేములపూడి, నాతవరం ప్రాంతాలలో ఏప్రిల్ మొదటి వారంలో భవనాలకు శంకుస్థాపన చేయడానికి ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ అధికారులు ఏడీవో శ్రీదేవి, ఎంఏఓ అప్పారావు, సమగ్ర శిక్ష అధికారులు డీఈ సుబ్బలక్ష్మి, ఈ.నరసింహారావు, ఏఈ రమణాజీ పాల్గొన్నారు. స్పీకర్ అయ్యన్నపాత్రుడను డి పి ఓ శిరీష రాణి. డి ఎల్ పి ఓ మూర్తి సమావేశమై పంచాయతీల అభివృద్ధిపై చర్చించారు.

# అయ్యన్న విద్యాసంస్థల్లో ముందస్తు ఉగాది వేడుకలు



**కె. కోటపాడు, మార్చి, 28 (మేజర్ న్యూస్):** అయ్యన్న విద్యాసంస్థల్లో, శ్రీ విశ్వా వసు నామ, సంవత్సరం ముందస్తు ఉగాది వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల లో వేదికను పచ్చటి మామిడాకులు పసుపు రంగు మాలలతో ఎంతో అందంగా ఆకర్షణీయంగా చేశారు. స్కూలు విద్యార్థిని విద్యార్థులు సాంప్రదాయ వస్త్రధారణలో ఉగాది వేడుక లో ఉత్సాహంగా పాల్గొని ఉగాది పండుగ నిండుతనాన్ని ప్రతిబింబించారు వేడుకలో భాగంగా పంచాంగ శ్రవణాన్ని విద్యార్థులు శ్రద్ధసక్తులతో ఆలకించారు ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాలతో పాటు మహారాష్ట్ర కర్ణాటక దక్షిణ భారత రాష్ట్రాలు హిందూ పంచాంగం ప్రకారం చేసే తొలి పండుగ ఉగాది గురించి ప్రత్యేకమైన రుచులు చెడు గురించి విద్యార్థులు ఎంతో చక్కగా వివరించారు విద్యార్థులకు ఉగాది పచ్చడి అందజేశారు ఈ వేడుకల్లో అయ్యన్న విద్యాసంస్థల అధినేత డాక్టర్ ఖాసిం, విద్యార్థులకు ,ఉపాధ్యాయులకు, అధ్యాపకులకు తల్లిదండ్రులకు, ఉగాది శుభాకాంక్షలు తెలిపారు.

# విశ్వావసు నామ సంవత్సర ఉగాది వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు



**విశాఖపట్నం, మార్చి 28, మేజర్ న్యూస్ :** శ్రీ విశ్వావసు నామ ఉగాది వేడుకలను సంప్రదాయబద్దంగా నిర్వహించేందుకు ఘనంగా ఏర్పాట్లు చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉగాది వేడుకల నిర్వహణపై వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశాన్ని జిల్లా జాయింట్ కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా, ఈనెల 30వ తేదీన ఉగాది వేడుకలను ఉడా చిల్డ్రన్ ఎరీనా ఆడిటోరియంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. తెలుగు వారి సంప్రదాయం ఉట్టిపడే విధంగా మామిడాకుల తోరణాలు, అరటి చెట్లతో అలంకరణలు చేయాలని సూచించారు. కవి సమ్మేళనం, జ్యోతి ప్రజ్వవలన తదితర ఏర్పాట్లలను పర్యాటక శాఖ నిర్వహించాలని ఆదేశించారు. పార్కింగ్ ఏర్పాట్లు మరియు బందోబస్తు ఏర్పాట్లు పోలిసు శాఖ చూడాలని కోరారు. త్రాగు నీరు, శానిటేషన్ పనులను జి.వి.యం.సి అధికారులు చూడాలని అన్నారు. దేవాదాయ శాఖ మరియు సింహాచలం దేవశాస్థనం అధికారులు పంచాంగ శ్రవణం ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా ఆడిటోరియంలో కార్యాక్రమాలను విక్షించేందుకు వీలుగా ఎల్.ఇ.డి స్క్రీన్ లను ఏర్పాటు చేయాలని సమాచార శాఖ అధికారులను ఆదేశించారు. ఉగాది సంబరాలు జరిగే ప్రాంగణమంతా పూలతో అలంకరించాలని హార్టికల్చర్ శాఖాధికారులను జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. మెడికల్ క్యాంపు ఏర్పాట్లు, ఫైర్ ఫైటింగ్ ఎక్విం‌ప్మెంట్ ఏర్పాటు చేయాలని సంబంధింత అధికారులను ఆదేశించారు. విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని విద్యుత్ శాఖాధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో డి.ఆర్.ఒ భవానీ శంకర్, విశాఖపట్నం, బీమిలి ఆర్.డి.ఒ లు శ్రీ లేఖ, సంగీత్ మహాదూర్, జిల్లా అధికారులు తదితరులు పాల్గోన్నారు.

# అవంతిలో ఉల్లాసంగా, ఉత్సాహంగా ‘ అవెన్సిస్ 2కె25’ యువజనోత్సవాలు

## ప్రతిభ ఉంటే ఏదైనా సాధించవచ్చునని అవంతి విద్యాసంస్థల చైర్మన్ ముత్తంశెట్టి శ్రీనివాసరావు ( అవంతి )



**తగరపువలస, మార్చి 28, మేజర్ న్యూస్ :**

అవంతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ ( అటానమస్ ), తగరపువలస క్యాంపస్‌లో "అవెన్సిస్ 2కె25" రెండు రోజులు పాటు జరగనున్న జాతీయ యువజన ఉత్సవాలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమాన్ని అవంతి విద్యా సంస్థల చైర్మన్, మాజీ మంత్రివర్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు , ఈ కార్యక్రమానికి విచ్చేసిన అతిథులతో జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మన రాష్ట్రంలో అవంతి కళాశాలకు ఒక ప్రత్యేకత ఉంది, ఎటువంటి కార్యక్రమమైనా ముందుగా ప్రవేశపెట్టేది అవంతిలోనే మీరు మిమ్మల్ని ముందుగా అంచనా వేసుకోవాలి, చదువుతో పాటు క్రీడా సాంస్కృతిక రంగాల్లో రాణించాలి సమస్యలను ఎదుర్కోవాలి, సమాజంలో ముందుగా వ్యవసాయం పారిశ్రామిక రంగంలో అభివృద్ధితో పాటు శాస్త్ర సాంకేతిక రంగాలలో అభివృద్ధి చెందుతుంది. ప్రస్తుత ప్రపంచంలో సాంకేతిక పరిజ్ఞానం అంతా ఆర్టిఫిషయల్ ఇంటెలిజెన్స్ వైపు అడుగులు వేస్తుందని, మీరు కూడా ఆ రంగాలలో నైపుణ్యాన్ని సాధించాలని హితవు పలికారు. ప్రతి మనిషికి భయం అనేది ఒక సమస్యగా మారింది, మీరు ఎప్పుడైతే భయాన్ని వదిలి ఏదైనా సాధించగలమనే ఆలోచన మీలో వచ్చిందో మీరు కచ్చితంగా విజయం సాధించగల. ఓర్పు సహనం అనేది చాలా ముఖ్యం, ప్రతి ఒక్కరికి ఓటమి ఆనేది సహజం, దాన్ని మనం శ్రమ పట్టుదల కృషితో ఎదుర్కోవాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీ కృష్ణ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె. రాంజీ మాట్లాడుతూ నూతన జాతీయ విద్యా విధానం ప్రకారం ప్రతి ఒక్కరూ నైపుణ్యం సంపాదించే విధంగా, అవకాశాల్ని సద్విని చేసుకునే విధంగా రూపోందించారు, ప్రస్తుతం ప్రభుత్వం కూడా మహిళా సాధికారతకు ఎక్కువ ప్రాధాన్యతనిచ్చి, అన్ని రంగాల్లో మహిళలు విజయం సాధించాలని కోరుకుంటుంది. అలాగే ఉద్యోగ, ఉపాధావకాశములను మీకు ఎంతగానో కల్పిస్తుంది, మీరు అందరు కూడా ఇటువంటి అవకాశాలు వినియోగించుకొవాలని చెప్పారు. కళాశాలలో ఇటువంటి యూత్ ఫెస్ట్ లు వలన క్రీడల్లోనూ, సాంస్కృతిక కార్యక్రమాల్లోనూ చక్కగా పాల్గొని మీరు శారీరక ఆరోగ్యముతో పాటు మానసిక ఆరోగ్యాన్ని పొందుతారని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇండియన్ వెయిట్ లిఫ్టిర్, అర్జున్ అవార్డు గ్రహీత శ్రీమతి నీలంశెట్టి లక్ష్మీ మాట్లాడుతూ క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు అనేవి సమాజంలో చాలా ముఖ్యపాత్ర పోషిస్తున్నాయి. ప్రతి విద్యార్థి చదువుతోపాటు క్రీడల్లో కూడా ఉన్నత ప్రతిభ కనబరిచి రాష్ట్రానికి, దేశానికి, సమాజానికి అలాగే మీ తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకొని వస్తారని నా అభిప్రాయం, అలాగే ఇటువంటి కార్యక్రమాలు వలన శారీరక ఆరోగ్యముతో పాటు మానసిక ఆరోగ్యం కూడా కలుగుతుందని చెప్పారు. సిహెచ్. ఆదిత్య కిరణ్ , అసిస్టెంట్ జనరల్ మేనేజర్, క్వాలిటీ అస్యూరెన్సు, అజినోమోటో బయో ఫార్మా సర్వీసెస్, విశాఖపట్నం మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో చాలా ఉద్యోగ ఉపాధి అవకాశాలు అందుబాటులో ఉన్నాయి ప్రస్తుత ఆర్టిఫిషయల్ ఇంటెలిజెన్స్ ఆధారిత టెక్నాలజీ అభివృద్ధి చెందుతుందని, టెక్నాలజీతో పోటీపడి మీరు మంచి ఉద్యోగము సాధించి, పదిమందికి ఉద్యోగ అవకాశాలు కల్పించే విధిగా మీరు ఎదగాలి అని హితవు పలికారు. ఈ యువజనోత్సవాలలో భాగంగా విద్యార్థులకు వివిధ క్రీడాంశాలు అయినటువంటి బాస్కెట్ బాల్, కబడ్డీ, వాలీబాల్, కోకో, క్రికెట్, త్రోబాల్, చెస్, టేబుల్ టెన్నిస్, బ్యాడ్మింటన్, క్యారమ్స్, స్లో బైక్ రేస్, ట్రెజరీ హంట్, పాటలు పోటీలు, సోలో నృత్యం, గ్రూప్ డాన్సులు, స్కిట్స్, స్టాండ్ అప్ కామెడీ, స్పాట్ ఫోటోగ్రఫీ, షార్ట్ ఫిల్మ్ మేకింగ్, ఎడ్వర్టైజ్మెంట్ కాంపిటేషన్, ఫేస్ పెయింటింగ్ కాంపిటేషన్, ఫ్యాషన్ షో, గ్రాఫిటీ కాంపిటేషన్ మూవీ క్విజ్, రాక్ బ్యాండ్, బాడీ బిల్డింగ్ షో, మెమేస్ క్రియేషన్, డిజైన్స్, మిమిక్రీ మొదలగు సాంస్కృతిక కార్యక్రమాలలో పోటీలో నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు అవంతి కళాశాలల చైర్మన్, ముత్తంశెట్టి శ్రీనివాసరావు, అతిథిలు చేతులు మీదుగా బహుమతులును, ప్రశంసా పత్రములను అందించారు. ఇందులో భాగముగా సాంస్కృతిక కార్యక్రమాలు, విద్యార్థులు నృత్య ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. సినీ నేపథ్య గాయకులైన శ్రీకృష్ణ ఉమా నేహాలు యువతను హుసారైన పాటలతో ఉర్రూతలూగించారు. ఈ కార్యక్రమంలో శ్రీమతి డాక్టర్ ముత్తంశెట్టి ప్రియాంక జనరల్ సెక్రెటరీ, అవంతి గ్రూప్ ఆఫ్ కాలేజెస్, ప్రిన్సిపాల్ డా. బి. మురళీకృష్ణ , డైరెక్టర్ డా. ఎ. చంద్రశేఖర్, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎమ్.బి.వి. రాజు, అవంతి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పి. రామకృష్ణ, పాలిటెక్నిక్ ఇంచార్జి ప్రిన్సిపాల్ జగదీష్, ప్రోగ్రామ్ కన్వీనర్స్ డా. షరీఫ్, డా. అనంతరావు, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, ప్రోగ్రామ్ కోఆర్డినేటర్స్, భోదన మరియు బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

# నవోదయకి ఎంపికైన మినర్వా విద్యార్థి



**నరసన్నపేట మార్చి 28 మేజర్ న్యూస్ :** నరసన్నపేట మండలం జమ్ము గ్రామానికి చెందిన గంగరాపు రాహుల్ ఇటీవల విడుదలైన జవహర్ నవోదయ పరీక్ష ఫలితాల్లో సత్తా చాటి వెన్నెల వలస నవోదయ పాఠశాలలో ఆరవ తరగతి ప్రవేశం సాధించినట్లు స్థానిక మినర్వా ఇంగ్లీష్ మీడియం పాఠశాల ప్రధానోపాధ్యాయులు డబ్బీర్ కిరణ్ చంద్ పట్నాయక్ తెలియజేశారు. గంగరాపు రాహుల్ తమ పాఠశాలలో 5వ తరగతి చదువుతున్నాడని, పట్టుదలతో చదివి నవోదయ ప్రవేశ పరీక్ష ఉత్తమ స్థానాన్ని సంపాదించిన రాహుల్ ని అభినందించిన ప్రధానోపాధ్యాయులు కిరణ్ చంద్ పట్నాయక్. మినర్వా ఇంగ్లీష్ మీడియం పాఠశాల ఉపాధ్యాయ బృందం.రాహుల్ తండ్రి గంగరాపు లక్ష్మణరావు జమ్ము గ్రామంలో చిన్న కిరణా వ్యాపారం నిర్వహిస్తూ ఉంటారని ఆయన అన్నారు. తమ కుమారుడు నవోదయ పాఠశాలలో సీట్ సంపాదించడం పట్ల తల్లిదండ్రులు ఆనందాన్ని వ్యక్తం చేశారు.

# బైపీసీతో ఉజ్వల భవిష్యత్తు



**నరసన్నపేట మార్చి 28 మేజర్ న్యూస్ :** బైపిసి అంటే కేవలం ఎంబిబిఎస్, బిడియస్ కోసమే అనే ఆలోచన వీడాలని , ఈ అర్హతతో ఇప్పుడు మరెన్నో కోర్సులు అందుబాటులోకి వచ్చాయని, వీటితో ఉజ్వల భవిష్యత్తుకు మార్గం వేసుకునే అవకాశం ఉందని డాక్టర్ ఎల్ సంధ్యారాణి అన్నారు. శుక్రవారం పద్మావతి జూనియర్ కళాశాలలో అమ్మాయిల కోసం ప్రత్యేకంగా నిర్వహిస్తున్న ఎంసెట్ ప్రోగ్రాం విద్యార్థులతో ఆమె మాట్లాడారు. పారా మెడికల్ కోర్సులు బైపిసి విద్యార్థులకు ఉన్నత విద్య , ఉపాధి అవకాశాలను అందిస్తున్నాయని అన్నారు. అగ్రికల్చరల్ బీఎస్సీ చేయడం ద్వారా ప్రభుత్వ విభాగంలో వ్యవసాయ శాఖలో వ్యవసాయ అధికారులు గాను, బ్యాంకుల్లో రూరల్ బ్యాంకింగ్ ఆఫీసర్ గా స్థిరపడవచ్చు అని అన్నారు. ఏదైనా ఒక విదేశీ భాష నేర్చుకొని ఆ దేశంలో నర్సింగ్ వృత్తిలో చేరేందుకు అవకాశాలు ఉన్నాయని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ సిహెచ్ దుర్గ ప్రసాద్, అకాడమిక్ ఇన్చార్జ్ శ్రీనివాసరావు, అడ్మిషన్స్ డీన్ ఎస్ రామకృష్ణ పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్యాలయంలో ఎమ్మెల్యే ఆకస్మిక తనిఖీ



**శ్రీకాకుళం, మార్చి 28, మేజర్ న్యూస్:** ప్రజల సమస్యలు తక్షణమే పరిష్కరించి వారికి పరిష్కార మార్గం చూపించాలని, శ్రీకాకుళం నియోజకవర్గ శాసనసభ్యులు గొండు శంకర్ తెలిపారు. శ్రీకాకుళం మున్సిపల్ కార్యాలయం పనితీరుపై ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. అన్ని శాఖల కార్యాలయాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలో ప్రజలకు అనేక సమస్యలు ఉంటాయని , త్రాగునీరు, పారిశుధ్యం, ఆరోగ్య సమస్యలు తదితర అంశాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని , సమస్యలపై ప్రజలు వచ్చేటప్పుడు అధికారులు సానుకూలంగా స్పందించాలని తెలిపారు. ప్రజలు వారి సమస్యలు విన్నవించుకునేటప్పుడు సమస్యను విని పరిష్కార మార్గాన్ని చూపాలని అప్పుడే ప్రజలు సంతృప్తికరంగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, అధికారులు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# ఇరిగేషన్ అధికారులపై కేసులు ఉపసంహరణ

**ఆమదాలవలస, మార్చి 28, మేజర్ న్యూస్:** ఆమదాలవలస మండలం నెల్లిమెట్ట గ్రామం నుంచి పొందూరు మండలం కొల్లిపేట గ్రామం వరకు రెల్లిగడ్డ అభివృద్ధి పనుల్లో ఇరిగేషన్ ఉద్యోగులు ఇష్టారాజ్యంగా వ్యవహరించారని గత ప్రభుత్వం అధికారులపై క్రిమినల్ కేసులు నమోదు చేసింది. రాష్ట్రంలో కూటమి ఏర్పాటు జరిగిన తర్వాత లక్షలాది ఎకరాలకు సాగునీరు అందించే ఉల్లిగడ్డ అభివృద్ధి పనులను చేపట్టాలని ఉద్దేశంతో గత ప్రభుత్వంలో అన్యాయంగా అధికారులపై నమోదు చేసిన కేసును పునః పరిశీలించాలని ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ విజ్ఞప్తిపై స్పందించిన రాష్ట్ర ఇంజనీరింగ్ చీఫ్ అడ్మినిస్ట్రేషన్ డిపార్ట్మెంట్ ఇంజనీరింగ్ అధికారులపై కేసును ఉపసంహరించుకున్నట్లు శుక్రవారం ఉత్తర్వ్యులుజారీ చేశారు. దీనివలన ఐదు మంది ఇంజనీరింగ్ ఉద్యోగులకు 2023లో నమోదైన కేసులో ఊరట లభించింది. దీంతో ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపిన బ్రాహ్మణ సంఘ నాయకులు



**టెక్కలి మే 28 మేజర్ న్యూస్:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచి నాడు నేడు బ్రాహ్మణులకు ఇచ్చిన మాట ప్రకారం ఇచ్చిన రాజకీయ రంగాల్లో ముందంజలో ఉండే విధంగా నేడు వ్యవసాయ కమిటీ చైర్మన్గా బీఎస్ గురుమూర్తికి స్థానం కల్పించడం పై ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మరియు టెక్కలి నియోజకవర్గం కార్యదర్శి వడుగూరి రాజేష్ & సంఘ సభ్యులు ముఖ్యమంత్రికి మరియు సహకరించిన నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.




# ఉద్యోగ, ఉపాధి కల్పనలో ప్రభుత్వాలు వైఫల్యం




**నరసన్నపేట మార్చి 28 మేజర్ న్యూస్ :** సమగ్ర యువజన విధానం అమలు కాకపోవడంతో రోజురోజుకు దేశంలో నిరుద్యోగం పెరుగుతుందని దీనిని వెంటనే నిర్మూలన చేయాలని ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు మొజ్జాడ యుగంధర్, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బొత్స సంతోష్, కొన్న శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. శుక్రవారం నరసన్నపేట పట్టణంలో ఏఐవైఎఫ్ 17వ జాతీయ మహాసభల లోగో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఏడాది రెండు కోట్ల ఉద్యోగాలు భర్తీ అమలు కాకపోవడం వలన దేశంలో నిరుద్యోగం పెరుగుతూ వస్తుందని, మత రాజకీయాల తప్ప దేశంలో యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాల కల్పనపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆలోచించడం లేదని విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థలన్నీ ప్రైవేటీకరణ చేస్తున్నారని దీని వలన ఉపాధి ఎలా కల్పిస్తారని ప్రశ్నించారు. ఉన్నత చదువులు చదివిన నిరుద్యోగులు ఉపాధి అవకాశాలు లేక వలస వెళుతున్నారని, నిరుద్యోగులకు ఆదుకొని నిరుద్యోగ భృతి ఇవ్వాలని, భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్ గ్యారంటీ యాక్ట్ ద్వారా దేశంలో యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేస్తున్న నేపథ్యంలో ప్రైవేట్ రంగంలో కూడా రిజర్వేషన్లు కల్పించాలని కోరారు. మోడీ ప్రభుత్వం మత ఘర్షణలు రాజకీయ లబ్ధి కోసం నేటి వరకు కొనసాగిస్తున్నారని అన్నారు. యువకుల హక్కులు, యువత మార్పు లక్ష్యంగా మే 15 నుండి 18వ తేదీ వరకు తిరుపతి నగరంలో ఏఐవైఎఫ్ 17వ జాతీయ మహాసభలు నిర్వహించడం జరుగుతుందని, దేశ వ్యాప్తంగా వెయ్యి మంది ప్రతినిధులు పాల్గొంటారని, మే 15న వేలాది మంది నిరుద్యోగులతో తిరుపతిలో ప్రదర్శన బహిరంగ సభ నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు అరవింద్, వసంత్, వాసు, క్రాంతి పాల్గొన్నారు,

# చిన్నారుల రక్షణకు బలమైన అడుగు ఫోక్సో చట్టం



**శ్రీకాకుళం, మార్చి 28, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ లీగల్ సర్వీసెస్ కమిటీ మార్గదర్శకత్వంలో జువైనల్ జస్టిస్ బోర్డులో పోక్సో చట్టంపై అవగాహన కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ప్రథమ అదనపు న్యాయమూర్తి కె.ఎం. జామరుద్ బేగం, లీగల్ కమ్ ప్రొబేషన్ ఆఫీసర్ తలే లక్ష్మణరావు పాల్గొని, చిన్నారులపై లైంగిక నేరాలను అరికట్టడంలో పోక్సో చట్టం ప్రాముఖ్యతను వివరించారు. ఈ చట్టం యొక్క లక్ష్యం చిన్నారులపై లైంగిక దాడులు, వేధింపులు, అశ్లీల చిత్రాల నుండి రక్షించడం. 18 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న ప్రతి ఒక్కరూ ఈ చట్టం ప్రకారం పిల్లలుగా పరిగణించబడతారని, బాధితులకు న్యాయ సహాయం అందించడం, వారి గుర్తింపును రహస్యంగా ఉంచడం, వారికి సురక్షితమైన వాతావరణాన్ని అందించడం ఈ చట్టం యొక్క ముఖ్య ఉద్దేశ్యమని చెప్పారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు మరింత వివరంగా మాట్లాడుతూ చిన్నారుల హక్కులు, న్యాయ పరిరక్షణ, నేరస్థులకు కఠిన శిక్షలపై దృష్టి సారించి, సమాజం చిన్నారుల భద్రతకు బాధ్యత వహించాలని సూచించారు. పోక్సో చట్టం ప్రకారం నేరస్తులకు కఠినమైన శిక్షలు ఉంటాయని, నేరం తీవ్రతను బట్టి జైలు శిక్ష జరిమానాలు విధించబడతాయని, తీవ్రమైన లైంగిక వేధింపుల కేసుల్లో మరణశిక్ష విధించే అవకాశం కూడా ఉందని చెప్పారు. చిన్నారులపై లైంగిక వేధింపులను అరికట్టేందుకు సమాజం మొత్తం కలిసి పనిచేయాలని, చిన్నారుల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని న్యాయమూర్తులు పిలుపునిచ్చారు. పిల్లలకు మంచి చెడులను వివరించడం, వారికి అవగాహన కల్పించడం సమాజం యొక్క ముఖ్య బాధ్యత అని వారన్నారు.

# వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులుగా తమ్మినేని శ్రీరామ్మూర్తి



**ఆమదాలవలస రూరల్, మార్చి 28, మేజర్ న్యూస్:** ఆమదాలవలస మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా తొగరాం గ్రామానికి చెందిన తమ్మినేని శ్రీరామ్మూర్తి నియమితులయ్యారు. ఈ మేరకు వైకాపా రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి బుధవారం ఉత్తర్వులు వెల్లడించారు. ఆమదాలవలస మండల అధ్యక్షులుగా నియమితులైన శ్రీరామమూర్తి గతంలో కూడా రెండు విడతలుగా పార్టీ అధ్యక్షులుగా పనిచేశారు. తనపై ఎంతో నమ్మకంతో అప్పగించిన ఈ బాధ్యతను పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని శ్రీరామమూర్తి తెలిపారు. గ్రామాల్లో కార్యకర్తలకు అండగా నిలిచి, ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పనిచేస్తానన్నారు. మండల అధ్యక్షులుగా నియమించినందుకు రాష్ట్రపార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి, ఉత్తరాంధ్ర ఇంఛార్జి కురసాల కన్నబాబు, జిల్లా పార్టీ అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్, పార్లమెంట్ పార్టీ అధ్యక్షులు తమ్మినేని సీతారాం, నియోజకవర్గ సమనవయకర్త చింతాడ రవికుమార్, రాష్ట్రపార్టీ కార్యదర్శి కిల్లి వెంకట గోపాల సత్యనారాయణకు ధన్యవాదాలు తెలియజేశారు.

# జీవనోపాదుల ప్రణాళికలపై శిక్షణ



**ఆమదాలవలస రూరల్, మార్చి 28, మేజర్ న్యూస్:** ఆముదాలవలస మండల మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో(వెలుగు) 2025-26 సంవత్సరమునకు స్వయం సహాయక సంఘాలకు జీవనోపాదుల ప్రణాళికలు తయారీ పై శిక్షణా కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ శిక్షణా కార్యక్రమం గ్రామ సంఘ అసిస్టెంట్లకు, ఆరు సంఘాలకు ఒకరు చొప్పున ఎంపిక చేయబడిన ఎన్యుమురేటర్లకు శిక్షణ అందించారు.ప్రతి అన్యుమరేటర్ కు సంఘాలు కేటాయించబడతాయనీ, ఆ సంఘాలలో ఉన్న సభ్యుల కుటుంబ వివరాలు, వారికి ఇప్పుడు వస్తున్న ఆదాయ వివరాలు, రాబోయే సంవత్సరంలో వారికి కావలసిన అప్పులు,వారు చేపట్టబోయే జీవనోపాదులు ప్రతి అంశాన్ని ఆన్లైన్లో మొబైల్ యాప్ ద్వారా ఆ సభ్యురాలు కుటుంబ జీవనోపాదుల ప్రణాళికలు నమోదు చేయాలని ఏపిఎం జి. నారాయణరావు తెలిపారు.ఇప్పటివరకు సంఘాలలో ఉన్న తప్పులను సరిచేసి సభ్యురాలు యొక్క వివరాలు భవిష్యత్తు కార్యక్రమాలు పై ఎన్నోమరేటర్ లు సంఘ సభ్యులకు పూర్తి అవగాహన కల్పించాలని అన్నారు. మహిళా గ్రామ సంఘ సమావేశాలు నిర్వహించి అందులో ఈ వివరాలన్నీ తెలియజేయాలని,ప్రతి ఆర్థిక అవసరాన్ని గుర్తించాలని, నిధులు దుర్వినియోగం జరగకుండా చూడాలని,మొబైల్ యాప్ లో ఎలా అప్లోడ్ చేయాలో మెలకువలను తెలియజేశారు. ఇకనుండి అన్ని సంఘాలలో సంఘ సభ్యుల హాజరు తప్పనిసరిగా ఉండాలని, సంఘ సమావేశం జరిగే రెగ్యులర్ స్థలాన్ని జియో ఫెన్సింగ్ చేయబడుతుందన్నారు. ప్రతి సభ్యురాలు యొక్క ఫేషియల్ రిజిస్ట్రేషన్ కూడా చేయడం జరుగుతుందని, ఇకనుండి సంఘాలలో జరిగే అన్ని లావాదేవీలు సమావేశంలోనే జరగాలని తెలిపారు. పారదర్శకంగా, సమాచారము తప్పులు లేకుండా, జరిగే ఆర్థిక లావాదేవీలలో దాపరికం లేకుండా, నిధులు దుర్వినియోగం జరగకుండా పొదుపు అప్పులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ శిక్షణలో ఎన్యుమరేటర్లు, వివోఏలు, సీసీలు పాల్గొన్నారు.

# దేశంలో మీడియా కమిషన్ ఏర్పాటును స్వాగతిస్తాం: ఆంజనేయులు



**అక్కయ్యపాలెం.. మార్చి 28 మేజర్ న్యూస్:** జర్నలిస్టుల రక్షణ కోసం కేంద్ర ప్రభుత్వం మీడియా కమిషన్ ఏర్పాటుకు సూత్రప్రాయంగా అంగీకరించడం పట్ల ఏపీ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి. ఆంజనేయులు హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం ఇక్కడ అల్లూరి విజ్ఞాన కేంద్రంలో ఏపీ వర్కింగ్ జర్నలిస్టులు ఫెడరేషన్,ఏపీ బ్రాడ్ కాస్ట్ జర్నలిస్టు అసోసియేషన్, ఏపీ స్మాల్ అండ్ మీడియం న్యూస్ పేపర్స్ అసోసియేషన్ల ఆధ్వర్యంలో విశ్వావసు ఉగాది నామ సంవత్సర. వేడుకలు అందరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆంజనేయులు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా జర్నలిస్టులపై దాడులు పెరుగుతున్నాయని,అలాగే అనేక ప్రాంతాల్లో హత్యలు జరుగుతున్నాయని ఇటువంటి వాటికి అడ్డుకట్ట వేసేందుకు మీడియా కమిషన్ ఎంత గానో తోడ్పాటు అందిస్తుందన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ద్వారా జర్నలిస్టులు సమస్యలు పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తున్నామన్నారు. గౌరవ అతిథులుగా హాజరైన ప్రముఖ గుండె వైద్య నిపుణులు డాక్టర్ డీకే బారువ, ఎ సి ఎ మీడియా మేనేజర్ జై కిషన్, ప్రముఖ సంఘ సేవకులు మట్టపల్లి హనుమంతరావు,శంకర్ ఫౌండేషన్ డిప్యూటీ జనరల్ మేనేజర్ బంగారాజు తదితరులు మాట్లాడుతూ. సమాజానికి జర్నలిస్టులు అందిస్తున్న సేవలు ఎంతో ప్రశంసనీయమన్నారు. అలాగే క్రమం తప్పకుండా జర్నలిస్ట్ లు ఉగాదితో పాటు అనేక పండుగలు కూడా నిర్వహించుకోవడం అభినందనీయమన్నారు. జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమమే లక్ష్యంగా తమ యూనియన్లు సేవలు అందిస్తున్నాయ న్నారు. తమ పరిధి మేరకు. జర్నలిస్టులకు సహాయం అందిస్తున్నామని, అందరు బాగుండాలి అన్నదే తమ లక్ష్యం అన్నారు... ఈ సందర్భంగా ప్రముఖ పండితులు బ్రహ్మశ్రీ బులుసు సాయి కృష్ణ శర్మ నిర్వహించిన పంచాంగ శ్రవణములో ఆదాయం, వ్యయాలు ఆరోగ్యం, పంటలు వంటి అంశాలు విపులంగా వివరించారు... పలువురు జర్నలిస్ట్ల పిల్లలు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషం గా అలరించాయి.మహిళలు కు చీరలు, పిల్లలు కు బహుమతులు, పంచాంగం పుస్తకాలు పంపిణీ చేసారు.. ఈ ఉగాది సంబరాలు లో విశాఖ జిల్లా కార్యదర్శి పి.. నారాయణ, కార్యదర్శి జి. శ్రీనివాస్ రావు, బ్రాడ్ కాస్ట్ కార్యదర్శి కె. మదన్, చిన్న, మధ్య తరహా పత్రికల సంఘం అధ్యక్షులు జగన్ మోహన్, కె. శ్రీనివాస్, ఫెడరేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ లు డి. రవి కుమార్, ఎ. సాంబ శివరావు, గొడబ రాంబాబు, బండారు శివ ప్రసాద్,ఎంవీ రాజశేఖర్ తో పాటు వందలాది మంది జర్నలిస్ట్ లు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.భారతీయ జర్నలిజములో మానికొండ చలపతి రావు ధ్రువతారగా నిలిచారని ఆంధ్ర యూనివర్సిటీ ఆచార్యులు బాబీ వర్ధన్ కొనియాడారు.. సీనియర్ పాత్రికేయులు ఆకుల అమరయ్య రచించిన మాని కొండ చలపతి రావు పుస్తకం ను ఆచార్య బాబీ వర్ధన్, జర్నలిస్ట్ నాయకులు జి.ఆంజనేయులు, కొండ బాబు, రంగా రెడ్డి, గంట్ల శ్రీను బాబు, పి. నారాయణ తదితరులు చేతులు మీదుగా ఆవిష్కరించారు.. ఈ సందర్బంగా బాబీ వర్ధన్ మానికొండ గొప్ప తనము, జర్నలిస్ట్ గా ఆయన సాధించిన అద్భుతాలు, నిరాడంబర జీవితం, ఇతర విశేషాలు వివరించారు...ఈ పుస్తక రచన చేయడం తన అదృష్టం అని అమరయ్య పేర్కొన్నారు..ఉత్తరాంధ్ర ప్రాంతం కు చెందిన మాని కొండ చలపతి రావు జీవితం భవిష్యత్ తరాలకు ఆదర్శం అన్నారు.. నాటి ప్రధాని నెహ్రూ, ఇందిరా గాంధీ వంటి వారు సైతం మాని కొండ వార్తలు, రచనలుతో పాటు జర్నలిజము ను నిటారుగా నిలబెట్టిన వ్యక్తి గా అభివర్ణించారని అమరయ్య తన ప్రసంగం లో పేర్కొన్నారు.

## త్రాగునీటి సౌకర్యం కల్పించాలని ఎమ్మెల్యేకు వినతి



**గుమ్మలక్ష్మీపురం, మార్చి 28 (మేజర్ న్యూస్):** జియ్యమ్మవలస మండలం, కొండచిలకం పంచాయతీ ధ్రాక్షిణి గ్రామమానికి రోడ్డు, త్రాగునీటి సౌకర్యం కల్పించాలని కోరుతూ గ్రామస్తులు ప్రభుత్వ విప్, కురుపాం నియోజకవర్గ ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి క్యాంప్ కార్యాలయంలో వినతిపత్రం ఇచ్చారు. గ్రామానికి రోడ్డు లేక వర్షా కాలంలో చాలా ఇబ్బందులకు గురవుతున్నామని తెలిపారు. త్రాగునీటి సౌకర్యం లేక ఇబ్బందిగా ఉందని అన్నారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి సమస్యను పరిష్కరించే విధంగా కృషి చేస్తానన్నారు.

## దోనుబాయ్ విద్యార్థి ఆకస్మిక మృతి



**సీతంపేట మార్చి 28 మేజర్ న్యూస్:** దోనుబాయ్ ఆశ్రమ హైస్కూలు విద్యార్థి ఎస్ చలపతి రావు ప్రమాద వసత్ శుక్రవారం మృతి చెందడం పై డిప్యూటీ వార్డెన్ సుబ్బారావుకు షోకాష్ నోటీస్ ఇస్తూ ఐటీడీ ఏ పీఓ సి యశ్వంత్ కుమార్ రెడ్డి ఆదేశాలు జారీచేసారు. ఈ సంఘటనపై పూర్తి నివేదిక అందించాలని గిరిజన సంక్షేమ శాఖ డిడి అన్నదొర కు పీఓ ఆదేశించారు. దోనుబాయ్ ఆశ్రమ పాఠశాలను పీఓ సందర్శించి సంఘటనపై ఆరాతీశారు.పాలకొండ డి ఎస్ పి రాంబాబు పోలీస్ దర్యాప్తు ప్రారంభిచారు.ఏపి ఓ చిన్నబాబు, ఏ టి డబ్ల్యూ ఓ మంగవేణి, సూపరేండెంట్ దేశాయి, హరగోపాల్, వైద్యాధికారి బాను ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు

## ప్రశాంతంగా ముగిసిన ఏపీపీఎస్సీ పరీక్షలు

**శ్రీకాకుళం, మార్చి 28, మేజర్ న్యూస్:**ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఏపీపీఎస్సీ) డిప్యూటీ డిఇఓ పోస్టుల కోసం నిర్వహించిన కంప్యూటర్ ఆధారిత పరీక్షలు జిల్లాలో ప్రశాంతంగా ముగిశాయి. జిల్లా రెవెన్యూ అధికారి ఎం. వెంకటేశ్వరరావు నరసన్నపేట కోర్ టెక్నాలజీస్ పరీక్షా కేంద్రాన్ని సందర్శించి, ఆన్లైన్లో పరీక్ష నిర్వహణ విధానాన్ని పర్యవేక్షించారు.

## తోటపల్లి శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో హుండీల లెక్కింపు



**గరుగుబిల్లి, మార్చి28, మేజర్ న్యూస్:** గరుగుబిల్లి మండలం, తోటపల్లి గ్రామంలోని పవిత్ర నాగావళినది ఒడ్డున స్వయం వ్యక్తమై వేంచేసి ఉన్న ప్రఖ్యాత పుణ్యక్షేత్రం శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయాల హుండీలు లెక్కింపు కార్యక్రమం శుక్రవారం దేవస్థానం అధికారులు చేపట్టారు.శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయంలోని హుండీల్లో భక్తులు కానుకల రూపంలో నుంచి వచ్చిన ఆదాయంను గ్రామపెద్దలు, దేవాదాయశాఖ అధికారుల సమక్షంలో తెరిచి లెక్కించడం జరిగిందని దేవస్థానం కార్యనిర్వహణ అధికారి వి వి సూర్యనారాయణ తెలిపారు. శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయం నుంచి లక్షా 85 వేల 042 రూపాయలు, శ్రీకోదండ రామస్వామి ఆలయం నుంచి 12,093 ఆదాయం వచ్చిం దని ఈవో సూర్యనారాయణ పేర్కొన్నారు.పార్వతీపురం మన్యం జిల్లా దేవాదాయ శాఖ కార్యాలయం నుంచి వచ్చిన వై ఇందిర పర్యవేక్షణ లో హుండీలు లెక్కింపు చేపట్టామన్నారు.ఈహుండీల లెక్కింపు కార్య క్రమంలో టి టి డి ఎస్ టి సభ్యులు, శ్రీవెంక టేశ్వరస్వామి ఆలయ ప్రధాన అర్చకులు వి వి అప్పలాచార్యులు , దేవస్థానం సిబ్బంది గంట శ్రీధర్ నాయుడు , పెడారపు పోలిరాజు , తదితరులు పాల్గొన్నారు.

## క్షేత్ర స్థాయిలో వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి



**కొమరాడ, మార్చి 28, మేజర్ న్యూస్:** కాలానుగుణ వ్యాదులు ప్రబలకుండా క్షేత్ర స్థాయిలో వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆరోగ్యశాఖ జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ టి. జగన్ మోహనరావు సూచించారు. మండలంలోని కుమ్మరిగుంట పంచాయతీ లో ఉన్న కందివలస గ్రామంలో వైద్య శిబిరాన్ని శుక్రవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. శిభిరంలో చేపట్టిన వైద్య పరీక్షలు,ఆరోగ్య తనిఖీలు,అందజేసిన చికిత్సా వివరాలు పరిశీలించారు. ఓఆర్ఎస్ ప్యాకెట్ల లభ్యత పరిశీలించారు.అక్కడ ప్రజలతో మాట్లాడి వారి ఆరోగ్య సమస్యలు తెలుసుకున్నారు.డీహైడ్రేషన్, త్రాగునీరు విషయమై జాగ్రత్తలు సూచించారు. వేసవి రీత్యా ఆహారం విషయంలో జాగ్రత్తలు పాటించాలని,చేతులు పరిశుభ్రంగా ఉంచుకోవాలని లేకపోతే విరేచనాలు,వాంతులు మొదలగు సమస్యలు తలెత్తే అవకాశం ఉందని సూచించారు. క్షేత్ర స్థాయిలో అనారోగ్య లక్షణాలను సకాలంలో గుర్తించాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. ఎప్పటికప్పుడు త్రాగునీటి స్వచ్ఛత పరీక్షలు నిర్వహించాలని వైద్య సిబ్బందికి సూచించారు.అనంతరం డాక్టర్ జగన్మోహన్ గ్రామంలో ఫ్రైడే డ్రైడే నిర్వహణ తీరు పరిశీలించారు. దోమలు,లార్వా సమస్యాత్మక ప్రదేశాల వివరాలు విసిహెచ్ యాప్ లో నమోదు చేయాలన్నారు.వేసవి లో ప్రబలే అనారోగ్య సమస్యలు,తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై ప్రజల్లో అవగాహన కల్పించి అప్రమత్తం చేయాలని వైద్య సిబ్బందికి సూచించారు.

## ఈవీఎం గోదాముల వద్ద పటిష్ట భద్రత ఉండాలి

**-త్రైమాసిక తనిఖీలో ఆదేశించిన జిల్లా కలెక్టర్**



**పార్వతీపురం, మార్చి 28, మేజర్ న్యూస్ :**

ఈవీఎం గోదాముల వద్ద పటిష్టమైన భద్రత ఏర్పాట్లు ఉండాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ అధికారులను ఆదేశించారు. త్రైమాసిక తనిఖీలో భాగంగా స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డు వద్ద గల ఈవిఎం గోదామును వివిధ శాఖల అధికారులు, గుర్తింపు పొందిన రాజకీయ పక్షాల ప్రతినిధులతో కలిసి కలెక్టర్ శుక్రవారం ఉదయం పరిశీలించారు. ఈ సందర్భంగా ఈవీఎం గోదాము భద్రతకు చేపడుతున్న చర్యలను అధికారులను అడిగి తెలుసుకున్న ఆయన, ఈవీఎంలు, వీవీప్యాట్స్ భద్రతకు పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి నెల ఈవీఎంల గోదామును పరిశీలించి నివేదిక పంపిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా ప్రతి మూడు మాసాలకు (త్రైమాసిక)ఒకసారి జిల్లాలోని గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పక్షాల ప్రతినిధులతో కలిసి గోదామును పరిశీలించడం జరుగుతుందని కలెక్టర్ వెల్లడించారు. ఈవీఎం గోడౌన్ వద్ద లాగ్ బుక్ లను పరిశీలించి, లాగ్ బుక్ లో అందరికీ అర్థమయ్యేలా వివరాలు నమోదు చేయాలని, ఎటువంటి లోటుపాట్లు లేకుండా భద్రతా చర్యలు చేపట్టాలని పోలీస్ అధికారులను, భద్రతా సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి కె. హేమలత,కలెక్టరేట్ ఎన్నికల విభాగం పర్యవేక్షకులు కె.జయ, వివిధ రాజకీయ పక్షాల ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల

**-వచ్చేనెల 4వ తేదీలోపు దరఖాస్తుల స్వీకరణకు చివరి తేదీ -ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారిని బి అనంతలక్ష్మి**



**మక్కువ, మార్చి 28, మేజర్ న్యూస్ :-**

మక్కువ మండలంలో ఖాళీగా ఉన్న అంగన్వాడి పోస్టుల భర్తీ కోసం ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగింది. ఈ మేరకు ఖాళీగా ఉన్న అంగనవాడి పోస్ట్ భర్తీ కోసం అర్హులైన వారి నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్టు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారిని బి అనంతలక్ష్మి తెలిపారు. ఈ నేపథ్యంలో శుక్రవారం నాడు ఆమె ఓ ప్రకటన విడుదల చేశారు. పాచిపెంట ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో గల మక్కువ మండలంలో నాలుగు అంగన్వాడీ పోస్టులు భర్తీ కోసం అర్హులైన వారి నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్టు ఆమె పేర్కొన్నారు. ఈ మేరకు మక్కువ మండలం లో కాశీపట్నం పంచాయతీ పరిధిలో గల పాపయ్య వలస , చప్పబుచ్చంపేట పంచాయతీ పరిధిలో గల మోసూరు వలస , పనసభద్ర పంచాయతీ పరిధిలో గల బందమెండంగి గ్రామాల్లో అంగన్వాడీ టీచర్ పోస్టులు భర్తీ కోసం , అలాగే ఏ వెంకంపేట -1 పరిధిలో అంగన్వాడి హెల్పర్ పోస్ట్ భర్తీ చేయుటకు ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగింది ఆమె తెలిపారు. దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు ఆ గ్రామ స్థానిక వివహిత మహిళా అయి ఉండాలి. 01.07.2024 నాటికి 21 సంవత్సరం వయస్సు నిండి, 35 సంవత్సరాల లోపు ఉండాలి. ఎస్సీ ఎస్టీ క్యాబిటేషన్ లో 21 సంవత్సరాల వారు ఎవరు లేని యెడల 18 సంవత్సరాలు నిండిన వారిని తీసుకోవడం జరుగుతుంది. 10 తరగతి పాసై ఉండాలి. ఎస్సీ ఎస్టీ హాబిటేషన్లో దరఖాస్తు చేసుకున్న వారిలో 10 వ తరగతి పాస్ అయిన వారు లేని యెడల, దరఖాస్తు చేసుకున్న వారిలో ఎక్కువ క్లాస్ చదివిన వారిని తీసుకోవడం జరుగుతుందన్నారు. అర్హులైన వారు వచ్చేనెల 4వ తేదీ సాయంత్రం ఐదు గంటల లోపు పాచి పెంట లో గల ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆఫీస్ నందు తమ అప్లికేషన్లు అందచేయాలని ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారి బి అనంతలక్ష్మి తెలిపారు.

# రాయితీ పథకాలను లబ్ధిదారులు వినియోగించుకోవాలి,

**- గిరిజనుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుంది -స్థానిక ఎమ్మెల్యే నిమ్మక జయ క్రిష్ణల -ఐటీడీఏ పీవో సి.యశ్వంత్ కుమార్ రెడ్డి**



**సీతంపేట మార్చి 28 మేజర్ న్యూస్**

రాష్ట్ర ప్రభుత్వం గిరిజనుల సంక్షేమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సి ఎం పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో ప్రధాన్యత కల్పిస్తున్నారని స్థానిక ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ అన్నారు. శుక్రవారం ఐటీడిఏ సమావేశం మందిరంలో సిసిడిపి నిధులు ద్వారా మంజూరు ఐయిన వ్యవసాయ పనిమట్లున ఐటీడీఏ పీఓ యస్వంత్ కుమార్ రెడ్డి తో కలసి లబ్ధిదారులు కు అందించారు. గిరిజన రైతులు మంజూరు ఐయిన యంత్రపరికరాలు బినామీలకు అందిస్తే నష్ట పోయేది మీరే నని, ఒకసారి ప్రభుత్వం రాయతీపై అందిస్తున్న పథకాలు సద్వియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే జయకృష్ణ హితవు పలికారు. ఈ సందర్భంగా ఐటి డి ఏ పీఓ మాట్లాడుతూరాష్ట్ర ప్రభుత్వం ఐటీడీఏ ద్వారా కల్పిస్తున్న రాయితీ పథకాలను గిరిజన లబ్ధిదారులు వినియోగించుకోవాలన్నారు. సీతంపేట ఐటిడిఏలో సిసిడిపి మరియు ఎస్ సి ఏ,టి ఎస్ ఎస్ నిధుల ద్వారా గిరిజన రైతులకు వివిధ రకాల యంత్ర పరికరాలను అందించారు ఈ కార్యక్రమంలో పీవో మాట్లాడుతూ ఐటిడిఎ ద్వారా ఇచ్చిన యంత్ర పరికరాలను లబ్ధిదారులు సక్రమంగా వినియోగించుకోవాలని అదే విధంగా గ్రామంలోని ఇతర రైతులకు కూడా ఇవ్వాలని అన్నారు. గ్రామానికి ఇచ్చిన యంత్ర పరికరాలను గ్రామస్తులు అందరూ వినియోగించుకోవాలని సూచించారు. వీటి ద్వారా గిరిజన రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని అన్నారు. ఐటీడీఏ ద్వారా ఇచ్చిన యంత్ర పరికరాలు బయట వ్యక్తులకు అమ్మరాదని సూచించారు. వీటిపై ఐటిడిఎ నుంచి పర్యవేక్షణ చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. అదే విధంగా గిరిజన అటవీ ఉత్పత్తులైన కొండచీపుర్లను జీసీసీ ద్వారా కొనుగోలు చేయుటకు చర్యలు తీసుకున్నామని అన్నారు. గిరిజన రైతులు కొండ చీపుర్లను జీసీసీకు అమ్మాలని సూచించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పాలకొండ శాసనసభ్యులు నిమ్మక జయకృష్ణ మాట్లాడుతూ గిరిజనుల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకమైన చర్యలు తీసుకుంటుందని అన్నారు. గతంలో ఎప్పుడూ ఇటువంటి యంత్ర పరికరముల పంపిణీ జరగలేదని, ఈ ప్రభుత్వం ఏర్పడ్డాక మళ్లీ యంత్ర పరికరాల పంపిణీ ప్రారంభించామని అన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వం ఇచ్చిన రాయితీ పథకాలను గిరిజన రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. గిరిజనులకు పంపిణీ చేసిన యంత్ర పరికరములపై క్షేత్రస్థాయిలో వారికి అవగాహన కల్పించాలని సంబంధిత అధికారులకు సూచించారు. లబ్ధిదారులకు ఇచ్చిన యంత్ర పరికరాలపై అధికారుల పర్యవేక్షణ తప్పనిసరిగా ఉండాలని అన్నారు.దీనితోపాటు వ్యవసాయ శాఖకు సంబంధించిన యంత్ర పరికరాలు కూడా భవిష్యత్తులో పంపిణీ చేస్తామని అన్నారు. వైటీసీల్లో గిరిజన నిరుద్యోగ యువతకు శిక్షణలు ఇప్పించుటకు చర్యలు తీసుకుంటామని అన్నారు. ఒకటో తేదీ నాటికి పింఛను అందిస్తున్నామని అన్నారు. తల్లికి వందనం కార్యక్రమం కూడా త్వరలో ప్రారంభిస్తామని అన్నారు.అనంతరం భామిని మండలం ఘనసర గ్రామానికి చెందిన శ్రీ గౌరీ ద్వాక్రా సంఘానికి 10 లక్షల విలువగల ఇటుకల తయారీ యూనిట్ మంజూరు పత్రాలను ఎమ్మెల్యే మరియు పీవో చేతుల మీదుగా అందించారు. ఈ యూనిట్లో లబ్ధిదారుల వాటా రూ.2 లక్షలు కాగా, మిగిలిన రూ.8 లక్షలు సబ్సిడీ కింద అందించారు.అనంతరం రాయితీ యంత్ర పరికరాలను పంపిణీ చేశారు. ఎస్ సి ఏ, టి ఎస్ ఎస్ పథకాలు ద్వారా అందించిన యంత్ర పరికరాలకు 90 శాతం సబ్సిడీ, సిసి డిపి పథకం ద్వారా అందించిన యంత్ర పరికరాలకు 80 శాతం సబ్సిడీతో అందించారు.మొత్తంగా 64 బ్యాటరీ స్ప్రేయర్స్, 11 పవర్ వీడర్స్, 2 ఆయిల్ ఇంజన్స్, 2 పిండి మిల్లుల యంత్ర పరికరాలను ఎమ్మెల్యే మరియు పీవో చేతుల మీదుగా లబ్ధిదారులకు అందించారు.ఈ కార్య క్రమంలో ఏ పీఓ చినబాబు, ఐటిడిఎ ఏవో సునీల్, ఐటిడిఏ ఉద్యాన శాఖ అధికారి వెంకట గణేష్, వెలుగు ఏపీడి సన్యాసిరావు, డిపిఎం రమణ, హెచ్ వో జయశ్రీ, ఇతర అధికారులు ఎంపీపీ ఆదినారాయణ, స్థానిక ప్రజాప్రతినిధులు సవర తోట మొఖలింగం, ఐటీడీపీ టీడీపీ కోర్డినేటర్ ఐ పవన్, డైరెక్టర్ సంధ్యారాణి, కూటమి నేతలు రంగనాథ్, ప్రభుకుమార్, మాలయ్య, సోను, సర్పంచులు, ఎపిటి సి తదితరులు పాల్గొన్నారు

## ప్రారంభోత్సవానికి ముస్తాబవుతున్న రామాలయం.



**కొత్తవలస మార్చి 28 మేజర్ న్యూస్.**

మండలంలోని దేశపాత్రునిపాలెం గ్రామంలో నూతనంగా నిర్మించిన రామాలయం ప్రారంభోత్సవానికి ముస్తాబవుతుంది . గ్రామంలో గ్రామ పెద్దలు గ్రామ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో సుమారు 80 లక్షల రూపాయలు వ్యయం నిర్మించిన రామాలయం ఏప్రిల్ 11 తేదీన ప్రారంభించేందుకు గ్రామ పెద్దలు సలహాలు చేస్తున్నారు. 12వ తేదీన యాగాలు హెూమాలు. 13వ తారీఖున ఓం సదనం ఆధ్యాత్మిక పీఠం వ్యవస్థాపకులు ఆగమ పండితులు బ్రహ్మశ్రీ అంపోలు ఉమామహేశ్వర శర్మ గారిచే విగ్రహ ప్రతిష్ట మహెూత్సవం రంగ రంగ వైభవంగా నిర్వహిస్తున్నారు అనంతరం కన్నుల పండుగ సీతారామ కళ్యాణ మహెూత్సవం. రాత్రికి మేళతాళాలతో మందు గుండు సామాగ్రితో స్వామివారిని ఊరేగింపు.ేపలు సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నట్లు తెలిపారు . అదేరోజు మధ్యాహ్నం భారీ అన్న సమారాధన కూడా ఏర్పాటు చేస్తున్నట్లుగ్రామ కమిటీ సభ్యులు తెలిపారు.

## నవోదయలో సత్తా చాటిన విద్యార్థులకు అభినందన



**మక్కువ, మార్చి 28, మేజర్ న్యూస్ :-**

ఇటీవల నవోదయ పరీక్ష ఫలితాల్లో సత్తా కనబర్చిన విద్యార్థులను మండల వైసిపి అధ్యక్షులు మావుడి రంగు నాయుడు అభినందించారు. ఈ మేరకు శుక్రవారం నాడు నవోదయలో ప్రతిభ కనబరిచిన మండలంలో పాయకపాడు గ్రామానికి చెందిన చింతగడ యువన్, తాన్న గోవర్ధన్ లను తీసుకొని ఉపాధ్యాయులు మండల వైసిపి అధ్యక్షులు మావుడి రంగునాయుడు ఆశీస్సులు పొందెందుకు తీసుకొచ్చారు. నవోదయలో సత్తా కనపరిచి మక్కువ మండలంతో పాటు తమ స్వగ్రామమైన పాయకపాడు గ్రామానికి , తను చదివిన పాయకపాడు ఎంపీపీ పాఠశాలకు పేరు తీసుకు వచ్చిన విద్యార్థులను మావుడి రంగునాయుడు అభినందించారు. విద్యలో మరింత ప్రతిభను కనబరిచి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఈ సందర్భంగా విద్యార్థులకు సూచించారు.

# సదరంలో..... దళారుల దందా.

**-సాగుతున్న సదరం సర్టిఫికెట్ల పునఃపరిశీలన-పెద్ద సంఖ్యలో వెలుగు చూస్తున్న బోగస్ సర్టిఫికెట్లు-డాక్టర్లతో లాలుచీ.. దళారుల చేతివాటం -ఒక్కో సర్టిఫికెట్కు రూ.20వేల వరకు వసూలు-పార్వతీపురం జిల్లా ఆసుపత్రి లో బహిరంగంగానే దందా-వసూళ్ళలో కీలకంగా వ్యవహరిస్తున్న ఔట్సోర్సింగ్ సిబ్బంది**





**పార్వతీపురం, మార్చి 28, మేజర్ న్యూస్ :**

బోగస్ సదరమ్ సర్టిఫికెట్లపై రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర విచారణ చేస్తోంది. నకిలీలను ఏరివేసి నిజమైన లబ్ధిదారులకు మాత్రమే పెన్షన్లు అందిచాలన్న సంకల్పంతో జనవరి 1 నుంచి ఏప్రిల్ చివరి వరకు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తోంది. జిల్లా వ్యాప్తంగా సదరమ్ సర్టిఫికెట్లపై, వృద్ధాప్య ఫెన్షన్ల పై జిల్లా యంత్రాంగం సర్వే నిర్వహిస్తోంది. పార్వతీపురం లోని జిల్లా ఆసుపత్రులలో పెన్షన్ పొందుతున్న దివ్యాంగులకు పరీక్షలు కొనసాగుతున్నాయి. అయితే ఇందులో కూడా దళారులు రంగ ప్రవేశం చేశారు. డాక్టర్లతో లాలుచీ పెట్టుకుని ఒక్కొ సర్టిఫికెట్కు రూ.10 నుంచి 20 వేల వరకు వసూలు చేస్తున్నారు. నకిలీలకు అధికార ముద్ర వేస్తున్నారు. పార్వతీపురం జిల్లా ఆసుపత్రి, పాలకొండ ఏరియా ఆసుపత్రి, సాలూరు ఏరియా ఆసుపత్రి ల పరిధిలో ఈ తతంగం బహిరంగంగానే సాగుతోంది. నలుగురు ఔట్సోర్సింగ్ సిబ్బంది ఇందులో కీలకంగా వ్యవహరిస్తూ అందిన కాడికి దండుకుంటున్నారు. కొందరు వైద్యులు కూడా వారి సిఫార్సులకే తలూపుతూ జేబులు నింపుకుంటున్నారు. సదరంలో దళారుల దందా జిల్లా వ్యాప్తంగా భారీ సంఖ్యలో బోగస్ సదరం సర్టిఫికేట్లు ఉన్నాయి. గతం లో ఈ విషయాన్ని స్వయంగా జిల్లాకలెక్టర్ ద్రుష్టి కి కూడా తీసుకువెళ్లారు.దీంతో రాష్ట్ర ప్రభుత్వం బోగస్ లబ్దిదారుల పనిపట్టాలని సంకల్పం కల్పించింది. స్పెషల్ డ్రైవ్లో సదరం పై విచారణ చేపట్టాలని నిర్ణ యించింది. కొత్త సంవత్సరం జనవరి 1 నుండి సదరమ్ సర్టిఫికేట్ల జారీ ప్రక్రియను పూర్తిగా నిలిపివేసింది. ఈనేపథ్యంలో సదరమ్ స్లాట్ బుకింగ్, సదరమ్ పరీక్షలు, క్యాంపులు జిల్లావ్యాప్తంగా నిలిచిపోయాయి. సర్టిఫికేట్లలో సవరణలు, తొలగింపు వంటి వాటిని కూడా తాత్కా లికంగా ఆపేశారు. ఎన్టీఆర్ భరోసా ఫెన్షన్ల వెరిఫికేషన్ ప్రక్రియ పెన్షన్ దారుల ఇళ్ళవద్దనే జరగనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఆమేరకు నోటీసులు కూడా జారీ చేసింది. మండల సిబ్బంది, గ్రామ సచివాలయ సిబ్బంది విచారణకు లబ్దిదారులను హాజరు కావాలని కోరినా చాలా మంది తప్పించుకు తిరుగుతున్నారు. కానీ లబ్దిదారులు హాజరు కాలేదు. దీంతో ఇప్పటికే కొంత మందికి పెన్షన్లను నిలిపివేశారు. మిగిలిన సదరం సర్టిఫికెట్ ఉన్న ప్రతి ఒక్కరు పరీక్షలకు హాజరు కావా లని స్పష్టం చేసింది. వారికి పార్వతీపురం జిల్లా ఆసు పత్రిలో తేదీలను కేటాయించింది. ఆమేరకు ఇతర ప్రాంతాల నుంచి వచ్చే డాక్టర్లతో పరీక్షలు నిర్వహిస్తోంది. దీంతో పూర్తి స్థాయిలో విచారణ జరుగుతుందని, నకిలీలకు చెక్ చెప్పవచ్చని అంతా భావించారు. కానీ ఇక్కడా దళారులు రంగ ప్రవేశం చేశారు. కొంత మంది డాక్టర్లను తమకు అనుకూలంగా దారిలోకి తెచ్చుకుని నకిలీలకు రాజముద్ర వేయించే పని మొదలు పెట్టారు. నకిలీలను గుర్తించి వారి వద్ద నుంచి ఒక్క సర్టిఫికెట్కు రూ.10వేల నుంచి రూ.20వేల వసూలు చేస్తున్నా రు.

ఆసుపత్రి,లో పని చేసే నలుగురు ఔట్ సోర్సింగ్ సిబ్బంది, దివ్యంగుల కార్యాలయం సిబ్బంది కీలకంగా వ్యవహరిస్తూ ఈ వసూళ్ళు నిర్వహిస్తున్నారు. ఆసుపత్రి ఆవరణంలోనే బహిరంగంగానే వసూళ్ళకు పాల్పడుతున్నారు. డాక్టర్లకు కమీషన్ ఇవ్వాల్సిందేనని మొండిగా వ్యవహరిస్తున్నారు. ప్రస్తుతం రద్దయితే తిరిగి పెన్షన్లు పొందే అవకాశం లేదని గ్రహించిన బోగస్ సర్టిఫి కెట్టాదారులు దళారులు అడిగినంత ముట్టచెప్పి వారి సదరం రద్దు కా కుండా చూసుకుంటున్నారు. నేరుగా లబ్ధిదారులను పరీక్షల పేరుతో డాక్టర్ల వద్దకు తీసుకెళ్లడం దివ్యాంగపటుత్వ శాతం వారు కోరినంత నమోదు చేసి చేసి పంపుతున్నట్లు ఆరోపణలు వినిపస్తున్నాయి. తద్వారా ప్రభుత్వ ఆశయానికి తూట్లు పొడుస్తున్నారు.కాగా ఎన్టీఆర్ భరోసా ఫెన్షన్ స్కీమ్ కింద 18 రకాల పెన్షన్లను ప్రభుత్వం అందజేస్తోంది. పార్వతీపురం జిల్లాలో సుమారు 14000 మంది వివిధ రకాల దివ్యంగులు ఫెన్షన్ లబ్ధిదారులకు ప్రతినెలా రూ. కోట్ల మేర అధికారులు పంపిణీ చేస్తున్నారు.రాష్ట్ర ప్రభు త్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని ప్రతినెలా 1వతేదీన ఫెన్షన్ లను పంఎ “ణీచేస్తుండగా ఆరోజు ఆదివారం లేదా పండగ సెలవు వచ్చినా ముందురోజున 30, 31 వతేదీన పంపిణీ చేస్తున్నారు. ఇదిలాఉండగా వైసీపీ ప్రభుత్వహయాంలో ఫెన్షన్ల పంపిణీలో భారీ ఎత్తున అవకతవకలు జరి గాయి. అనర్హులకు పెద్దపీట వేస్తూ జిల్లా అధికారులు ప్రభుత్వ ఖజా నాకు తూట్లు పొడిచారు. ప్రస్తుతం జిల్లా మొత్తంగా బోగస్ ఫెన్షన్లపై అధికారులు ప్రత్యేక దృష్టిసారించి వెరిఫికేషన్ చేసే పనిలో నిమ గ్నమయ్యారు.ఇటీవల సర్వే లో బోగస్ పెన్షన్ దారులు బయటపడ్డారు. రాష్ట్రవ్యాప్త సర్వేలో భారీ గానే బోగస్ సర్టిఫికెట్లు వెలుగు చూశాయి. ప్రతి 10వేల మందిలో 500 మంది అనర్హులే. దీంతో ప్రతి పెన్షన్ జిల్లా కలెక్టర్లు వెరిఫై చేయా లని గ్రామీణ పేదరిక నిర్మూలన శాఖ ముఖ్యకార్యదర్శి ఆదేశాలు జారీ చేశారు. ప్రధానంగా సదరమ్ సర్టిఫికేట్ల ద్వారా వికలాంగులకు, కిడ్నీ రోగులకు రూ. 10వేలు చొప్పున అంద జేస్తున్నారు. వైసీపీ ప్రభుత్వహయాంలో భారీ ఎత్తున నకిలీ సర్టిఫికేట్లు సృష్టించి బోగస్ లబ్దిదారులు నగదును స్వాహాచేస్తున్నారు. అసలులబ్దిదారులకు ఈఫలాలు అందని పరిస్థితి నెలకొంది. ఇప్పటి వరకు జిల్లాలో వేల పెన్షన్లు రద్దయ్యాయి. మొదటి విడతగా 2024 జూలై 5 నుంచి 25 తేదీ వరకు మొదటి విడత విచారణ చేపట్టింది. పొరుగు జిల్లాల నుంచి విజయనగరం సదరం సర్టిఫికెట్లు పొందిన కొంతమంది కి నోటీసులు జారీ చేసింది జిల్లా ఆసుపత్రి సూప రింటెండెంట్ ఆధ్వర్యంలో డాక్టర్ల కమిటీ సదరం సర్టిఫికెట్లను పునః పరిశీలించింది. ఈ పరిశీలనకు హాజరైన వాటిలో మరి కొంతమంది బో గస్ సదరం సర్టిఫికెట్ పొందినట్లు అధికారులు నిర్ధారించి వారికి సెప్టెంబర్ నెల పెన్షన్ నిలిపి వేశారు. అయితే నోటీసులు పొందిన కొంతమంది లబ్ధిదారులు మంది విచారణకు హాజరు కాకపోవడంతో అధికారులు మరో సారి నోటీసులు జారీ చేశారు. 2024 సెప్టెంబర్ లో మరోసారి సర్టిఫి కట్ పునఃపరిశీలన చేశారు. కానీ చాలామంది హాజరు కాలేదు. మూడ వసారి ఈ ఏడాది జనవరిలో కొంత మందికి నోటీసులు జారీ చేశారు. కానీ ఎక్కువ మంది డాక్టర్ల పరీక్షలకు హాజరు కాలేదు. దీంతో మరకొన్ని పెన్షన్లు రద్దయ్యాయి. ప్రస్తుతం పూర్తి స్థాయి పరిశీలన సాగుతోంది. ఏప్రిల్ చివరి వరకు ఈ స్పెషల్ డ్రైవ్ కొనసాగనుంది. ఈక్రమంలో బోగన్ పెన్షన్లతో రాష్ట్ర ప్రభుత్వంపై వందల కోట్ల భారం పడుతోంది.సదరం ధ్రువపాత్రాలపై దివ్యంగుల ఇంచార్జి ఏ.డి కవితను వివరణ కోరగా సదరం ధ్రువపత్రాల కు పరిశీలన కమిటీ కి మాకు సబందం లేదన్నారు. మమ్మల్ని కమిటీ లోకి తీసుకోలేదన్నారు.



## వాడీవేడిగా నగరపంచాయతీ సమావేశం

**-ప్రభుత్వ భూములను కాపాడాల్సిన బాధ్యత అధికారులదే-ఏపీ మార్క్ ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు**



**నెల్లిమర్ల, మార్చి 28, మేజర్ న్యూస్:**

ప్రభుత్వ భూములు కాపాడాల్సిన బాధ్యత అధికారులపైనే ఉందని, ఆక్రమణలు అడ్డుకోకుంటే ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుందని, ఏపీ మార్క్ ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు స్పష్టం చేశారు. చైర్ పర్సన్ బంగారు సరోజిని అధ్యక్షతన శుక్రవారం నిర్వహించిన నెల్లిమర్ల నగర పంచాయతీ కౌన్సిల్ సమావేశం వాడీవేడిగా జరిగింది. సమావేశంలో ప్రవేశపెట్టిన పలు తీర్మానాలను కొంతమంది సభ్యులు వ్యతిరేకించారు. ఎప్పటిలాగే సమావేశంలో సభ్యులు కానివారి హడావుడి ఎక్కువైంది. సభ్యులు మాత్రమే మాట్లాడాలని టీడీపీ కౌన్సిలర్లు పట్టుబట్టగా, ఇన్నాళ్లూ ఆ నిబంధన ఏమైందని జనసేన నాయకులు ప్రశ్నించారు. కల్యాణ మండపం విస్తరణ అంశంపై టీడీపీ, జనసేన నాయకుల మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. అలాగే గాంధీనగర్ కాలనీలోని పార్క్ అభివృద్ధి విషయమై మెజారిటీ సభ్యుల ఆమోదంతోనే ముందుకెళ్లాలని పలువురు సూచించారు. ఒకానొక సమయంలో సభ్యులు, నాయకులు ఒకరినొకరు నెట్టుకున్నారు. దీంతో సమావేశం నుంచి చైర్ పర్సన్ బంగారు సరోజిని బయటకు వెళ్లిపోయారు. సభ్యులు శాంతించడంతో మళ్లీ చైర్ పర్సన్ సమావేశానికి హాజరై కొనసాగించారు. సర్వే నంబర్ 60 చంద్రబాబు కాలనీలోని ప్రభుత్వ స్థలాలు, తెలుకల వీధి సర్వేనెంబరు 52లో ప్రభుత్వ స్థలాలుఎవరెవరో ఆక్రమిస్తున్నారని కౌన్సిలర్లు మైపాడ ప్రసాద్, మొయిద శ్రీనివాసరావు తదితరులు చైర్ పర్సన్ దృష్టికి తీసుకొచ్చారు. మొదట ఆక్రమించుకొని, తర్వాత అమ్మేస్తున్నారని ఆరోపించారు. టౌన్ ప్లానింగ్ అధికారి ఫిలిప్స్ సమాధానమిస్తూ ఆ ప్రాంతంలో అక్రమంగా నిర్మిస్తున్న రెండు ఇళ్ళను ఆపామన్నారు. మునిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ భూములు రెవెన్యూశాఖ అధీనంలో ఉంటాయని,అది మున్సిపాలిటీ ఆస్తి కాదని స్పష్టం చేశారు. కొన్ని పనుల విషయంలో టీడీపీ నాయకులను కలవమని తమకు అధికారులు చెప్తున్నారని కౌన్సిలర్ మైపాడ అసహనం వ్యక్తం చేశారు. అలాగే ఎటువంటి అనుమతి లేకుండా నిర్మాణాలు చేపడుతున్నారని టీడీపీ నాయకుడు లెంక అప్పలనాయుడు సమావేశంలో ప్రస్తావించారు. ఈ సందర్భంగా బంగార్రాజు మాట్లాడుతూ ప్రభుత్వ భూముల ఆక్రమణల వల్ల ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తోందని రెవెన్యూ శాఖ, నగరపంచాయతీ అధికారులు సమన్వయంతో పనిచేసి వాటిని కాపాడాలని సూచించారు. సమావేశంలో కమిషనర్ అప్పలరాజు, వైస్ ఛైర్మన్లు సముద్రపు రామారావు, కారుకొండ కృష్ణ పాల్గొన్నారు

## ప్రమాదవశాత్తు పాఠశాల విద్యార్థి మృతి

**-డిప్యూటీ వార్డెన్ ను సస్పెండ్ చేసిన ఐటీడీఏ పీ ఓ**

**సీతంపేట మార్చ్ 28 మేజర్ న్యూస్**

సీతంపేట మండలం దోనుబాయి ఆశ్రమ పాఠశాల లో 9 వ తరగతి చదువుతున్న సవర చలపతి(14) ఉదయం 8.55 గంటల సమయంలో తోటి విద్యార్థులతో ఆడుకొంటూ మంచానికి ఉన్న నిచ్చెన తో కాకుండా మరొకవైపు రాడ్డుకు ఉన్న తువ్వాలు సాయంతో మంచం ఎక్కడానికి ప్రయత్నించగా ప్రమాదవసాత్తు విద్యార్థి మీద ఆ మంచం పడి తీవ్రంగా గాయపడ్డాడు.వెంటనే విద్యార్థిని దొనుబాయి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకువెళ్లగా అప్పటికే విద్యార్థి మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు.వెంటనే సదరు విషయం విద్యార్థి తల్లికి మరియు బంధువులకు సమాచారం అందించారు.విద్యార్థి మృతి పై సమగ్ర దర్యాప్తు నిర్వహించి నివేదిక అందించాలని గిరిజన సంక్షేమ శాఖ డీ డి ఎం అన్నదొర కు పి ఓ ఆదేశించారు.విద్యార్థి మృతికి బాధ్యులను చేస్తూ పాఠశాల డిప్యూటీ వార్డెన్ సుబ్బారావును ఐటీడీఏ పీ ఓ సస్పెండ్ చేశారు.పాలకొండ డీఎస్పీ రాంబాబు ఆధ్వర్యంలో పోలీసులు దర్యాప్తు చేపడుతున్నారు.ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగు చర్యలు తీసుకోవాలని పి ఓ తెలిపారు.

# పక్కా ప్రణాళికతో వస్తే పరిశ్రమల ఏర్పాటుకు సహకరిస్తాం: కలెక్టర్ హరేంధిర ప్రసాద్





**విశాఖపట్నం, మార్చి 28 మేజర్ న్యూస్ :** చిన్నచిన్న యూనిట్ల రూపంలో పరిశ్రమలు నెలకొల్పేందుకు పారిశ్రామిక ఔత్సాహికులు పక్కా ప్రణాళికలతో రావాలని, వారికి అన్ని విధాలుగా పూర్తి సహకారం అందిస్తామని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. ఇప్పటికే పరిశ్రమలు నిర్వహిస్తున్న వారు సాంకేతిక సహాయం, నైపుణ్యం కలిగిన సిబ్బంది కొరకు ప్రతిపాదనలు పంపిస్తే పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. శుక్రవారం కలెక్టరేట్ మీటింగు హాలులో జరిగిన జిల్లా ఇండస్ట్రియల్ ఎగుమతి ప్రోత్సాహక కమిటీ (డీఐఈపీసీ) సమావేశంలో ఆయన పలు అంశాలపై చర్చించారు. పరిశ్రమలు నెలకొల్పేందుకు ముందుకు వచ్చే వారికి అధికారులు సంపూర్ణ సహకారం అందించాలని ఈ సందర్భంగా సూచించారు. 2025-26 వార్షిక ప్రణాళికను దృష్టిలో పెట్టుకొని ఔత్సాహికులు, అధికారులు సమన్వయంతో వ్యవహరించాలని, వీలైనన్ని పారిశ్రామిక యూనిట్లు నెలకొల్పాలని పేర్కొన్నారు. జిల్లాలో నూతన పరిశ్రమల స్థాపనకు అనువైన మౌలిక సదుపాయాలను మెరుగుపరచడంతో పాటు నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించే లక్ష్యంతో అధికారులు పారిశ్రామిక రంగాన్ని బలోపేతం చేసేందుకు కార్యాచరణ రూపొందించాలని చెప్పారు. వనరులను సద్వినియోగం చేసుకుంటూ పారిశ్రామికంగా అభివృద్ధి పథంలో నడిపేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. గాజువాక, ఆటోనగర్ వద్ద గల రోడ్ ఓవర్ బ్రిడ్జి(ఆర్.వో.బి.), పెదగంట్యాడ, అగనంపూడి, ఆటోనగర్లలో ఫ్లాట్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్, పీఎం విశ్వకర్మ యోజన పథకం తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించిన ఆయన పలు అంశాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. నిర్మాణాలకు, పరిశ్రమల నిర్వహణకు అవసరమైన నీటి వనరులను సమకూర్చాలని, సొసైటీ భవనాల నిర్మాణానికి తగిన చర్యలు తీసుకోవాలని చెప్పారు. భూ సేకరణ, సింగిల్ విండో క్లియరెన్స్ అంశాల్లో వేగం పెంచాలని అధికారులను ఆదేశించారు. ఎంఎస్ఎంఈ సెక్టార్ల ఏర్పాటులో చురుగ్గా వ్యవహరించాలన్నారు. కోర్టు కేసులు, విజిలెన్స్ కేసుల విషయంలో సత్వరమే స్పందించి చర్యలు తీసుకోవాలన్నారు. ఆక్రమణల విషయంలో అప్రమత్తంగా ఉండాలని, నిర్ణీత సమయంలో చర్యలు తీసుకోవాలని చెప్పారు. సమావేశంలో భాగంగా ఐలా ప్రతినిధులు, పారిశ్రామిక వేత్తలు ఆటోనగర్, ఐటీ హిల్స్ వద్ద కావల్సిన సదుపాయాలపై, అన్ని రకాల సమావేశాలకు, సభలకు ఉపయోగపడే విధంగా పెద్ద హాలు నిర్మాణంపై కలెక్టరుకు నివేదించారు. రూ.23,870 కోట్లతో "పోటెన్షియల్ లింక్డ్ క్రెడిట్ ప్లాన్" విడుదల విశాఖపట్నం జిల్లా అవసరాలను దృష్టిలో ఉంచుకొని నేషనల్ బ్యాంక్ ఫర్ అగ్రికల్చర్ అండ్ రూరల్ డెవలప్మెంట్ 2025-26 సంవత్సరానికి సంబంధించి రూపొందించిన "పోటెన్షియల్ లింక్డ్ క్రెడిట్ ప్లాన్" ను కలెక్టర్, ఇతర అధికారుల చేతుల మీదుగా డీఐపీఈసీ సమావేశం అనంతరం విడుదల చేశారు. రూ.23,870.62 కోట్లతో క్రెడిట్ ప్లాన్ రూపొందించినట్లు నాబార్డ్ డెవలప్మెంట్ మేనేజర్ బసంత్ కుమార్ ఈ సందర్భంగా తెలిపారు.

ఈ ప్రణాళిక ముఖ్యంగా ఎం.ఎస్.ఎం.ఈ.లు, పునరుత్పాదక ఇంధనం, ఎగుమతి క్రెడిట్, సుస్థిర వ్యవసాయంపై దృష్టి సారించిందని పేర్కొన్నారు. ఎంఎస్ఎంఈ రంగానికి రూ.16,207.50 కోట్లు, ఎగుమతి ఆధారిత వ్యాపారాల కోసం రూ.612 కోట్లు, పునరుత్పాదక ఇంధన రంగానికి రూ.300.74 కోట్లు, వ్యవసాయ రంగానికి రూ.3,368.99 కోట్లు, ఇతర విభిన్న అవసరాల కోసం రూ.3,384.38 కోట్లు కేటాయించినట్లు వివరించారు. ఈ ప్రణాళిక అన్ని రంగాల అవసరాలను పరిగణనలోకి తీసుకొని సుస్థిర అభివృద్ధిని ప్రోత్సహించడంలో దోహదపడు తుందని బసంత్ కుమార్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల శాఖ జీఎం వి. ఆదిశేషు, నాబార్డ్ డెవలప్మెంట్ మేనేజర్ బసంత్ కుమార్, పలు పరిశ్రమల నిర్వాహకులు, ఐలా ప్రతినిధులు, వివిధ విభాగాల జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలి: వరప్రసాద్




**విశాఖపట్నం, మార్చి 28 మేజర్ న్యూస్ :** దేశంలో 52 శాతం జనాభా కలిగి ఉన్నటువంటి ఓబీసీలకు కేంద్రంలో ప్రత్యేక మంత్రి ఏర్పాటు చేయాలని దీనిపై ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లో ఓబీసీ బిల్లును ప్రవేశపెట్టాలని అఖిలభారత ఓబీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు అంగిరేకుల వరప్రసాద్ యాదవ్ డిమాండ్ చేశారు వైజాగ్ లోని దాబా గార్డెన్స్ లో ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో వరప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ దేశంలోని అన్ని వర్గాలకు చివరికి జంతువులు కూడా ప్రత్యేకమైనటువంటి మంత్రిత్వ శాఖ ఉందని కానీ ఓబీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ లేకపోవడం అత్యంత విచారకరమన్నారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఓబిసి వర్గానికి చెందినటువంటి వ్యక్తి అని ఆయన హయాంలో జాతీయ బీసీ కమిషన్ చట్టబద్ధతతో కూడిన అధికారాలు కల్పించబడ్డాయని కానీ నేటి వరకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ని ఏర్పాటు చేయటం బీసీల అభివృద్ధికి ప్రతిబంధకంగా మారుతున్నద నీ వరప్రసాద్ యాదవ్ పేర్కొన్నారు. మండల కమిషన్ 38 సిఫార్సులు అమలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను ఆయన కోరారు. దేశవ్యాప్తంగా చేనేత కార్మికులకు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని వర్తింపజేయాలని అలాగే జాతీయ ఓవర్సీస్ స్కాలర్షిప్ పథకాన్ని దేశవ్యాప్తంగా ఓబీసీ విద్యార్థులకు అమలు చేయాలని వరప్రసాద్ యాదవ్ ప్రధానమంత్రి నరేంద్ర మోడీని డిమాండ్ చేశారు. తెలంగాణ వలే రాష్ట్రంలో కూడా స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 44% రిజర్వేషన్ కల్పించే విధంగా రాష్ట్ర మంత్రి మండలి ప్రత్యేకంగా సమావేశపరిచి తీర్మానాన్ని ఆమోదింప చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు చర్యలు తీసుకోవాలని వరప్రసాద్ యాదవ్ కోరారు.రాష్ట్ర అసెంబ్లీలో ఓబీసీలకు 34 శాతం రిజర్వేషన్ కల్పించాలని రాష్ట్ర అసెంబ్లీ చేసిన ఏకగ్రీవ తీర్మానాన్ని ఆమోదింప చేసేందుకు ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ అచ్చెం నాయుడు రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు శ్రీ పళ్ళ శ్రీనివాసరావు నేతృత్వంలో బీసీ మంత్రులు అన్ని రాజకీయ పార్టీల ఓబీసీ శాసనసభ్యులు ఓబీసీ సంఘాల ప్రతినిధి బృందాన్ని ప్రధానమంత్రి వద్దకు తీసుకెళ్లి ఒత్తిడి తీసుకురావాలని వరప్రసాద్ యాదవ్ విజ్ఞప్తి చేశారు. రాబోయే శాసనసభ సమావేశాల్లో బీసీలకు స్థానిక సంస్థల్లో 44 శాతం రిజర్వేషన్ కల్పించాలన్న టిడిపి వ్యవస్థాపక వ్యవస్థాపకులు స్వర్గీయ అన్న ఎన్టీఆర్ ఆలోచన విధానాన్ని సీఎం చంద్రబాబు నాయుడు స్ఫూర్తి గా తీసుకొని అమలు చేయాలని వరప్రసాద్ యాదవ్ డిమాండ్ చేశారు రాష్ట్రంలో ఎస్సిసి ఎస్టీసి పథకాన్ని అమలు చేసేందుకు ప్రత్యేకమైనటువంటి బడ్జెట్ కేటాయించి బీసీ నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి రాష్ట్ర ఓబిసి సంక్షేమ సంగం రాష్ట్ర కార్యదర్శి తణుకు సత్య వరప్రసాద్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి కృష్ణంరాజులు విజ్ఞప్తి చేశారు.

రాష్ట్ర ఓబిసి మహిళా సంఘం ఉపాధ్యక్షురాలు కనితి మల్లేశ్వరి రాజమండ్రి నగర మహిళా అధ్యక్షురాలు కే వెంకట రామలక్ష్మి విశాఖ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు భుజంగరావు మాట్లాడుతూ చట్టసభలో ఓబీసీ రిజర్వేషన్ కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.

# ఎస్సీ, ఎస్టీ వర్గాలకు అండగా నిలవాలి

## జిల్లా విజిలెన్స్ కమిటీ సమావేశంలో కలెక్టర్ హరేంధిర ప్రసాద్




**విశాఖపట్నం, మార్చి 28, మేజర్ న్యూస్ :** ఎస్సీ, ఎస్టీ వర్గాల ప్రజలకు అన్ని విధాలుగా అండగా నిలవాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. వారికి అన్ని రకాల అవకాశాలను కల్పించాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసే పథకాలను చేరువ చేయాలని సూచించారు. శుక్రవారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్ మీటింగు హాలులో జిల్లా విజిలెన్స్ & మానటరింగ్ కమిటీ సమావేశం జరిగింది. ఎమ్మెల్సీ పండుల రవీంద్రబాబు, ఉత్తర ఎమ్మెల్యే విష్ణు కుమార్ రాజు, పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీ, జిల్లా రెవెన్యూ అధికారి బి.హెచ్.భవాని శంకర్, విశాఖపట్నం, బీమిలి ఆర్.డి.ఒ లు శ్రీ లేఖ, సంగీత్ మహాదూర్, డీసీపీలు, ఏసీపీలు, సాంఘిక సంక్షేమ శాఖ డీడీ రామారావు, విజిలెన్స్ కమిటీ సభ్యులు భాగస్వామ్యమయ్యారు. సమావేశంలో భాగంగా ఇప్పటి వరకు నమోదైన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల వివరాలను సాంఘిక సంక్షేమ శాఖ డీడీ వివరించారు. ఇన్వెస్టిగేషన్, విచారణ దశలో ఉన్న కేసుల గురించి తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటి వరకు జిల్లాలో నమోదైన కేసుల దర్యాప్తు వేగవంతం చేయాలని సూచించారు. బాధితులకు నిర్ణీత కాలంలో నష్టపరిహారం చెల్లించాలని చెప్పారు. డివిజన్, మండల స్థాయిల్లో సివిల్ రైట్స్ డేలను నిర్వహించాలని పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ కేసుల విచారణ, దర్యాప్తు విషయంలో జాగ్రత్త వహించాలని, బాధితులకు అండగా నిలవాలని అధికారులకు సూచించారు. ఈ క్రమంలో పలు అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఇటీవల ఆక్సీజన్ టవర్స్ లో జరిగిన ఘటన గురించి ఉత్తర ఎమ్మెల్యే విష్ణు కుమార్ రాజు ప్రస్తావించి పోలిసు పని తీరు ను ప్రశంశించారు.

# ప్రతి ఒక్కరూ పర్యావరణ హితంగా జీవించాలి




**విశాఖపట్నం, మార్చి 28, మేజర్ న్యూస్:** ప్రతి ఒక్కరూ పర్యావరణ హితంగా జీవించాలి అని గ్రీన్ క్లైమేట్ టీం ఎన్ జి ఒ వ్యవస్థాపక కార్యదర్శి, ఎకో వారియర్ జె వి రత్నం పిలుపునిచ్చారు. శుక్రవారం మధ్యాహ్నం సెంట్ జోసఫ్ డిగ్రీ కళాశాలలో గ్రీన్ గ్లోబ్ నేచర్ క్లబ్ కన్వీనర్ డాక్టర్ కె మాణిక్య కుమారి నేతృత్వంలో నిర్వహించిన వెల్డిక్టరి సమావేశం లో ఆయన మాట్లాడారు. జి వి ఎం సి పరిధి లో అమలవుతున్న ఎకో వైజాగ్ ను జయప్రదం చేయాలని కోరారు. భూమి మీద ఏ జీవి అంతరించినా దాని ప్రభావం మానవాళి మీదే పడుతుంది అని హెచ్చరించారు. వేసవిలో మనం ఆహారంగా తీసుకునే దేశీయ పండ్ల విత్తనాలు సేకరించి విత్తన బంతులు తయారు చేసి సామాజిక వనాలు పెంచాలి అని కోరారు. ఈ వేసవి కాలంలో పశుపక్ష్యాదులకు నీరు అందుబాటులో ఉంచాలని కోరారు. ధాన్యం కంకుల కుచ్చులు తయారు చేసి పిచ్చుకలను పరిరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బోటనీ విభాగం హెడ్, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్, గ్రీన్ గ్లోబ్ నేచర్ క్లబ్ కన్వీనర్ అయిన డాక్టర్ కె మాణిక్య కుమారి మాట్లాడుతూ విద్యార్థులు పర్యావరణ పరిరక్షణ కోసం నిరంతరం కృషి చెయ్యాలి అన్నారు. తమ క్లబ్ వైజాగ్ లో తమ బాధ్యతగా నిరంతరం పర్యావరణ పరిరక్షణ కోసం, సామాజిక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారు అని వివరించారు. విద్యార్థులు అకుంఠిత దీక్షతో పర్యావరణ పరిరక్షణకు కృషి చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఫ్యాకల్టీ డాక్టర్ ఎన్ నాగరాజు, డాక్టర్ ఎం పద్మ సుందరి, గ్రీన్ గ్లోబ్ నేచర్ క్లబ్ ప్రెసిడెంట్ కె. ప్రీతి , సెక్రటరీ ఎన్ మానస, నూతన ప్రెసిడెంట్ ఎ సంజన , సెక్రటరీ ఎస్ లక్ష్మి కీర్తన, ఎన్ మానస తదితరులు మాట్లాడారు.

# సీతారామ ఆలయ నిర్మాణానికి అప్పలరాజు విరాళం



**పూసపాటిరేగ, మార్చి 28, నేచర్ న్యూస్ :**

మండలంలోని గోవిందపురం పంచాయతీ ఉప సర్పంచ్, జనసేన నాయకుడు బాల అప్పలరాజు తాళ్ల పేట రామాలయ నిర్మాణానికి గాను రూ 20,000 నగదును శుక్రవారం అందజేశారు. ఇప్పటికే పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు సేవా కార్యక్రమాలకు ఆర్థిక సహకారాన్ని అందజేస్తుండగా, తాజాగా వెంపడం పంచాయతీ తాళ్ల పేట గ్రామానికి చెందిన పెద్దలు అప్పలరాజును ఆశ్రయించడంతో పెద్ద మనసుతో ఆర్థిక సహకారాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో తాళ్ల పేట గ్రామ పెద్దలతో పాటు కమిటీ నిర్వాహకులు పాల్గొన్నారు.

# జిల్లా యూనిట్ గా వర్గీకరణ చేయాలి

## -రెల్లి కులస్తుల సంఘం డిమాండ్



**విజయనగరం టౌన్ , మార్చి 28 , మేజర్ న్యూస్ :**

ఎస్సీ వర్గీకరణలో రెల్లి కులస్తులకు తీవ్ర అన్యాయం జరిగిందని,ఎస్సీ వర్గీకరణను జిల్లా యూనిట్ గా చేయాలని రెల్లి కులస్తుల సంఘం నాయకులు బంగారు దుర్గారావు, కొమ్ము సోములు డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణలో రెల్లి కులస్తులకు జరిగిన అన్యాయానికి వ్యతిరేకంగా శుక్రవారం నగరంలో అంబేద్కర్ కూడలి వద్ద రెల్లి కులస్తుల సంఘం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2011 జనాభా ప్రాతిపదికన ఎస్సీ వర్గీకరణ చేశారని,వర్గీకరణ అశాస్త్రీయంగా జరిగిందని ఆరోపించారు.ఎస్సీ వర్గీకరణను జిల్లా యూనిట్ గా చేస్తామని చెప్పి,రాష్ట్రం యూనిట్ గా చేయడం వలన రెల్లి కులస్థులకు తీవ్రమైన అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.జిల్లా యూనిట్ గా వర్గీకరణ చేస్తే రెల్లి కులస్తులకు కూడా న్యాయం జరుగుతుందని అన్నారు. 76 వేల మంది ఉన్న రెల్లి కులస్తులకు ఒక శాతం,50 వేల మంది ఉన్న మాదిగలకు 6 శాతం రిజర్వేషన్ ఇవ్వడం తీవ్రమైన అన్యాయమని తెలిపారు.ఆ ఒక్క శాతం కూడా రెల్లి మహిళలకు కేటాయించారని, మిగిలిన వారి పరిస్థితి ఏంటని ప్రశ్నించారు.ప్రస్తుతం ఎస్సీ వర్గీకరణ వలన రెల్లి కులస్తులతో పాటు ఇతర ఒక ఉప కులాల వారికి కూడా అన్యాయం జరుగుతుందని అన్నారు. సమగ్రమైన పద్ధతిలో,శాస్త్రీయంగా ఎస్సీ వర్గీకరణ చేసిన తర్వాతే నోటిఫికేషన్లు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ముఖ్యమంత్రి చంద్రబాబు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఇప్పుడు చేసిన ఎస్సీ వర్గీకరణను రద్దు చేసి,సమగ్ర పద్ధతిలో ఎస్సీలకు అందరికీ న్యాయం జరిగేలా వర్గీకరణ చేస్తే రెల్లి ఇతర ఉప కులాల వారికి న్యాయం జరుగుతుందని విజ్ఞప్తి చేశారు. ఈ నిరసన కార్యక్రమానికి జిల్లా అభివృద్ధి వేదిక వ్యవస్థాపకులు పి.షణ్ముఖరావు సంఘీభావం తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రెల్లి కుల సంఘం నాయకులు చెన్న బంగారురాజు,కృష్ణవేణి,రఘు, రమణ,రామారావు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ కార్పొరేషన్ లోన్లకు ఇంటర్వ్యూలు



**పూసపాటిరేగ, మార్చి 28, మేజర్ న్యూస్:**

మండల పరిషత్ కార్యాలయంలో బీసీ కార్పొరేషన్ లోన్లకు గాను అధిక సంఖ్యలో శుక్రవారం హాజరయ్యారు. మండలంలోని 28 పంచాయతీలకు గాను 14 పంచాయతీలలో ఇంటర్వ్యూలను ఎంపీడీవో రాధిక ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండలంలో ఉన్న బ్యాంకు అధికారి సిబ్బంది, బీసీ కార్పొరేషన్ అధికార ప్రతినిధులు ధ్రువీకరణ పత్రాలను పరిశీలించారు. ఈ కార్యక్రమం సాయంత్రం వరకు కొనసాగగా మిగిలిన పంచాయతీలకు చెందిన బీసీ కార్పొరేషన్లకు దరఖాస్తు చేసిన వారికి శనివారం కూడా ఇంటర్వ్యూలను నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీవో రాధిక ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

# నగరంలో సంపూర్ణ పారిశుధ్యానికి అధిక ప్రాధాన్యతనిస్తున్నాము



**విజయనగరం కార్పోరేషన్, మార్చి 28, మేజర్ న్యూస్:**

నగరంలో సంపూర్ణ పారిశుధ్యానికి అధిక ప్రాధాన్యతనిస్తున్నామని విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య అన్నారు. పారిశుధ్య నిర్వహణకు అవసరమైన 47 డెంపర్ బిన్లు ఈరోజు అందుబాటులోకి వచ్చాయి. స్థానిక పాలస్పత్రి వద్ద నున్న మస్టర్ పాయింట్ లో ప్రజారోగ్య అధికారి డాక్టర్ కొండపల్లి సాంబమూర్తి సూచనలతో పారిశుధ్య పర్యవేక్షకులు బాలకృష్ణ,రవిశేఖర్, అంజిబాబు, షాలీం రాజచ తదితరులు డంపర్ బిన్లను భద్రపరిచారు. ఏ ప్రాంతంలో డంపర్ బిన్లు మరమ్మత్తులకు గురవుతాయో ఆయా ప్రాంతాలకు వాటిని వినియోగ నిమిత్తం తీసుకుని వెళ్తారు. ఈ సందర్భంగా కమిషనర్ పల్లి నల్లనయ్య మాట్లాడుతూ నగర వ్యప్తంగా 98 డెంపర్ బిన్లు సిద్ధం చేశామని చెప్పారు. వీటిలో తొలి విడుదల 51 డంపర్ బిన్లు గత నెలలో అందుబాటులోకి వచ్చాయని, వాటిని నగరంలో ఉన్న వాణిజ్య ప్రాంతాలకు తరలించామని చెప్పారు. ప్రస్తుతం వచ్చిన 47 డంపర్ బిన్లను మరమ్మతులకు గురైన చోట్లలో వాటిని వినియోగించేందుకు నిర్ణయించామన్నారు. ప్రజా సహకారంతో పారిశుధ్య నిర్వహణకు అధిక ప్రాధాన్యతిస్తున్నామన్నారు. ప్రజలు కూడా చెత్తలను ఆరుబయట వేయకుండా డస్ట్ బిన్ లో వేసి చెత్త తరలించే వాహనాలకు అందివ్వాలని సూచించారు.

# పీఎం సూర్యా ఘర్ యోజన తో విద్యుత్ ఆదా

## - వినియోగదారుల పాలిట వరం: ఏపిఈపీడిసిఎల్ ఏ.ఈ: దివాకర్.!



**మెరకముడిదాం మార్చి 28 మేజర్ న్యూస్.**

ప్రధానమంత్రి సూర్యఘర్ విద్యుత్ యోజన పథకం విద్యుత్ వినియోగదారుల పాలిట వరం లాంటిదని ఏపీఈపీడీసీఎల్ ఏ.ఈ దివాకర్ అన్నారు. శుక్రవారం గర్భాం లో గల సెక్షన్ ఆఫీసులో విద్యుత్ వినియోగదారులకు సూర్యా ఘర్ పథకం విధి,విధానాలపై ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. గృహ వినియోగదారులకు మాత్రమే ఈ పథకం వర్తుస్తుందన్నారు. వినియోగదారుడు తన ఇంటి పై కప్పు పై 10 చరరపు మీటర్లు/100 చదరపు అడుగుల పరిమాణంలో ఈ సోలార్ రూఫ్ టాప్ ను ఏర్పాటు చేసుకోవచ్చునని అన్నారు. ఈ పథకం కింద తక్కువ వడ్డీతో బ్యాంకులు రుణాలు ఇస్తాయన్నారు. ఇంటికి విద్యుత్ ఖర్చు తగ్గి, ఆదా చేయొచ్చని ఆయన తెలిపారు. డబ్బులు ఆదాతో పాటు పర్యావరణానికి మేలుచేకూర్చే వాళ్ళం అవుతామని ఏ . ఈ దివాకర్ అన్నారు. ఈ పథకంలో 30 వేల నుండి అత్యధికంగా 78 వేల రూపాయల వరకు రాయితీ పొందవచ్చు అన్నారు. మిగిలిన మొత్తానికి బ్యాంకులు అతి తక్కువ వడ్డీతో రుణ మంజూరు పొందవచ్చునని ఆయన తెలిపారు. బహుళ ప్రయోజన కారిగా ఉన్న ఈ ప్రధాన మంత్రి సూర్యా ఘర్ యోజన పథకాన్ని విద్యుత్ వినియోగ దారులందరూ, సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇళ్లపై సోలార్ ప్యానల్ ఏర్పాటు చేసుకొని, ఒక పక్క విద్యుత్ ఆదాతో పాటు,పర్యావరణాన్ని పరిరక్షించేందుకు ప్రతీ గృహ వినియోగదారుడు ముందుకు రావాలని ఏ. ఈ సందర్భంగా కోరారు. తక్షణమే బిల్ కలక్టర్ ను నియమించాలి: మాజీ ఎంపీటీసీ శ్రీధర్.! ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెలుగుదేశం నేత పార్టీ మాజీ ఎంపీటీసీ తాడ్డి. శ్రీధర్ మాట్లాడుతూ విద్యుత్ బిల్లులు వసూలు చేసేందుకు బిల్లి కలెక్టర్ రాకపోవడంతో వినియోగదారులు చాలా ఇక్కట్లు గురవుతున్నారని ఏ ఈ దివాకర్ దృష్టికి తీసుకు వచ్చారు.బిల్ కలక్టర్ లేక పోవడం తో బకాయిలు పేరుకు పోతున్నాయని, అనేకమంది వినియోగదారులు డి ఫాల్టర్స్ అవుతున్నారని తెలిపారు. ఇది వరలో సెక్షన్ ఆఫీసులో బిల్ వసూలు కేంద్రం ఉండేదని తక్షణమే, మరలా ఈ మండలానికి రెగ్యులర్ బిల్ కలెక్టర్ నియమించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ వినియోగదారులు, సి. ఓ దాలినాయుడు,లైన్మెన్ లు వెంకట్ నాయుడు, పల్లి రమణ, అందరు జె ఎల్ ఎం లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సెంచూరియన్ లో ఫ్రెషర్స్ డే వేడుకలు



**నెల్లిమర్ల, మార్చి 28, మేజర్ న్యూస్:**

సెంచూరియన్ విశ్వవిద్యాలయంలో ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. శుక్రవారం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ప్రశాంత కుమార్ మహంతి లాంఛనంగా జ్యోతిని వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు మంచి నడవడికతో ముందుకు సాగినపుడే భవిష్యత్ లో ఉన్నత స్థానాలలో స్థిరపడగలరన్నారు. రిజిస్ట్రార్ డాక్టర్ పల్లవి, డిప్యూటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఆర్.ఎస్.వర్మ మాట్లాడుతూ విద్యార్థులు తోటి విద్యార్థులతో హద్దులు మీరకుండా మెలగాలన్నారు. ఈ సందర్భంగా వివిధ క్రీడా పోటీలలో విజేతలకు డాక్టర్ ఆర్.ఎస్.వర్మ తదితరుల చేతుల మీదుగా పతకాలను అందజేశారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన నృత్య ప్రదర్శనలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పలువురు డీన్లు, అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

## సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పాలకొండ మండల కేంద్రంలో విద్యుత్ బిల్లులు దగ్ధం

### - విద్యుత్ సంస్కరణలు నిలిపివేయాలి




**పాలకొండ, మార్చి 28 మేజర్ న్యూస్**

ప్రజలపై విద్యుత్ భారాలు తగ్గించాలి! అనే కార్యక్రమం ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు దావాలా రమణారావు మాట్లాడుతూ రాష్ట్రంలో ట్రూ ఆఫ్ చార్జీలు పెంపుని వెంటనే ఉపసంహరించుకోవాలని! స్మార్ట్ మీటర్లు బిగింపుని వెనక్కి తీసుకోవాలని! ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు మేము అధికారంలోకి వస్తే విద్యుత్ చార్జీలు పెంచబోమని కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిందని! ఇప్పుడు విద్యుత్ చార్జీలు పెంచడానికి ఈ ఆర్ సి అనుమతి ఇచ్చిందని! 2024 25 సంవత్సరానికి గాను 9412 కోట్లు ఇంధన సర్దుబాటు చార్జీలు వసూలు చేయాలని ఆదేశించిందని ఆయన పేర్కొన్నారు ఒక యూనిట్ కి 92 పైసలు వసూలు చేయాలని నిర్ణయించిందని! దీనివల్ల రాష్ట్ర ప్రజలపై 7912 కోట్లు భారం పడుతుందని! వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు స్మార్ట్ మేటర్లు వ్యతిరేకించిన టిడిపి కూటమి నేతలు నేడు అధికారంలోకి వచ్చిన తర్వాత అవే స్మార్ట్ మీటర్లని బిగింపుని వేగవంతం చేసిందని! ఆయన ప్రభుత్వాన్ని ద్వయ పట్టారు! సిపిఎం పాలకొండ కమిటీ కార్యదర్శి డి రమణారావు మాట్లాడుతూ! ఒక్కొక్క స్మార్ట్ మేటర్ కు 15 వేల నుండి 30000 వరకు ప్రభుత్వం ఆదాని కంపెనీకి చెల్లిస్తుందని! ఈ మొత్తం వినియోగదారుల నుండి వాయిదాల పద్ధతిలో వసూలు వసూలు చేయడానికి ప్రయత్నిస్తుందని! అన్నారు ఇప్పటికైనా తమ విధానాలు మార్చుకొని ప్రజలపై భారాలు వెయ్యొద్దు అని అన్నారు ఈ కార్యక్రమంలో పాలకొండ మండల కమిటీ ఏ లక్ష్మణరావు దూసి దుర్గారావు కాదా రాము రమేషు తదితరులు పాల్గొన్నారు

## ప్రతిఒక్కరూ చట్టాలను గౌరవించాలి

### -భోగాపురం రూరల్ సిఐ రామకృష్ణ-నెల్లిమర్ల నగర పంచాయతీలో పల్లెనిద్ర



**నెల్లిమర్ల, మార్చి 28, మేజర్ న్యూస్:**

పట్టణవాసులు చట్టాలను గౌరవిస్తూ శాంతియుతంగా జీవించాలని భోగాపురం రూరల్ సిఐ జి రామకృష్ణ పిలుపునిచ్చారు. నెల్లిమర్ల నగర పంచాయతీలో భోగాపురం రూరల్ సిఐ రామకృష్ణ గురువారం రాత్రి నెల్లిమర్ల పోలీసులతో కలిసి, పల్లెనిద్ర కార్యక్రమం చేపట్టారు. స్థానిక యాతవీధిలో నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా స్థానికులకు చట్టాల పట్ల అవగాహన కల్పించారు. బెట్టింగులు, గంజాయి, మద్యపానం, పొగ తాగడం వంటి చెడు అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. చిన్న పిల్లలు, మహిళలపై లైంగిక దాడుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. చట్టాలను గౌరవిస్తూ, అందరూ కలిసిమెలిసి జీవించాలని కోరారు. ఎస్సై గణేష్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# పి4 ప్రారంభ కార్యక్రమానికి జిల్లా ప్రతినిధులు

## -జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్



**విజయనగరం బ్యూరో, మార్చి 28 , మేజర్ న్యూస్ :**

ఈనెల 30వ తేదీ ఉగాది రోజున విజయవాడలో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రారంభించనున్న పి4 కార్యక్రమానికి జిల్లా నుంచి వివిధ రంగాల ప్రతినిధులు హాజరు కానున్నారు. దీనికోసం జిల్లాలోని ఏడు నియోజకవర్గాల నుంచి 7 ఆర్టీసీ బస్సులను ఏర్పాటు చేశారు. దీనికి సంబంధించి చేయాల్సిన ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ తమ చాంబర్లో వివిధ శాఖల అధికారులతో శుక్రవారం సమావేశాన్ని నిర్వహించారు. విద్యార్థులు, ఉపాధి వేతనదారులు, స్వయం శక్తి సంఘాల ప్రతినిధులు, రైతులను అన్ని నియోజకవర్గాల నుంచి ప్రతినిధులుగా ఎంపిక చేసి పంపించాలని చెప్పారు. బస్సుకు సుమారు 50 మంది చొప్పున ఏడు బస్సుల్లో జిల్లా నుంచి పి4 కార్యక్రమానికి పంపించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ బస్సులు శనివారం సాయంత్రం బయలురే విధంగా చూడాలన్నారు. ప్రతి బస్సులో పోలీస్ కానిస్టేబుల్, ఏఎన్ఎంను ఉంచాలని, ప్రతి బస్సుకు ఒక లైజనింగ్ అధికారిని నియమించాలని ఆదేశించారు. బస్సులో వెళ్లే వారికి అవసరమైన త్రాగునీరు, బిస్కెట్లు, మందులు తదితర వాటిని సరిపడినంత సిద్ధంగా ఉంచాలని చెప్పారు. వారికి భోజన సౌకర్యాల కల్పనపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ఎక్కడా వారు ఇబ్బంది పడకుండా చూడాలని కలెక్టర్ సూచించారు. జిల్లానుంచి అలజంగి, రావివలస సర్పంచులను కూడా ఈ సమావేశానికి పంపిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎస్. సేతు మాధవన్, ఏఎస్పి సౌమ్యలత, డిఆర్ఓ ఎస్ .శ్రీనివాసమూర్తి, డిఆర్డిఏ పిడి ఏ.కళ్యాణ చక్రవర్తి, సిపిఓ పి.బాలాజీ, డిటిసి మణికుమార్, పశుసంవర్ధక శాఖ జెడి డాక్టర్ వైవి రమణ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## చలపతిరావు కుటుంబ సభ్యులును పరామర్శించిన ఎమ్మెల్యే జయకృష్ణ



**సీతంపేట మార్చి 28 మేజర్ న్యూస్**

ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా దోనుభాయి ఆశ్రమపాఠశాలలో మృతి చెందిన గిరిజన విద్యార్థి చలపతిరావు కుటుంబసభ్యులను పాలకొండ ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ శుక్రవారం పరామర్శించారు. అనుకోని సంఘటనలో ఆకస్మికంగా మరణించిన విద్యార్థి మృతిపట్ల తీవ్ర దిగ్భ్రాంతికి గురైన ఎమ్మెల్యే జయకృష్ణ కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. అధికారులు, ఆసుపత్రి సిబ్బందితో మాట్లాడి మృతదేహాన్ని తొందరగా కుటుంబసభ్యులకు అప్పగించాలని చెప్పారు

## రెండు మినీ అంగన్వాడీ లు మంజూరు

### -సిడి పీఓ రంగలక్ష్మి



**సీతంపేట మార్చి 28 మేజర్ న్యూస్**

సీతంపేట ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో రాజిగాడి గూడ, వెంపలగూడ గ్రామాల్లో రెండు మినీ అంగన్వాడీ కేంద్రాలు మంజూరు అయ్యాయని సీడిపిఓ రంగలక్ష్మి శుక్రవారం ఓ ప్రకటన లో తెలిపారు. ఆయా గ్రామాల కు చెందినవారు, వివాహితులు అర్హులని పేర్కొన్నారు. టెన్త్ పాస్, వివాహత సర్టిఫికెట్, తదితర సర్టిఫికెట్ లు అన్ని సిద్ధం చేసుకొని ఏప్రిల్ నాల్గువ తేదీ లోగా సీతంపేట సిడిపిఓ కార్యాలయానికి అందజేయాలని పీఓ రంగలక్ష్మి తెలిపారు

## ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన



**కొత్తవల మార్చి 28 , మేజర్ న్యూస్ :**

కొత్తవలస మండలంలోని దెందేరు గ్రామంలో ఎపిఎం వై. ఉమా మహేశ్వరరావు ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయపై శుక్రవారం రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు లాలం అర్జునరావు మాట్లాడుతూ పూర్వం పెద్దలు సాగు చేసిన వ్యవసాయ విధానం ఇప్పుడు రైతులు సాగు చేసే విధానం గురించి తెలియ జేశారు. పూర్వం పశువుల ఎరువులు పంట పొలాలకు వేసి వ్యవసాయం సాగు చేసేవారని ప్రస్తుత పరిస్థితిలో రసాయన ఎరువులు పురుగు మందులు వాడకం వలన రైతు పండించే పంట విషపూరిత మైందని .ఆ పంటలు తినడం వలన ప్రజలు ఆరోగ్యం సమస్యలతో బాధపడుతున్నారన్నారు ఎపిఎం (ఎఫ్.పి.ఓ) ఎ. వెంకట రమణ మాట్లాడుతూ పంట పండించే రైతులందరు రైతు మహిళా సంఘాల్లో సభ్యులు చేరాలని, పెరట్లో కిచెన్ గార్డెన్స్ వేసుకోవాలని, ఈ సంవత్సరం రైతులందరు నవధాన్యల సాగు చేయాలని పిలుపునిచ్చారు అనంతరం ప్రకృతి వ్యవసాయం గురించి ర్యాలి నిర్వహించి తర్వాత గ్రామలో ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో పంటలు పండిస్తున్న ముగ్గురు రైతులకు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అసిస్టెంట్ హేమ, విఓ అధ్యక్షులు ఎన్. వరలక్ష్మి గారు, విఓఏ వి.సంతోష్ కుమారి, %గ్రూజచీఖీ% యూనిట్ ఇంచార్జ్ శ్రావ్య, ఐసిఆర్పిలు వరలక్ష్మి, శ్రీలక్ష్మి, లక్ష్మి, కోమలతరైతులు మహిళా సంఘ సభ్యులు, గ్రామ సంఘ సభ్యులు, హాజరయ్యారు.

# తెర్లాంలో ముమ్మరంగా చలివేంద్రాలు ఏర్పాటు

**తాసిల్దార్ హేమంత్ కుమార్ ఆదేశాల మేరకు అగ్రహారంలో ఏర్పాటు**

తె ర్లాం మార్చి 28( మేజర్ న్యూస్ )

స్థానిక తాసిల్దార్ జి హేమంత్ కుమార్ ఆదేశాల మేరకు తెర్లాం లో పలుచోట్ల చలివేంద్రాలు ముమ్మరంగా ఏర్పాటు చేశారు . శుక్రవారం ఎమ్మార్ అగ్రహారం సచివాలయం దగ్గర పంచాయతీ సర్పంచ్ లోట్టి వెంకట్రావు వీఆర్వో సువ్వాడ నరసింహనాయుడు పంచాయతీ కార్యదర్శి




ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేసి ప్రజలకు దాహార్తిని తీర్చేందుకు చర్యలు చేపట్టారు అదేవిధంగా తె ర్లాం పెరుమాలి పెట్రోల్ బంకుల దగ్గర రోడ్లు కూడలు వద్ద చలివేంద్రాలు ఏర్పాటు చేసి ప్రజలకు దాహార్తి నిమిత్తం తాసిల్దార్ హేమంత్ కుమార్ ఏర్పాటు చేయడం వలన ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మండల అభివృద్ధి అధికారి లేజర్ రాంబాబు కార్యాలయం దగ్గర చలివేంద్రాలు ఏర్పాటు చేసి వచ్చిన ప్రజానీకానికి దాహార్తిని తీర్చేందుకు ఏర్పాటు చేయడం పట్ల పలువురు అతనిని అభినందిస్తున్నారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆదేశాల మేరకు తాసిల్దార్ హేమంత్ కుమార్ గ్రామాల్లో పర్యటించుతూ తాగునీటి సౌకర్యాలు పట్ల ముమ్మరంగా దృష్టి సారించడం విశేషం .రానున్న వేసవిని అధిగమించేందుకు ఒక ప్రక్క తాగునీటి కోసం క్రాస్ ప్రోగ్రాం జరుగుతున్నప్పటికీ తీవ్రమైన వడగాడ్పులు కోసం ఏర్పాటుచేసిన చలివేంద్రాల ద్వారా ప్రజలు దాహార్తిని తీర్చుకొని చలివేంద్రాలను వినియోగించుకోవాలని ఆయన ప్రజలను కోరారు. ఈ సందర్భంగా చలివేంద్రాలు ఏర్పాటులో రెవెన్యూ ఉద్యోగులు సచివాలయం ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# బంగారురాజును సత్కరించిన ఎ పి వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్

విశాఖపట్నం మేజర్ న్యూస్ మార్చి 28:



శంకర్ ఫౌండేషన్ డిప్యూటీ జనరల్ మేనేజర్ (పీఆర్ అండ్ లైజన్) కె బంగారురాజు ను ఉగాది సందర్భంగా ఉత్తమ పీఆర్ఓగా, సమాజానికి ఆయన చేసిన సేవలకు ప్రజా స్నేహపూర్వక కార్యకలాపాలకు గుర్తింపుగా ఏపీ వర్కింగ్ జర్నలిస్ట్స్ అసోసియేషన్,, శుక్రవారం నగరంలోని అల్లూరి సీతారామరాజు ఆడిటోరిమ్‌లో ఘనంగా సత్కరించింది.

# బీసీ కార్పొరేషన్ రుణాలకు ఇంటర్వ్యూలు

సారవకోట, మార్చి 28, మేజర్ న్యూస్:

సారవకోట మండలం సమావేశ భవనంలో శుక్రవారం బీసీ కార్పొరేషన్ రుణాలు కోసం ఇంటర్వ్యూలు నిర్వహించారు345 అప్లికేషన్లు ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు వచ్చాయని ఇందులో 311 మంది హాజరైనట్లు ఎంపీడీవో మురళి మహన్ కుమార్ తెలిపారు మండలానికి 70 రుణాలు లక్ష్యం ఉందని తెలిపారు ఈ ఇంటర్వ్యూలో వివిధ బ్యాంకుల నుండి బ్రాంచ్ మేనేజర్లు హాజరయ్యారు మండల పరిషత్ సిబ్బంది ఈఓపిఆర్డి ప్రభాకర్ రావు పర్యవేక్షకులు బి చిన్నముడు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



# ప్రమాదాలకు అడ్డాగా మారిన అరకు ఘాట్ రోడ్డు

## అరకులోయ ఎమ్మెల్యే రేగం.మత్స్యలింగం

అరకులోయ, మార్చి 27, మేజర్ న్యూస్:



ఏజెన్సీలోని ప్రధానమైన అరకులోయ ఘాట్ రోడ్డు ప్రమాదాలకు అడ్డాగా మారిందని స్థానిక ఎమ్మెల్యే రేగం.మత్స్యలింగం పేర్కొన్నారు.స్థానిక పోలీస్ స్టేషన్ పరిధిలోని సుంకరమెట్ట సమీపంలో ఈనెల 26వ తేదీ బుధవారం రాత్రి రోడ్డు ప్రమాదం జరగడానికి గల కారణాలను ఆయన కొందరిని అడిగి తెలుసుకున్నారు.రెండు వాహనాలు ఢీకొన్న సంఘటన స్థలిని గురువారం సందర్శించిన ఆయన స్వయంగా పరిస్థితిని సమీక్షించి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేగం. మత్స్యలింగం మాట్లాడుతూ వాహనచోదకులు ముందస్తు జాగ్రత్తలు పాటించకపోవడం వల్ల ఘాట్ రోడ్డులో ప్రమాదాలు సంభవిస్తున్నాయన్నారు. కొంతమంది వాహనచోదకులు ఇష్టానుసారంగా వాహనాలను నడుపుతున్న కారణంగా ప్రయాణీకుల ప్రాణాలకు ముప్పు వాటిల్లుతోందని ఆయన చెప్పారు.ఘాట్ రోడ్డులోని మలుపుల వద్ద ముందు వచ్చే వాహనాలను పసిగట్టకపోవడంతో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని, ముఖ్యంగా వాహనాలను నడిపే వారంతా అజాగ్రత్తగా వాహనాలను నడుపుతుండడం వల్లే ఘాట్ రోడ్డులో ఇటువంటి సంఘటనలు సంభవిస్తున్నాయని ఆయన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. అరకులోయ ఘాట్ రోడ్డులో అనునిత్యం జరుగుతున్న ప్రమాదాలను దృష్టిలో పెట్టుకుంటే మోటారు వాహన చట్టం నియమ నిబంధనలు ఎవరు పాటించడం లేదని తెలుస్తోందన్నారు. భవిష్యత్తులో రోడ్డు ప్రమాదాలు జరగకుండా ఉండాలంటే వాహన చోదకులకు డ్రైవింగ్ పై అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన చెప్పారు. అంతేకాకుండా వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ లైసెన్స్ కలిగి ఉండేటట్లు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆయన సూచించారు. గిరిజన ప్రాంతంలో తరచూ వాహనాల తనిఖీలను చేపడుతూనే మరోపక్కమోటారు వాహన చట్టం నియమ నిబంధనలపై డ్రైవర్లకు అవగాహన కల్పిస్తే కొంతమేర రోడ్డు ప్రమాదాలు తగ్గుముఖం పట్టే అవకాశం ఉంటుందని ఎమ్మెల్యే రేగం. మత్స్యలింగం తెలిపారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి గాసి, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

# డిగ్రీ కళాశాల విద్యార్థులకు అగ్నివీర్ పై అవగాహన




అరకులోయ, మార్చి 27, మేజర్ న్యూస్:

అరకులోయ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు అగ్నివీర్ పై గురువారం అవగాహన కల్పించారు.విశాఖపట్నం ఇండియన్ ఆర్మీ రిక్రూట్మెంట్ ఆఫీసర్స్ కళాశాల ప్రిన్సిపాల్,అధ్యాపకులతో ముందుగా సమావేశమై దేశ రక్షణపై చర్చించిన అనంతరం అగ్నివీర్ పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా విద్యార్థినీ,విద్యార్థులకు అవగాహన కల్పించి చైతన్య పరిచారు.దేశ రక్షణలో కీలక పాత్ర పోషించేందుకు అభిలాషించే యువతీ, యువకులు2025వ సంవత్సరం ఏప్రిల్ నెల నాల్గవ తేదీ లోగా ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకోవాలని ఇండియన్ ఆర్మీ రిక్రూట్మెంట్ ఆఫీసర్స్ తెలిపారు.దరఖాస్తులు పెట్టుకునే అభ్యర్థులకు2025-2026వ సంవత్సరానికి సంబంధించి ఎంపిక చేస్తామని వారు పేర్కొన్నారు. అవగాహన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా అసిస్టెంట్ రిక్రూట్మెంట్ ఆఫీసర్ (సుబేదార్ మేజర్) భగవత్ సింగ్,సుబేదార్ కనాన్ సింగ్, ఎం టి ఎస్.పొన్నం గణేష్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె. భరత్ కుమార్ నాయక్, జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ప్రోగ్రాం ఆఫీసర్స్ పి.నాగబాబు,వై. విజయలక్ష్మి,ఎం.అనిత కుమారి,బోధన,బోధనేతర సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలి



**- టిడిపి 43వ ఆవిర్భావ దినోత్సవం ను పురస్కరించుకొని కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ కలిశెట్టి**

రణస్థలం, మార్చి 29, మేజర్ న్యూస్ :

విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ కార్యకర్తలు, అభిమానులు మరియు ఆంధ్రప్రదేశ్ ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, “తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం అనేది తెలుగు జాతి గర్వానికి, స్వాభిమానానికి ప్రతీక. 1982 మార్చి 29న శ్రీ నందమూరి తారక రామారావు గారు స్థాపించిన ఈ పార్టీ, తెలుగు ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడంతో పాటు రాష్ట్ర అభివృద్ధికి బీజం వేసిన గొప్ప సంస్థ.” అని అన్నారు.“ఈ రోజు మనం 43 సంవత్సరాల సుదీర్ఘ ప్రస్థానాన్ని గుర్తు చేసుకుంటున్నామనీ. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దీర్ఘదృష్టితో రాష్ట్రం అభివృద్ధి దిశగా పయనిస్తోందనీ అన్నారు.ఈ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రతి కార్యకర్త పార్టీ బలోపేతానికి, ప్రజల సంక్షేమానికి కృషి చేయాలని కోరుతున్నాను,” అని కలిశెట్టి అప్పలనాయుడు గారు అన్నారు. విజయనగరం పార్లమెంట్ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వివిధ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆయన వెల్లడించారు. “పార్టీ జెండా ఆవిష్కరణ, ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేయడం, పార్టీ సాధించిన విజయాలను స్మరించుకోవడం వంటి కార్యక్రమాలు జరుగుతాయనీ... ఈ రోజు మనందరికీ ఒక స్ఫూర్తిదాయక క్షణం. తెలుగుదేశం పార్టీ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు అందరం సంకల్పం తీసుకుందాం,” అని ఆయన పిలుపునిచ్చారు.కోటీ ఇరవై లక్షల మంది తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అందరూ చాలా గర్వంగా ఫీల్ అవ్వాల్సిన రోజని తెలిపారు.అన్న ఎన్.టి.ఆర్ పెట్టిన పార్టీ ఆంధ్రుల ఆత్మ గౌరవాన్ని నిలబెడితే.... నారా చంద్రబాబు నాయుడు పార్టీ కి పునాదుల నుండి బలాన్ని చేకూర్చారని,ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగువారికి గుర్తింపు తెచ్చారని నేడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యువ నాయకులు నారా లోకేష్ కోటీ ఇరవై లక్షల పైచిలుకు సభ్యత్వాల దిశగా పార్టీని బలోపేతం చేయడం లో ముందున్నారని, కార్యకర్తల ఆకాంక్షల మేరకు నిరంతరం కార్యకర్తల సంరక్షణకు నడుం బిగించారనీ... తెలుగుదేశం పార్టీ భవిష్యత్తు నారా లోకేష్ అని అన్నారు.... ఆంధ్రప్రదేశ్ ను అభివృద్ధి బాటలో ముందుకు నడపడానికి తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ అధికారంలో ఉండాలని అన్నారు.

# జీవనోపాధుల వార్షిక ప్రణాళికల తయారీ పై శిక్షణ



**అరకులోయ, మార్చి 28, మేజర్ న్యూస్:**

అరకులోయ మండలంలోని వెలుగు వివోఏలు, ఎన్యుమరేటర్లకు జీవనోపాధుల వార్షిక ప్రణాళికల తయారీ,వార్షిక అప్పులపై శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నారు.జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ (డిఆర్డిఏ) ఆధ్వర్యంలో వరుసగా మూడు రోజులపాటు విడతల వారీగా నిర్వహిస్తున్న శిక్షణ తరగతులు స్థానిక మండల మహిళా సమాఖ్య భవనంలో శుక్రవారం ప్రారంభమయ్యాయి.2025-26వ సంవత్సరానికి సంబంధించిన వార్షిక అప్పులు,జీవనోపాదుల వార్షిక ప్రణాళికల తయారీపై 200 మందికి శిక్షణ ఇస్తున్నారు.శిక్షణా తరగతుల అనంతరం మండల పరిధిలోని 1,258 స్వయం సహాయక సంఘాలకు చెందిన 13,000 మంది సభ్యుల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకొని వార్షిక అప్పులపై, జీవనోపాదుల వార్షిక ప్రణాళికలపై వివోఏలు,ఎన్యుమరేటర్లు బృహత్తర ప్రణాళికను రూపొందిస్తారని వెలుగు అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ (ఏపీఎం)శెట్టి.కృష్ణారావు తెలిపారు.వెలుగు ప్రాజెక్టు డైరెక్టర్ మురళి సూచనల మేరకు వివోఏలు,ఎన్యుమరేటర్లకు ప్రత్యేకంగా శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్టు ఆయన చెప్పారు.వచ్చే నెల 7వ తేదీలోగా వార్షిక అప్పులపై,జీవనోపాదుల వార్షిక ప్రణాళికలపై పూర్తి సమాచారం సేకరించి వివోఏలు,ఎన్యుమారేటర్లు నివేదిక రూపంలో తమ కార్యాలయానికి అందజేయాల్సి ఉంటుందని ఆయన తెలిపారు.స్త్రీ నిధి పథకం కింద స్వయం సహాయక సంఘాల సభ్యులకు మంజూరు చేసిన రుణాలను తిరిగి వసూలు చేసే కార్యక్రమాన్ని ముమ్మరం చేసినట్టు ఆయన చెప్పారు.2024-25వ సంవత్సరంలో సుమారు 6కోట్ల రూపాయలు స్వయం సహాయక సంఘాల సభ్యులకు రుణ ప్రాతిపదికన మంజూరు చేసినట్టు వెలుగు ఏపీఎం శెట్టి.కృష్ణారావు తెలిపారు.

# సూపర్ సిక్స్ పథకాల అమలు జరిపేది ఎప్పుడు?

### ప్రశ్నించే వారిపై కక్ష సాధింపులా

### వ్యవసాయ శాఖ మంత్రి నియోజకవర్గంలో ఇంకా పొలాల్లోనే వరి పంట

### ధ్వజమెత్తిన మండల వైఎస్సార్‌సీపీ నాయకులు

**కోటబొమ్మాళి, మార్చి 28, మేజర్ న్యూస్:**

రాష్ట్ర అభివృద్ధి ధ్యేయంగా పర్‌సిక్స్ పథకాలతో అధికారంలో వచ్చిన కూటమి ప్రభుత్వం వాటిని అమలుచేయకపోగా, కూటమి పాలనపై ప్రశ్నించే వారిపై కక్షసాదింపు చర్యలు తప్ప రాష్ట్రంలో అభివృద్ధి శూన్యమని ఎంపీపీ రోణంకి ఉమామల్లేశ్వరరావు, జడ్పీటీసీ దుబ్బ వెంకటరావు, వైఎస్సార్‌సీసీ జిల్లా ఉపాధ్యాక్షుడు అన్నెపు రామారావులు అన్నారు. శుక్రవారం కోటబొమ్మాళి వైఎస్సార్‌సీపీ మండల పార్టీ అద్యక్షుడు సంపతిరావు హేమసుందరరాజు ఆద్వర్యంలో విలేకర్లుతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టెక్కలి నియోజకవర్గంలో మంత్రి అచ్చెన్నాయుడు అధికారులను అడ్డంపెట్టుకొని ప్రజలతో ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులు ఎలాంటి అభివృద్ధి పనులు చేయకుండా అడ్డుపడుతూ ముఖ్యంగా ఒక సామాజిక వర్గంపై కక్షసాధింపు చర్యలు చేపడుతున్నారన్నారు. మంత్రులు, అధికార పార్టీనాయకులు ఎన్ని కక్షసాధింపు చర్యలు చేపట్టిన ప్రజలు, వైకాపా కార్యకర్తలు మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి వైపే ఉన్నారన్నది నిన్నటి ఎన్నికల విజయాలు చూస్తే అర్థమవుతుందన్నారు. సూపర్‌సిక్స్ పథకాలు అందిస్తామని చెప్పి ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజలకు గోరంగా మోసం చేశారని వారు పేర్కొన్నారు. వ్యవసాయశాఖమంత్రి అచ్చెన్నాయుడు సొంత నియోజకవర్గంలో ఖరీపులో రైతులు పండిరచిన వరి పంటను కొనుగోలు చేయక ఇంకా పొలాల్లోనే ఉన్నాయని రైతులు ఉసూరుమంటున్నారని వారు పేర్కొన్నారు. మంత్రి తన కార్యాలయంలో సమావేశాలు పెట్టడం మాని గ్రామాల్లో పర్యటిస్తే రైతులు, ప్రజలు పడుతున్న ఇబ్బందులు అర్థమవుతాయని వారు తీవ్రంగా దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు పేడాడ వెంకటరావు, దుక్క రామక్రిష్ణ, కాళ్ళ సంజీవరావు, బగాది దివాకర్, మెండ జగన్నాధం, శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# గంజాయి తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్

**మెలియాపుట్టి. మార్చి 28. మేజర్ న్యూస్ :**

మెలియాపుట్టి మండలం గొప్పిలి గ్రామం వద్ద అక్రమంగా గంజాయిని తరలిస్తున్న యువకుడు బైపోతు యువరాజును అదుపులోకి తీసుకున్నట్లు పాతపట్నం సీఐ రామారావు, ఎస్సై రమేష్ బాబు శుక్రవారం తెలిపారు. వారి వివరాల మేరకు.. నిందితుడు అక్రమంగా 1.250 కేజీల గంజాయిని తరలిస్తున్నాడు. ఈ క్రమంలో అతడిని అరెస్టు చేశామన్నారు. ప్రజలు అక్రమంగా గంజాయిని తరలిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని సీఐ హెచ్చరించారు.




# బొబ్బిలి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నర్సుపల్లి నియామకం పట్ల పలువురు హర్షం

**తెర్లాం: మార్చి 28 (మేజర్ న్యూస్)**

బొబ్బిలి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా నర్సుపల్లి వెంకట నాయుడు నియామకం పట్ల పలువురు ఒక ప్రకటనలో హర్షం ప్రకటించారు. బొబ్బిలి ఎమ్మెల్యే ఆర్ వి ఎస్.అర్. కే.కే రంగా రావు బేబీ నాయన వారి ఆశీస్సులు తో బొబ్బిలి బుడా ఛైర్మన్ మాజీ ఎమ్మెల్యే తెంటు లక్షుం నాయుడు సహాయ సహకారాలతో ఈ పదవి వచ్చిందని ఆయన తమ అభిమానులతో చెప్పి సంతోషాన్ని వ్యక్తం చేశారు. అతని పదవి పట్ల టి.డి.పి రాష్ట్ర వాణిజ్య వ్యవహారాల కార్య నిర్వాహక ప్రధాన కార్యదర్శి నర్సుపల్లి వెంకటేశ్వర రావురాష్ట్ర మహిళా కార్యదర్శి తేజోవతి తెలుగు యువత రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి అమరపు సురేష్ మాజీ ఎం.పి.పి. బోడెల సింహాచలం మండల పార్టీ నాయకులు మర్రాపు శంకర రావు యుగంధర్ తె ర్లాం ఎం.పి.టి.సి జి. ఆనంద్ సర్పంచ్ బోనెల రూపవతి వంగపండు పాపి నాయుడు కరణం రమేష్ పలు గ్రామాల పార్టీ సర్పంచులు ఎంపిటిసిలు నాయకులు కార్యకర్తలు అభిమానులు హర్షం ప్రటించిన వారిలో ఉన్నారు. అనంతరం వెంకట నాయుడు వారందరికీ ధన్య వాదాలు తెలిపారు.



# గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ఎన్డీఏ ప్రభుత్వం కొట్టబడి ఉంది

- ఎచ్చర్ల నియోజకవర్గం ఎమ్మెల్యే నడుకుదుటి ఈశ్వరరావు

- వేల్పురాయి లో 31లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లు ను ప్రారంభించిన ఎమ్మెల్యే ఎన్ ఈ ఆర్

**రణస్థలం, మార్చి 29, మేజర్ న్యూస్ :**

రణస్థలం మండలం వేల్పురాయి, అర్జునువలస గ్రామంలో ఎం.జి.ఎన్.ఆర్.ఇ.జి.ఏ పథకం లో భాగంగా సుమారు 31 లక్షల రూపాయల నిధులతో నిర్మించిన పలు సీసీ రోడ్లకు, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకములు నిధుల నుండి 12 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన సిసి రోడ్డును ఎచ్చెర్ల నియోజకవర్గం ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ఎన్నికల్లో ఇచ్చిన హామీలలో భాగంగా ప్రతీ గ్రామం లో రోడ్లు నిర్మాణానికి పెద్ద పీట వేస్తున్నామని, గ్రామాల అభివృద్ధికి చిత్త శుద్ధితో కృషి చేస్తున్నామని తెలియజేశారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ఎన్డీఏ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రజల ఆకాంక్షలకు నెరవేర్చే దిశగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని, గ్రామాల అభివృద్ధికి చిత్త శుద్ధితో పని చేస్తోందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బాలి శ్రీనివాసరావు, పిసిని జగన్నాధం నాయుడు, డి జి ఎం ఆనందరావు, గొర్లె లక్ష్మణరావు,మైలపల్లి పోలీస్, మండపాక కనకరావు, పైడయ్యా రెడ్డి,చిన మౌళి, రౌతు శ్రీనివాసరావు, వడ్డాది శ్రీనివాసరావు, కుప్పశెట్టి లక్ష్మణరావు,రౌతు అప్పలనాయుడు,కోట్ల అప్పలనాయుడు, ఎర్నేని అప్పారావు, కోట్ల ఈశ్వరరావు,శ్రీనివాసరావు, జానకేశ్వరరావు, మాత అప్పారావు , గొర్లె అప్పలనాయుడు మరియు మండల అధికారులు పాల్గొన్నారు.



# రైల్వే కాంట్రాక్ట్ కార్మికులను తొలగిస్తే ఊరుకోం

### యూనియన్ గౌరవ అధ్యక్షుడు హెచ్చరిక

**అరకులోయ, మార్చి 28, మేజర్ న్యూస్:**

కొత్తవలస,కిరండోలు రైలు మార్గంలో (కేకే లైన్లో) పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులను తొలగిస్తే ఊరుకోబోమని అల్లూరి సీతారామరాజు జిల్లా సిఐటియు ప్రధాన కార్యదర్శి,రైల్వే కాంట్రాక్ట్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ గౌరవ అధ్యక్షుడు వి.ఉమామహేశ్వర రావు హెచ్చరించారు. స్థానిక సిపిఎం కార్యాలయ భవనంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంట్రాక్ట్ కార్మికులను పనిలోకి రానీయకుండా బెదిరింపులకు పాల్పడుతుండడం తగదన్నారు. రైల్వే అధికారులు,కాంట్రాక్టర్ల బెదిరింపులకు భయపడేది లేదని, కాంట్రాక్ట్ కార్మికుల సంక్షేమం కోసం ఎంతవరకు అయిన పోరాటం చేస్తామని ఆయన హెచ్చరించారు.రైల్వే బోర్డు ప్రకటించిన కనీస వేతన జీవో ప్రకారం వేతనాలు చెల్లించకుండా కార్మికుల శ్రమను దోచుకుంటున్నారని ఆయన విమర్శించారు. ఇకనైన కాంట్రాక్ట్ కార్మికుల శ్రమకు తగ్గట్టుగా కనీస వేతనాలు చెల్లించేందుకు సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ఉమామహేశ్వర రావు డిమాండ్ చేశారు. అంతకుముందు ఆయన రైల్వే కాంట్రాక్ట్ కార్మికులతో కలిసి ఈస్ట్ కోస్ట్ రైల్వే అసిస్టెంట్ డివిజనల్ మేనేజర్ అభినకాంత్ కు వినతి పత్రం అందజేసి ఆదుకోవాలని అభ్యర్థించారు.



## ప్రకృతి వ్యవసాయం గ్రామసభ లో పాల్గొన్న తహసీల్దార్, ఎంపిడిఓ

**- పక్కృతి వ్యవసాయం చేసిన రైతులు కు సన్మానం:**



**బొబ్బిలి, మార్చి 28: మేజర్ న్యూస్:**

బొబ్బిలి మండలం జగన్నాధపురం గ్రామంలో ప్రకృతి వ్యవసాయం చేస్తున్న కనిమెరక సూర్యనారాయణ, తెంటు సునీత ని బొబ్బిలి ఎంపీడీవో రవికుమార్, ఎమ్మార్వో శ్రీనివాస్ రావు శుక్రవారం సన్మానించారు.ఈ సందర్భంగా ఎమ్మార్వో శ్రీనివాస్ రావు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం వల్ల భూమి నాణ్యత మెరుగవుతుందని, రసాయన ఎరువుల ప్రభావం తగ్గి, మట్టిలో సూక్ష్మ జీవులు పెరిగి, సాగుకు మేలు జరుగుతుందని వివరించారు. రసాయన వ్యయాన్ని తగ్గించడంతో పాటు, రైతుల ఆరోగ్యాన్ని కాపాడే వ్యవసాయ పద్ధతిగా ఆయన దీన్ని ప్రశంసించారు.ఎంపీడీవో రవికుమార్ ప్రకృతి వ్యవసాయం ద్వారా శుద్ధమైన ఆహార ఉత్పత్తులు లభిస్తాయని, ఇది పర్యావరణ హితమైన వ్యవసాయ విధానం అని చెప్పారు. రైతులు దీనిని విస్తృతంగా అనుసరించాలి అని సూచించారు.సర్పంచ్ పద్మ ప్రకృతి వ్యవసాయం భూమి ఆరోగ్యంతో పాటు రైతుల ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుందని తెలిపారు.ప్రకృతి వ్యవసాయ ప్రతినిధి శంకర్రావు నవధాన్యాల వల్ల భూమి సారవంతమవుతుందని వివరించారు.సర్పంచ్ ప్రతినిధి సత్యనారాయణ గ్రామ రైతులంతా గత నాలుగేళ్లుగా నవధాన్యాల సాగు చేస్తున్నారని, ఈ ఏడాది మరింత విస్తరించాలని సూచించారు.ఎంపిటిసి రౌతు తిరుపతి రావు ప్రకృతి వ్యవసాయాన్ని మరింత ప్రోత్సహించి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ప్రతినిధి సుస్మిత,విఓఏ హెమ, గ్రామ రైతులు, పెద్దలు,సిఆర్పీలు, మహిళలు పాల్గొన్నారు.

## నేడు ఘనంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం

**- తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు తెంటు రవిబాబు**

**బాడంగి, మార్చి 28, మేజర్ న్యూస్ :**



రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు(నేడు) శనివారం తెలుగు దేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండలంలోని ప్రతీ గ్రామ పంచాయతీలో పార్టీ దిమ్మలు కట్టి ఘనంగా పండగ వాతావరణంలా టిడిపి జెండా ఎగురవేయాలని మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు తెంటు బాబు అన్నారు శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పార్టీ అధిష్టానం నిర్ణయం మేరకు మండలంలోని అన్ని గ్రామాల్లోనా పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించాలని ఆయన సూచించారు బాడంగిమండలం టిడిపి పార్టీ కార్యాలయంలో శనివారం ఉదయం బొబ్బిలి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ ( బుడా చైర్మన్) తెంటు లక్ష్మనాయుడు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరుగుతుందని కావున మండలంలోని టిడిపి పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొని ఈ కార్యక్రమమును విజయవంతం చేయాలని ఆయన అన్నారు

# అవంతిలో ఉల్లాసంగా, ఉత్సాహంగా "అవెన్సిస్ 2కె25" యువజనోత్సవాలు

**-ప్రతిభ ఉంటే ఏదైనా సాధించవచ్చునని అవంతి విద్యాసంస్థల చైర్మన్ ముత్తంశెట్టి శ్రీనివాసరావు ( అవంతి )**



**తగరపువలస, మార్చి 28, మేజర్ న్యూస్ :**

అవంతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ ( అటానమస్ ), తగరపువలస క్యాంపస్‌లో "అవెన్సిస్ 2కె25" రెండు రోజులు పాటు జరగనున్న జాతీయ యువజన ఉత్సవాలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమాన్ని అవంతి విద్యా సంస్థల చైర్మన్, మాజీ మంత్రివర్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు , ఈ కార్యక్రమానికి విచ్చేసిన అతిథులతో జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మన రాష్ట్రంలో అవంతి కళాశాలకు ఒక ప్రత్యేకత ఉంది, ఎటువంటి కార్యక్రమమైనా ముందుగా ప్రవేశపెట్టేది అవంతిలోనే మీరు మిమ్మల్ని ముందుగా అంచనా వేసుకోవాలి, చదువుతో పాటు క్రీడా సాంస్కృతిక రంగాల్లో రాణించాలి సమస్యలను ఎదుర్కోవాలి, సమాజంలో ముందుగా వ్యవసాయం పారిశ్రామిక రంగంలో అభివృద్ధితో పాటు శాస్త్ర సాంకేతిక రంగాలలో అభివృద్ధి చెందుతుంది. ప్రస్తుత ప్రపంచంలో సాంకేతిక పరిజ్ఞానం అంతా ఆర్టిఫిషయల్ ఇంటెలిజెన్స్ వైపు అడుగులు వేస్తుందని, మీరు కూడా ఆ రంగాలలో నైపుణ్యాన్ని సాధించాలని హితవు పలికారు. ప్రతి మనిషికి భయం అనేది ఒక సమస్యగా మారింది, మీరు ఎప్పుడైతే భయాన్ని వదిలి ఏదైనా సాధించగలమనే ఆలోచన మీలో వచ్చిందో మీరు కచ్చితంగా విజయం సాధించగల. ఓర్పు సహనం అనేది చాలా ముఖ్యం, ప్రతి ఒక్కరికి ఓటమి ఆనేది సహజం, దాన్ని మనం శ్రమ పట్టుదల కృషితో ఎదుర్కోవాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీ కృష్ణ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె. రాంజీ మాట్లాడుతూ నూతన జాతీయ విద్యా విధానం ప్రకారం ప్రతి ఒక్కరూ నైపుణ్యం సంపాదించే విధంగా, అవకాశాల్ని సద్వినియోగం చేసుకునే విధంగా రూపొందించారు, ప్రస్తుతం ప్రభుత్వం కూడా మహిళా సాధికారతకు ఎక్కువ ప్రాధాన్యతనిచ్చి, అన్ని రంగాల్లో మహిళలు విజయం సాధించాలని కోరుకుంటుంది. అలాగే ఉద్యోగ, ఉపాధావకాశములను మీకు ఎంతగానో కల్పిస్తుంది, మీరు అందరు కూడా ఇటువంటి అవకాశాలు వినియోగించుకొవాలని చెప్పారు. కళాశాలలో ఇటువంటి యూత్ ఫెస్ట్ లు వలన క్రీడల్లోనూ, సాంస్కృతిక కార్యక్రమాల్లోనూ చక్కగా పాల్గొని మీరు శారీరక ఆరోగ్యముతో పాటు మానసిక ఆరోగ్యాన్ని పొందుతారని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇండియన్ వెయిట్ లిఫ్టర్, అర్జున్ అవార్డు గ్రహీత శ్రీమతి నీలంశెట్టి లక్ష్మీ మాట్లాడుతూ క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు అనేవి సమాజంలో చాలా ముఖ్యపాత్ర పోషిస్తున్నాయి. ప్రతి విద్యార్థి చదువుతోపాటు క్రీడల్లో కూడా ఉన్నత ప్రతిభ కనబరిచి రాష్ట్రానికి, దేశానికి, సమాజానికి అలాగే మీ తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకొని వస్తారని నా అభిప్రాయం, అలాగే ఇటువంటి కార్యక్రమాలు వలన శారీరక ఆరోగ్యముతో పాటు మానసిక ఆరోగ్యం కూడా కలుగుతుందని చెప్పారు. సిహెచ్. ఆదిత్య కిరణ్ , అసిస్టెంట్ జనరల్ మేనేజర్, క్వాలిటీ అస్సూరెన్సు, అజినోమోటో బయో ఫార్మా సర్వీసెస్, విశాఖపట్నం మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో చాలా ఉద్యోగ ఉపాధి అవకాశాలు అందుబాటులో ఉన్నాయి ప్రస్తుత ఆర్టిఫిషయల్ ఇంటెలిజెన్స్ ఆధారిత టెక్నాలజీ అభివృద్ధి చెందుతుందని, టెక్నాలజీతో పోటీపడి మీరు మంచి ఉద్యోగము సాధించి, పదిమందికి ఉద్యోగ అవకాశాలు కల్పించే విధిగా మీరు ఎదగాలి అని హితవు పలికారు. ఈ యువజనోత్సవాలలో భాగంగా విద్యార్థులకు వివిధ క్రీడాంశాలు అయినటువంటి బాస్కెట్ బాల్, కబడ్డీ, వాలీబాల్, కోకో, క్రికెట్, త్రోబాల్, చెస్, టేబుల్ టెన్నిస్, బ్యాడ్మింటన్, క్యారమ్స్, స్లో బైక్ రేస్, ట్రెజరీ హంట్, పాటలు పోటీలు, సోలో నృత్యం, గ్రూప్ డాన్సులు, స్కిట్స్, స్టాండ్ అప్ కామెడీ, స్పాట్ ఫోటోగ్రఫీ, షార్ట్ ఫిల్మ్ మేకింగ్, ఎడ్వర్టైజ్మెంట్ కాంపిటేషన్, ఫేస్ పెయింటింగ్ కాంపిటేషన్, ఫ్యాషన్ షో, గ్రాఫిటీ కాంపిటేషన్ మూవీ క్విజ్, రాక్ బ్యాండ్, బాడీ బిల్డింగ్ షో, మెమేస్ క్రియేషన్, డిజైన్స్, మిమిక్రీ మొదలగు సాంస్కృతిక కార్యక్రమాలలో పోటీలో నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు అవంతి కళాశాలల చైర్మన్, ముత్తంశెట్టి శ్రీనివాసరావు, అతిథిలు చేతులు మీదుగా బహుమతులును, ప్రశంసా పత్రములను అందించారు. ఇందులో భాగముగా సాంస్కృతిక కార్యక్రమాలు, విద్యార్థులు నృత్య ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. సినీ నేపథ్య గాయకులైన శ్రీకృష్ణ ఉమా నేహాలు యువతను హుసారైన పాటలతో ఉర్రూతలూగించారు. ఈ కార్యక్రమంలో శ్రీమతి డాక్టర్ ముత్తంశెట్టి ప్రియాంక జనరల్ సెక్రెటరీ, అవంతి గ్రూప్ ఆఫ్ కాలేజెస్, ప్రిన్సిపాల్ డా. బి. మురళీకృష్ణ , డైరెక్టర్ డా. ఎ. చంద్రశేఖర్, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎమ్.బి.వి. రాజు, అవంతి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పి. రామకృష్ణ, పాలిటెక్నిక్ ఇంచార్జి ప్రిన్సిపాల్ జగదీష్, ప్రోగ్రామ్ కన్వీనర్స్ డా. షరీఫ్, డా. అనంతరావు, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, ప్రోగ్రామ్ కోఆర్డినేటర్స్, భోదన మరియు బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## పాస్టర్ ప్రవీణ్ మృతిపై సమగ్ర దర్యాప్తు నిర్వహించాలి

**- ప్రవీణ్ మృతికి కారకులను కఠినంగా శిక్షించాలి : ఏ ఈ ఎల్ సి డెలిగేట్ జె సి రాజు డిమాండ్.**



**బొబ్బిలి, మార్చి 28: మేజర్ న్యూస్:**

గడచిన రెండు రోజుల క్రితం హైదరాబాద్ నుంచి రాజమహేంద్రవరం ద్విచక్రవాహనంపై వెళుతూ రాజమహేంద్ర వరం దివాన్ చెరువు సమీపంలో అనుమానాస్పద స్థితిలో మృతిచెందిన ప్రముఖ క్రైస్తవ సువార్తికులు పాస్టర్ ప్రవీణ్ మృతిపై ప్రభుత్వం సమగ్ర విచారణ చేపట్టాలని ఆంధ్ర సార్వత్రిక లుధరన్ సంఘం ప్రతినిధి జె సి రాజు డిమాండ్ చేశారు. ఆయన శుక్రవారంబొబ్బిలి లో పాత్రికేయులతో మాట్లాడుతు ఉభయ తెలుగు రాష్ట్రాల్లో క్రైస్తవ సమాజం ఆత్యాత్మిక అభివృద్ధికి కృషిచేస్తున్న పాస్టర్ ప్రవీణ్ మరణం క్రైస్తవ సమాజానికి తీరని లోటని అన్నారు. పాస్టర్ ప్రవీణ్ మృతి ప్రమాదమో,హత్యో ప్రభుత్వం సమగ్ర దర్యాప్తు చేయాలన్నారు. పోస్ట్ మార్టం నివేదికను బహిర్గతం చేయాలన్నారు. సమస్త క్రైస్తవ సమాజం ప్రవీణ్ మృతి హత్యగానే భావిస్తుందని ప్రభుత్వం సమగ్రంగా ,నిష్పక్షపాతకంగా దర్యాప్తు చేసి ప్రవీణ్ మృతికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని ఆయన కోరారు

# పోక్సో కేసులో నిందితుడికి 20సం.ల కఠిన కారాగారం, జరిమానా

## విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్

**విజయనగరం క్రైమ్, మార్చి 28, మేజర్ న్యూస్:**



విజయనగరం మహిళా పోలీసు స్టేషన్లో 2021 సంవత్సరంలో నమోదైన పోక్సో కేసులో నిందితుడు విజయనగరం పట్టణం గోకపేటకు చెందిన కంది సన్యాసిరావు అలియాస్ సిద్ధు (19)కు పోక్సో ప్రత్యేక న్యాయమూర్తి కే.నాగమణి 20సం.ల కఠిన కారాగార శిక్ష మరియు రూ.10,500/-లు జరిమానా విధిస్తూ మార్చి 28న తీర్పు వెల్లడించినట్లుగా విజయనగరం జిల్లా ఎస్పీ శ్రీ వకుల్ జిందల్, మార్చి 28న తెలిపారు.వివరాల్లోకి వెళ్ళితే.. విజయనగరం పట్టణానికి చెందిన 16 సంవత్సరాల బాలికతో విజయనగరం పట్టణం గోకపేటకి చెందిన నిందితుడు కంది సన్యాసిరావు అలియాస్ సిద్దు (19) అనే వ్యక్తి ఫేస్బుక్ లో పరిచయం ఏర్పరుచుకొని, ఆమెను పెళ్ళి చేసుకుంటానని నమ్మించి, తరచూ తన ఇంటికి తీసుకువెళ్ళి బాలికపై అత్యాచారంకుపాల్పడినట్లు, గర్భవతిని చేసి, పెండ్లికి నిరాకరించి మోసం చేసినట్లుగా విజయనగరం మహిళా పోలీసు స్టేషనులో ఫిర్యాదు చేయగా, అప్పటి ఎస్ఐ బి.స్వర్ణలత పోక్సో చట్టం క్రింద కేసు నమోదు చేశారు. ఈ కేసును అప్పటి దిశా మహిళా పిఎస్ డిఎస్పీ టి.త్రినాథ్ దర్యాప్తు చేసి, నిందితుడిని అరెస్టు చేసి, కోర్టులో అభియోగ పత్రం దాఖలు చేసారన్నారు.ఈ కేసులో ప్రాసిక్యూషను పూర్తి అయ్యే విధంగా మహిళా పిఎస్ సిఐ ఇ.నర్సింహమూర్తి చర్యలు చేపట్టగా, నిందితుడు కంది సన్యాసిరావు అలియాస్ సిద్ధు (19) మైనరు బాలికపై అత్యాచారంకు పాల్పడి, గర్భవతిని చేసినట్లుగా నేరం రుజువు కావడంతో విజయనగరం స్పెషల్ జడ్జి ఫర్ పోక్సో కోర్టు కె. నాగమణి నిందితుడికి 20సం.లు కఠిన కారాగారం మరియు రూ.10,500/-ల జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించారని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు. ఈ కేసులో బాధితురాలికి రూ.2లక్షల నష్ట పరిహారంను మంజూరు చేయాలని అధికారులను ఆదేశిస్తూ పోక్సో కోర్టు న్యాయమూర్తి తీర్పు వెల్లడించారన్నారు. ఈ కేసులో నేరం నిరూపణ అయ్యే విధంగా పోలీసువారి తరుపున ఫోక్సో కోర్టు ఇన్చార్జ్ పబ్లిక్ ప్రాసిక్యూటరు మెట్టా ఖజానారావు వాదనలు వినిపించగా,మహిళా పోలీసు స్టేషన్ ఇన్స్పెక్టర్ ఇ.నర్సింహమూర్తి పర్యవేక్షణలో కోర్టు కానిస్టేబుల్ జి.ఎస్.నాయుడు, సి.ఎం.ఎస్. హెడ్ కానిస్టేబులు సిహెచ్.రామకృష్ణ సాక్షులను కోర్టులో హాజరుపర్చారన్నారు. ఈ కేసులో నిందితుడికి శిక్ష పడే విధంగా పోలీసువారి తరుపున వాదనలు వినిపించి పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఖజానారావు, ఇతర అధికారులను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, అభినందించారు.

## 6, 7, 8 తరగతులను మా గ్రామంలోనే కొనసాగించాలి:

### -యూటీఎఫ్ నాయకులు విజయగౌరి



**బొబ్బిలిరూరల్, మార్చి 28: మేజర్ న్యూస్:**

రాష్ట్ర యుటిఎఫ్ నాయకులు విజయ్ గౌరీ ఆధ్వర్యంలో శుక్రవారం కారాడ గ్రామాన్ని సందర్శించడం జరిగింది. గ్రామంలో పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు తల్లిదండ్రులను కలవడం జరిగింది 6, 7,8 తరగతి లను అలజంగి ఉన్నత పాఠశాలకు ట్యాగ్ చేయడం జరిగింది. దాని పట్ల తల్లిదండ్రులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ మా గ్రామంలో ఉండే 6, 7, 8 తరగతి లను మా గ్రామంలోనే కొనసాగించాలని ఎట్టి పరిస్థితుల్లోనూ మా పిల్లలను వేరే గ్రామానికి పంపించమని తెలియజేయడం జరిగింది. ప్రాథమికోన్నత పాఠశాల లో విద్యార్థులు 56 మంది ఉన్నారని అవసరమైతే మా పాఠశాలను ఉన్నత పాఠశాల గా అప్డేట్ చేయాలని తల్లిదండ్రులు కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూటీఎం జిల్లా సహాధ్యక్షులు ప్రసన్నకుమార్ బొబ్బిలి మండల ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు వెంకట్రావు కృష్ణదాసు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు చలివేంద్రాలు ఏర్పాటు తహసీల్దార్



**లక్కవరపుకోట మార్చి 28, మేజర్ న్యూస్ :**

మండలము లోని అన్ని సచివాలయాలలో వేసవి తీవ్రత దృష్ట్యా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు చలివేంద్రాలు ప్రజల కోసం ఏర్పాటు చేశామని ఎల్ కోట మండల తహసీల్దార్ ప్రసాద్ రావు తెలిపారు రాను రాను ఎండ వేడిమి పెరిగి పోతుంది అని కనుక ఎండ వేడి వలన వడగాల్పులు పెరిగి వడ దెబ్బకు గురి అయ్యే ప్రమాదం ఉందని కనుక ప్రజలు ఎంతో పని ఉంటేగాని ఎండలో తిరగ వద్దన్నారు మంచి నీటిని వృధా చేయవద్దన్నారు చలివేంద్రాలు ని ఆయా రెవిన్యూ అధికారులు రోజు పర్యవేక్షించి తాగునీటిని ప్రజలకు అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకుంటామన్నారు

## కొత్తవలస మార్కెట్ కమిటీ చైర్మెన్‌గా చొక్కాకుల మల్లునాయుడు

**లక్కవరపుకోట, మార్చి 28, మేజర్ న్యూస్ :**



మండలములోని గనివాడ గ్రామానికి చెందిన చొక్కాకుల మల్లునాయుడిని రాష్ట్ర ప్రభుత్వము శుక్రవారం విడుదల చేసిన నామినేటెడ్ పదవుల జాబితాలో కొత్తవలస మార్కెట్ కమిటీ మార్కెట్ కమిటీ చైర్మెన్ గా ప్రకటించడం పై గని వాడ గ్రామస్థులు మండల టీడీపీ నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు .మల్లు నాయుడు టీడీపీ పార్టీ మండల అధ్యక్షుడిగా దశాబ్ద కాలంగా పనిచేసారు ప్రస్తుతం ఆయనే ఎల్ కోట మండల టీడీపీ పార్టీ అధ్యక్షునిగా కొనసాగుతున్నారు టీడీపీ పార్టీ కి ఎమ్మెల్యే కోళ్ల కుటుంబానికి ఎంతో విధేయతగా ఉంటూ పార్టీ ఓడినా గెలిచినా కోళ్ల లలిత కుమారి కుటుంబాన్ని వీడలేదు అందరితో స్నేహపూర్వకంగా ఉంటూ మంచి వ్యక్తిగా పేరు సంపాదించారు పార్టీ కోసం ఆయన చేసిన సేవలను గుర్తించి నేడు మార్కెట్ కమిటీ చైర్మెన్ పదవి ఇవ్వడం మంచి నిర్ణయంగా పార్టీ శ్రేణులు అభిప్రాయ పడుతున్నాయి ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి ప్రయత్నం మేరకు మల్లునాయుడికి ఈ పదవి వచ్చిందని వారిని నమ్మిన నాయకులకు మేలు చేసేందుకు ఎమ్మెల్యే ప్రయత్నిస్తారని పార్టీ నాయకులు ఈ సందర్భంగా అభిప్రాయ పడుతున్నారు

## పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతికి సంతాపం తెలియచేసిన విజయనగరం జిల్లా క్రైస్తవ సంఘాలు



**విజయనగరం టౌన్, మార్చి 28, మేజర్‌న్యూస్**

రాజమండ్రి లో అకాల మరణమునకు గురైన పాస్టర్ ప్రవీణ్ పగడాల మరణము క్రైస్తవ సమాజంనకు తీరని లోటనీ, ఆయన అనేక పేదలను, అనాధులను పోసించే గొప్ప వ్యక్తి అని విజయనగరం జిల్లా క్రిస్టియన్ ఫెడరేషన్ అధ్యక్షులు రెవ.బి.ఎం. రాజు తెలియ చేశారు. స్థానిక కంటోన్మెంట్ లో జిల్లా కలక్టరేట్ ఎదుట జరిగిన పాస్టర్ ప్రవీణ్ పగడాల మరణం విషయమై పలు జిల్లా క్రైస్తవ సంఘాలు సంయుక్తముగా నిర్వహించిన కార్యక్రమం లో పాస్టర్ ప్రవీణ్ పగడాల కుటుంబం నకు సంతాపం తెలియ చేసి వారి మరణం విషయమై నిరసన తెలియచేసారు. విజయనగరం జిల్లా క్రిస్టియన్ మైనారిటీ సెల్ అధ్యక్షులు రెవ.ఎస్. మధు మాట్లాడుతూ క్రైస్తవ సమాజములో ఎంతో పేరొందిన నాయకుడు పాస్టర్ ప్రవీణ్ పగడాల మరణం పలు అనుమానాలకు దారి తీస్తున్నాయని తీవ్రముగా కండించారు. ప్రవీణ్ మరణం విషయం లో ప్రభుత్వం జోక్యం చేసుకొని క్రైస్తవ సమాజంను కాపాడాలని ఫెడరేషన్ వింగ్ ప్రెసిడెంట్ పట్నానా పైడిరాజు కోరారు. కార్యక్రమంలో పాల్గొనిన ఆల్ ఇండియా క్రిస్టియన్ కౌన్సిల్ జిల్లా అధ్యక్షులు డా.పి. ప్రేమానందం మాట్లాడుతూ పాస్టర్ ప్రవీణ్ మరణం ప్రమాదం కాదని అది కేవలం హత్య అని క్రైస్తవులందరికి పలు అనుమానలు వున్నాయి.ప్రవీణ్ మరణమునకు సంబంధించి పాస్టర్ ని హత్య చేశారామో అని క్రైస్తవులకు ఉన్న అనుమానమును నివృత్తి చేసి ఒక వేల హత్య అయితే విచారణ జరిపించి హంతకులను గుర్తించి వారిని వెంటనే శిక్షించి ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు గారు జోక్యం చేసుకొని క్రైస్తవ సమాజానికి రక్షణ కల్పించాలని, రాష్ట్రం లో మత స్వేచ్చను కాపాడాలని కోరారు. రెవ. ఎం. ఐజాక్ మాట్లాడుతు ప్రవీణ్ మరణమునకు పలు అనుమానలు వున్నాయని ఖండిస్తూ, ప్రవీణ్ గారి కుటుంబంనకు సంతాపమును తెలియ చేశారు. కార్యక్రమంలో విజయనగరం జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ ప్రెసిడెంట్ రెవ.ఎం. పాల్సన్, రెవ.కె.వివేక్, ఎల్.పి.ప్రెసిడెంట్ వి. సత్యరాజు, సెక్రటరీ, రెవ.ఎల్.మధుశుదన్, పి.పి.ఎఫ్ ప్రెసిడెంట్ రెవ. డి.ఎలీషా, టి.పి.ఎఫ్.ప్రెసిడెంట్ రెవ మధు మనోహర్,రెవ.పి. యబ్బోజు రెవ.ఎస్.నికోడేమస్, రెవ ఎ.సునీల్, రెవ. జయప్రకాశ్, పాస్టర్ %ు%. ప్రదీప్, టి.కరుణకుమార్ రెవ. ఎస్. యేహెజ్కియేల్ శామ్యూల్ బాడంగి, ఎల్ భాస్కర్, డి.ఎస్. రాజు, శేఖర్, కొత్తవలస,రెవ.పెంట ఐజాక్ మరియు జిల్లా నలుమూలల నుండి తదితర నాయకులు అన్ని మండలాల నాయకులు ముఖ్య నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## చినపూతికవలసలో పేకాట శిభిరంపై దాడి

### -ఆరుగురు అరెస్టు కేసు నమోదు: ఎస్సై లోకేష్ కుమార్

**మెరకముడిదాం, మార్చి 28, మేజర్‌న్యూస్**



మెరకముడిదాం మండలం చినపూతికవలస శివారు గ్రామంలో పేకాట ఆడుతు న్నారన్న సమాచారం మేర కు చీపురుపల్లి సిఐ శంకర్రావు ఆధ్వర్యంలో బుధరాయవలస ఎస్సై లోకేష్ కుమార్ మరియు వారి సిబ్బందితో దాడి చేసి ఆరుగురు వ్యక్తులును అరెస్టు చేసి, కేసు నమోదు చేసినట్లు బుదారాయవలస ఎస్సై లోకేష్ కుమార్ తెలియ జేశారు. చినపూతికవలస గ్రామ శివారు లో జీడిమామిడి తోటలో పేకాట ఆడుతున్న ఆరుగురు వ్యక్తులను బుదవారం అరెస్టు చేశారు. అరెస్టు అయిన వారిలో తెర్లాం, మెరకముడిదాం, గరివిడి, గుర్ల మండలాలు కు చెందిన వారున్నారు. వీరిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి 21,600 రూపాయల క్యాష్ మరియు మూడు ఆండ్రాయిడ్ మొబైల్ ఫోన్ లను, రెండు ద్విచక్ర వాహనాలను వారి వద్ద నుంచి స్వాధీన పరుచుకుని కేసు నమోదు చేసినట్లు చెప్పారు.ఎవరైనా పేకాట, జూదం లను నిర్వహించినట్లయితే వారి పైన కఠిన చర్యలు తీసుకోబడతాయని ఎస్సై .లోకేష్ కుమార్ తెలియజేసారు. పేకాట కోడి పందాలు ఇతర జూదం లపై ప్రత్యేక నిఘా ను ఉంచి, డ్రోన్ల ద్వారా కూడా సమాచారాన్ని తెలుసుకొని జూదములను ఆడే వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని తెలియ జేశారు.

# ఎస్ డబ్ల్యు పిసి షెడ్లతో ప్రజలంతా సంపూర్ణ ఆరోగ్యం గా ఉంటారు ఎంపీడీవో ఎస్ రామకృష్ణ



**మార్చి 28, మేజర్ న్యూస్ :**

మండలంలోని కోటిపల్లి గ్రామంలో ఎస్ డబ్ల్యు పిసి షెడ్ లో గత ఎనిమిది రోజులుగా నియోజకవర్గంలోని అన్ని మండలాలకు చెందిననిర్వహిస్తున్నటువంటి శిక్షణ కార్యక్రమాలు చివర రోజు శుక్రవారం తెర్లాం మండలానికి చెందినటువంటి క్లాప్ మీత్రాలకి , షడ్మిత్రాలకి పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ ఇచ్చారు ఈ సందర్భంగా ఎంపీడీవో ఎస్ రామకృష్ణ శిక్షణా కార్యక్రమంలో భాగంగా వారితో మాట్లాడుతూ 8 రోజులు నుండి నేర్చుకున్నటువంటి ప్రతి అంశం కూడా వారి వారి గ్రామపంచాయతీలో ఇంప్లిమెంటేషన్ అయ్యే దిశగా చర్యలు తీసుకోవాలని ఎస్ డబ్ల్యు పి సి షెడ్లుఒక అద్భుతమైన సంపాదన సృష్టించేటటువంటి ఒక యంత్రంగా ఉంటుందని ఇది ఎలాంటి చెడు వాసన ఇచ్చేటటువంటిది కాదని దీనివలన పల్లెలు ఆరోగ్యవంతమవుతాయని పల్లెల్లో నివసించే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న మీ అందరికీ కూడా మరింత మెరుగైన ఆరోగ్య పరిస్థితుల్ని కల్పించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ప్రతి 15 రోజులకి మీ ఆరోగ్యం పై దగ్గర ఉన్న పీహెచ్సీ లేదా సిహెచ్సి సెంటర్లో వైద్య పరీక్షలు నిర్వహించబడతాయని వాటన్నిటికీ మీరు సహకరించాలని కోరారు

# తోటపల్లిలో ఆక్రమణకు గురైన స్థలమును పరిశీలించిన తహసిల్దార్

**-మండల తహసిల్దార్ పి బాల-ఆలయ భూములను సర్వే చేసి అభిప్రాయాలు తీసుకున్న అధికారులు -పాల్గొన్న ట్రస్ట్ కార్యదర్శి డాక్టర్ డొల్లు పారినాయుడు,తదితరులు...-తోటపల్లి ఈవో సూర్యనారాయణకు వినతి పత్రం అందజేత**



**గరుగుబిల్లి,మార్చి 28,మేజర్ న్యూస్:**

తోటపల్లి శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయంకు సంబంధించి కొంతమేర స్థలము ఆక్రమణకు గురైందని జిల్లా కలెక్టర్ కు పలువురు ఫిర్యాదు చేసిన నేపథ్యంలో శుక్ర వారం మండల తహసిల్దార్ పి బాల పరిశీలించారు.తోటపల్లి శ్రీవెంకటే శ్వరస్వామి ఆలయంకు గతంలో పలువురు దాతలు భూమిని విరాళంగా ఇవ్వడం జరిగిందని తెలియజేశారు. అయితే ఇందులో కొంతమేర స్థలము ఆక్రమణకు గురైందని జిల్లా కలెక్టర్ కు తెలియజేశారు. దేవాలయంకు విరాళము ఇచ్చిన 44 సెంట్లు భూమి కి సంబంధించి సబ్ డివిజన్ చేయాలని కోరారు.ఈనేప థ్యంలో మండల సర్వేయర్ గాంధీ దేవాలయ భూములను సర్వే చేశారు.అదేవిధంగా తోటపల్లి ఏపీ గ్రామీణ వికాస్ బ్యాంక్ కు వసతులు కల్పించాలని,మూలన పడేసిన హుండీలను తిరిగి ఏర్పాటు చేయా లని కోరుతూ పలువురు మహిళలు దేవస్థానం కార్య నిర్వహణ అధికారి వి వి సూర్యనారాయణకు వినతి పత్రమును అందజేశారు.ఈకార్యక్ర మంలో టెంపుల్ డెవలప్మెంట్ సేవా ట్రస్ట్ కార్యదర్శి డాక్టర్ డొల్లు పారి నాయుడు, మార్కొండ పకీరు నాయుడు,మార్కొండ వాసుదేవ రావు, అప్పలనాయుడు,తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతీ ఒక్కరు సామజిక బాధ్యత వహించాలి

## -పార్వతీపురం పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ మురళిధర్

**పార్వతీపురం, మార్చి 28, మేజర్ న్యూస్ :**



రోడ్డు ప్రమాదాలు నివారణకు ప్రతి ఒక్కరు సామజిక బాధ్యత వహించాలని పార్వతీపురం పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ మురళీధర్ పిలుపునిచ్చారు. శుక్రవారంతమ వంతు బాధ్యత గా వైభవ్ జ్యులరీ యాజమాన్యం తమ వంతు సహకారం తో నాలుగు ట్రాఫిక్ స్టాఫర్ లను సి ఐ మురలీధర్ కు అందజేశారు.పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి, ,పార్వతీపురం సబ్ డివిజనల్ అధికారి అంకిత సురాన, వారి సూచనల ప్రకారం వైభవ్ జ్యువలరీ యాజమాన్యం రోడ్డుభద్రత చర్యలలో భాగంగా,రోడ్డు ప్రమాదాల నివారణకు సామజిక బాధ్యతగా తమవంతు సహకారంగా 04 ట్రాపిక్ స్టాపర్లను ఈ రోజు పార్వతీపురం పట్టణ పోలీస్ వారికి అందజేశారు.పార్వతీపురం పట్టణ సిఐ మురలీధర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ రోడ్డుభద్రత చర్యలలో భాగంగా,రోడ్డు ప్రమాదాల నివారణకు సామజిక బాధ్యతగా తమవంతు సహకారంగా 04 ట్రాపిక్ స్టాపర్లను అందజేసిన వైభవ్ జ్యువలరీ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు, శాంతి భద్రతల పరిరక్షణకు, బందోబస్తు విధులకు స్టాపర్లు ఎంతగానో దోహద పడతాయన్నారు.వాహనాలు నడిపే ప్రతీఒక్కరు హెల్మెట్ ధరించాలని, రోడ్డు నియమ నిబంధనలను పాటించాలని తెలిపారు. ప్రతీఒక్కరూ రోడ్డు నియమనిబంధనలను సక్రమంగా పాటించి పోలీస్ శాఖకు సహకరించాలన్నారు. రోడ్డు భద్రత నిబంధనలను తూ.చ. తప్పకుండా పాటించే సమయంలో ప్రమాదాలు జరగకుండా నివారించడానికి అవకాశం ఉంటుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పార్వతీపురం ట్రాఫిక్ ఎస్సై పాపారావు, వైభవ్ జ్యువలరీ బ్రాంచ్ మేనేజర్ గిరిబాబు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# గొట్టివలసలో ఉపాధి పనులు పరిశీలించిన ఎంపీడీవో పైడితల్లి

**-మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి పైడితల్లి వెల్లడి -పనులు జరిగే ప్రదేశంలో మంచినీటి సౌకర్యం, టెంట్‌లు ఏర్పాటు చేయాలి-ముందస్తు కొలతలు ఇచ్చి వేతనదారులతో పనులు చేయించాలి-ఉపాధి ఎఫ్ ఏ నల్ల సూర్య నారాయణకు సూచించిన ఎంపీడీవో పైడితల్లి**



**గరుగుభిల్లి, మార్చి28, మేజర్ న్యూస్:**

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనుల్లో పాల్గొంటున్న వేతన దారులకు కనీస వేతనం అందాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి పైడితల్లి అన్నారు.మండల పరిధి లోని గొట్టివలస గ్రామంలో చేపడు తున్న మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను ఉపాధి హామీ పథకం ఏపీవో మండల గౌరీనాథ్ తో కలిసి పరిశీలించారు.ఈసందర్భంగా పనుల్లో పాల్గొంటున్న వేతనదారు లకు సంబంధించిన మస్తర్లను ఎంపీడీవో పైడితల్లి పరిశీలించిన అనంతరం తగు సూచనలు సల హాలు అందజేశారు.అనంతరం ఎంపీ డీవో పైడితల్లి మాట్లాడుతూ పనులు జరుగుతున్న ప్రదేశాలలో ముందుగా సంబంధిత ఉపాధి హామీ పథకం అధికారులు కొలతలు ఇవ్వాలని పేర్కొన్నారు. కనీస వేతనం ప్రతి ఒక్కరికి అందాలని,ఈమేరకు ఉపాధి హామీ పథకం సిబ్బంది వేతనదారులకు అవగాహన కల్పిం చాలని ఆదేశించారు. ప్రస్తుతం ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో పనిచేసే చోట నీడ ఉండే విధం గాను, త్రాగునీటి సౌకర్యం కల్పిం చాలని తెలిపారు. ఈపరిశీలనలో ఉపాధి హామీ పథకం క్షేత్ర సహా యకులు నల్ల సూర్యనారాయణ వున్నారు.

# వివోఏలు,ఎన్యుమరేటర్లకు క్షేత్రస్థాయిలో శిక్షణ కార్యక్రమం

**-జీవనోపాదుల ప్రణాళికల తయారీపై శిక్షణ ఇచ్చిన సి సి తిరుపతిరావు -మహిళా సంఘాల ఆర్థికాభివృద్ధికి ప్రణాళికలు తయారీ -వెలుగు ఏపీఎం అప్పలనాయుడు వెల్లడి**



**గరుగుబిల్లి,మార్చి28, మేజర్ న్యూస్:**

మండల పరిధిలోని ఆయా గ్రామపంచాయతీల వివోఏలు మరియు ఎన్యుమరేటర్ లు, స్వయం సహాయక సంఘాలకు వార్షిక అప్పులు, జీవనోపాదుల ప్రణాళికల తయారీపై శుక్రవారం క్షేత్రస్థాయిలో శిక్షణ కార్యక్రమంను నిర్వహించారు.జీవనోపాదుల కార్యక్రమంలో భాగముగా మహిళా సంఘాలు మరింత ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం గ్రామపంచాయతీ పరిధి లోని వివోఏలు, ఎన్యూమరేటర్లకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమమును నిర్వహిస్తున్నారు.ఈనేపథ్యంలో మండల వెలుగు ఏపిఎం పెదిరెడ్ల అప్పలనాయుడు,గరుగుబిల్లి క్లస్టర్ కోఆర్డినేటర్ చందాన తిరుపతి రావులు వివోఏలు మరియు, ఎన్యూమరేటర్ లు క్షేత్రస్థాయిలో ప్రత్యేకంగా రూపొందించిన యాప్ లో నమోదు ఎలా చేయాలన్న అంశంపై అవగాహన కల్పించారు. శిక్షణ కార్యక్రమం రెండురోజులు పాటు ఉంటుందని సి సి తిరుపతి రావు వెల్లడించారు.

## విద్యుత్ బారాలపై పెద్ద ఎత్తున పోరాటానికి ప్రజలంతా సిద్ధపడాలి.

### నిరసన కార్యక్రమంలో రాష్ట్ర సిపిఎం కార్యదర్శి వర్గ సభ్యులు సుబ్బారావమ్మ వెల్లడి



**గుమ్మలక్ష్మీపురం, మార్చి 28, (మేజర్ న్యూస్).**

రాష్ట్రవ్యాప్తంగా శుక్రవారం కూటమి ప్రభుత్వం పేదలపై వేస్తున్న విద్యుత్ బారాలను నిరసిస్తూ సిపిఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు నిర్వహించాలని ప్రజలకు పిలుపునిచ్చామని, అందులో భాగంగా రాష్ట్రంలో అన్ని ప్రాంతాల్లో నిరసన కార్యక్రమాలు జరుగుతున్నాయని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కే.సుబ్బరావమ్మ తెలిపారు. నిరసన కార్యక్రమాల్లో భాగంగా గుమ్మలక్ష్మీపురం మండలం, కన్నయ్యగూడ గ్రామంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ప్రజలపై భారాలు ఏమి వేయమని చెప్పి ప్రజలను నమ్మించి నేడు అధికారం వచ్చాక బాదుడే బాదుడుగా అన్ని రకాల నిత్యావసర సరుకులు ధరలు పెంచివేసే విధంగా నిర్ణయాలు చేసిందని విమర్శించారు. ట్రూ ఆఫ్ చార్జీల పేరుతో వాడిన యూనిట్లకు కూడా కరెంటును కట్టించుకుంటున్నటువంటి పరిస్థితి రాష్ట్రంలో ఉందని, సకీతో చేసిన ఒప్పందాలను రద్దు చేయాలని, అదాని లాభాల కోసం వెంపర్లాడకుండా రాష్ట్రంలో ప్రభుత్వమే విద్యుత్ ఉత్పత్తి చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో వైసిపి కుటమి అదానికి మేలు చేసేలా విద్యుత్ ఒప్పందాలు చేసుకుంటున్నారని, వాటిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు మండంగి రమణ మాట్లాడుతూ, గిరిజన ప్రజల ఓట్లతో గెలిచి నేడు గిరిజనులకి నష్టం చేసే విధానాల్లో భాగంగానే విద్యుత్ వారాలు వేయాలని చూస్తున్నారని, గిరిజన ప్రజలంతా వీటికి వ్యతిరేకంగా పోరాటాలలో పాల్గొవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎన్ వై నాయుడు, స్థానిక నాయకులు తోయక సోమశేఖర్, మురళీ, తోయక శంకర్రావు, కామేశ్వరి, మంగయి తదితరులు పాల్గొన్నారు.

## కురుపాం ఏఎంసీ చైర్మన్ కద్రక కలావతి



**గుమ్మలక్ష్మీపురం, మార్చి 28, (మేజర్ న్యూస్).**

కురుపాం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా కద్రక కళావతిని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నియమించారు .గుమ్మలక్ష్మీపురం మండలం, లక్కగూడ గ్రామానికి చెందిన కళావతి రెండుసార్లు సర్పంచ్ గా , ఒకసారి ఎంపిటిసిగా బాధ్యతలు చేపట్టారు. ప్రస్తుతం టిడిపి అరకు పార్లమెంట్ మహిళా కార్యనిర్వాహక కార్యదర్శి ఉన్నారు. ఏఎంసి పదవి రావడం పట్ల సీఎం చంద్రబాబుకు,ఎమ్మెల్యే జగదీశ్వరికి అభినందనలు తెలిపారు. కళావతి ఏఎంసి చైర్మన్ ఎంపిక కావడం పట్ల గ్రామస్తులు, టిడిపి నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## మహిళా సంఘాల సభ్యులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నదే ప్రభుత్వ లక్ష్యం

**-జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ సుధారాణి -వివోఏలు,ఎన్యుమరేటర్లకు శిక్షణ కార్యక్రమం -జీవనోపాధి ద్వారా సుస్థిరమైన ఆర్థిక తోడ్పాటుకు రుణాలు మంజూరు -ఏపిఎం అప్పలనాయుడు, సి సి లు తిరుపతిరావు,తదితరులు**



**గరుగుబిల్లి, మార్చి 28, మేజర్‌న్యూస్**

మహిళా సంఘాల సభ్యులు మరింత ఆర్థికంగా అభివృద్ధి చెందా లన్నదే ప్రభుత్వ లక్ష్యమని ఈమేరకు సుస్థిరమైన ఆర్థిక తోడ్పాటు నిమి త్తం జీవనోపాదుల కార్యక్రమమును అమలు చేయడం జరుగుతుందని పార్వతీపురం మన్యం జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ సుధారాణి అన్నారు. మండల పరిధి లోని ఆయా గ్రామ పంచాయతీల వివోఏలు మరియు,ఎన్యూమ రేటర్లకు స్వయం సహాయక సంఘా లకు వార్షిక అప్పులు, జీవనోపాదుల ప్రణాళికలు తయారీపై శు క్రవారం మండల స్థాయి శిక్షణ కార్యక్రమ మును నిర్వహించారు. ఈశిక్షణ కార్యక్రమంకు ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ సుధారాణి మాట్లాడారు. గ్రామాల్లోని ప్రతి 10 మహిళా సంఘాలకు ఒక సి ఆర్ టి ని ఎంపిక చేయడం జరుగుతుంద న్నారు. సి ఆర్ టిల ద్వారా జీవనో పాదుల కార్యక్రమమును అమలు చేయడం జరుగుతుందన్నారు. సంఘాల సభ్యుల అభివృద్ధికి సంబంధించిన అవసరాలను గుర్తించనున్నారని పిడి సుధారాణి వెల్లడించారు. ఈకార్యక్రమంలో మండల వెలుగు ఏపీఎం పెదిరెడ్ల అప్పలనాయుడు,సి సి లు చందాన తిరుపతిరావు,బొంగు రామినాయు డు, వి లక్ష్మణరావు, టి చంద్ర మోహన్ , మరియదాసు, వివోఏలు వావిలపల్లి స్వాతి, ఇజ్జురోతు గౌరీ, గొట్టాపు జ్యోతి, బొబ్బిలి జ్యోతి,పిల్లి విజయ,తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ట్ అండ్ పెయింటింగ్‌లో గెలుపొందిన విద్యార్థులకు ప్రశంస

**జిల్లా కలెక్టర్, ఐటిడిఏ పీవోల చేతుల మీదుగా బహుమతి ప్రధానం**

**గుమ్మలక్ష్మీపురం, మార్చి 28, (మేజర్ న్యూస్)**



జన్ జాతీయ గౌరవ దివాస్ స్టేట్ లెవెల్ ట్రైబల్ పెయింటింగ్ అండ్ ఆర్ట్ కాంపిటీషన్లో ప్రథమ బహుమతి పొందిన విద్యార్థులను పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్, ఐడియా ప్రాజెక్ట్ అధికారి ఆసుతోష్ శ్రీవాత్సవ లు శుక్రవారం అభినందించారు. ఐటీడీఏ డ్రాయింగ్ అండ్ ఆర్ట్స్ లైజన్ ఆఫీసర్ రుగడ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పలు పాఠశాలలకు చెందిన గిరిజన విద్యార్థులు రాష్ట్రస్థాయిలో పాల్గొన్న మేరకు ఈ బహుమతులు వచ్చాయని అన్నారు.ప్రతి సంవత్సరం జరుగుతున్న గిరిజన ట్రైబల్ స్టేట్ లెవెల్ పెయింటింగ్ ఆర్ట్స్ పోటీల్లో, కోఆర్డినేటర్ అండ్ లైజన్ ఆఫీసర్ గా ఉండి వారికి మెలుకువలు నేర్పి మూడు దఫాలు కూడా (మూడు సంవత్సరలు) ప్రథమ బహుమతులు తెప్పించిన ఘనత డ్రాయింగ్ టీచర్ రుగడ శ్రీనివాసరావు ను కూడా కలెక్టర్ ఫీవోలు అభినందించారు.ఈ మేరకు రాష్ట్రస్థాయి పోటీల్లో గెలుపొందిన విద్యార్థులను ఐటిఐ చెందిన అపోలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు సిబ్బంది అభినందనలు తెలిపారు.

# వ్యక్తిగత రక్షణ కీలకం

**పార్వతిపురం రూరల్ మార్చి 28 ( మేజర్ న్యూస్):**



విద్యార్థి దశలోనే వ్యక్తిగత రక్షణ ఎంతో కీలకమని మహిళలపై జరుగుతున్న దాడులు నేరాలు-ఘోరాలు అరికట్టేందుకు కొన్ని రకాల వ్యక్తిగత పరిరక్షణపై విద్యార్థులకు అవగాహన ఉండాలని శిక్షణ ఎస్ఐలు అన్నారు. మండలంలోని ఎమ్మానగరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎస్పి మాధవరెడ్డి ఆదేశాల మేరకు విద్యార్థులకు వ్యక్తిగత రక్షణపై శు క్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. మహిళలపై హఠాత్తుగా దాడులు జరిగినప్పుడు వాటిని ఎలా ఎదుర్కోవాలి ప్రత్యర్థిని ఎలా నేలమట్టం చేయాలి ఏ విధంగా వారిపై దాడి చేస్తే వాళ్ళు వెనకడుగు వేస్తారు అన్నదానిపై కళ్లకు కట్టినట్టు చూపించారు. విద్యార్థులతో ఎలా ప్రత్యర్థులను ఎదుర్కోవాలను దానిపై కొన్ని రకాల నమూనాలు చూపించారు ఈ కార్యక్రమంలో రూరల్ ఎస్సై సంతోషి కుమార్ తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

## ఏకగ్రీవమైన పార్వతీపురం బార్ అసోసియేషన్ ఎన్నికలు

**-అధ్యక్ష కార్యదర్శులుగా నల్ల శ్రీనివాసరావు, నీలం రాజేశ్వరరావు**



**గుమ్మలక్ష్మీపురం, మార్చి 28 (మేజర్ న్యూస్).**

పార్వతీపురం బార్ అసోసియేషన్ ఎన్నికలు ఏకగ్రీవంగా ముగిసాయి. గత ఏడాది బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఉన్న నల్ల శ్రీనివాసరావు మరలా పార్వతిపురం బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఏకగ్రీవం అయ్యారు. అలాగే ప్రధాన కార్యదర్శిగా నీలం రాజేశ్వరరావు, ఉపాధ్యక్షులుగా ఎస్. కృష్ణ, కార్యదర్శిగా ఎం వి రాఘవేంద్ర, ట్రెజరర్ గా ఎంబి రమణలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు ఎన్నికల అధికారి బి. సత్యనారాయణ ధ్రువీకరించారు. పార్వతీపురం బార్ అసోసియేషన్ కు ఏకగ్రీవంగా ఎన్నికైన అధ్యక్ష ప్రధాన కార్యదర్శులతో సహా ఎంపికైన వారందరికీ పార్వతీపురం బార్ అసోసియేషన్ సభ్యులు అభినందనలు తెలిపారు.

## ఉపాధి సిబ్బంది పై పీడీ రామచంద్ర రావు ఆగ్రహం

**పాచిపెంట, మార్చి 28, మేజర్ న్యూస్:**



ప్రజా వేదిక కార్యక్రమంలో ఉపాధి హామీ పథకం సిబ్బందిపై సంబంధిత డుమా ప్రాజెక్ట్ డైరెక్టర్ రామ చంద్రరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం నాడు స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో సోషల్ ఆడిట్ కార్యక్రమం నిర్వహించారు. మండలంలో గల 29 పంచాయతీల్లో ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్లు మస్టర్లు నిర్వహణలో తప్పులు తడకలు కనపడటంతో ఆగ్రహం వ్యక్తం చేశారు.ఏళ్ల తరబడి మీరు ఉద్యోగాలు నిర్వహిస్తున్నప్పటికీ మీలో ఉద్యోగ నిర్వహణ బాధ్యతలు సక్రంగా నిర్వహించడం లేదని మండిపడ్డారు. కంప్యూటర్ ఆపరేటర్లు మస్టర్లు పరిశీలించకుండా పేమెంట్లు చేయడంపై ఆయన తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఇకపై మారకపోతే కఠిన చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. ప్రజా వేదికపై జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కొర్రజన్ని సింహాచలం, ఎంపీడీవో బీజే పాత్రో, సోషల్ ఆడిట్ జిల్లా సిబ్బంది, పలువురు నాయకులు ప్రజాప్రతినిధులు సర్పంచులు గిరిజన ప్రజలు హాజరయ్యారు

## పాంచాలిలో 600 లీటర్ల ద్రవ జీవామృతం తయారీ ఏవో కొల్లి తిరుపతిరావు



**పాచిపెంట, మార్చి 28, మేజర్‌న్యూస్**

ద్రవ జీవామృతం ద్వారా పంటకు కావలసిన అన్ని రకాల పోషకాలు అందించవచ్చని ముఖ్యంగా భూమిలో అందని స్థితిలో ఉన్న పోషకాలను మొక్క తీసుకునే స్థితిలోకి మార్చడానికి నేలలో ఉన్న జీవ వైవిధ్యం ఎంత అవసరమని ఈ జీవ వైవిధ్యం చురుకుగా పనిచేసే పోషకాలను మొక్కకు అందించటానికి ద్రవ జీవామృతం ఎంతగానో ఉపయోగపడుతుందని వ్యవసాయ అధికారి కే తిరుపతిరావు అన్నారు. రైతు ఎస్ నారాయణరావు తన ఆయిల్ పామ్ పంటకు ప్రకృతి సేద్య ఎల్ వన్ తిరుపతి నాయుడు ఆధ్వర్యంలో 600 లీటర్ల ద్రవ జీవామృతాన్ని తయారు చేశారు. అంతేకాకుండా 100 కేజీల ఘన జీవామృతాన్ని మంచి ఎరువు తయారు చేసుకోవడానికి సహజ నాయుడు కంపోస్ట్ పిట్ ను కూడా తయారు చేసుకున్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ రైతులందరూ వేసవి కాలం అంతా సహజ ఎరువుల తయారీ పై దృష్టి సారిస్తే రసాయన ఎరువులు పై ఖర్చు గణనీయంగా తగ్గించుకోవచ్చని అన్నారు. అంతేకాకుండా ప్రభుత్వానికి ఎరువుల పై సబ్సిడీ భారాన్ని కూడా తగ్గించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు ఈదిబిల్లి శ్రీను మరియు రైతులు పాల్గొన్నారు

## గ్రామాల్లో మహిళా పోలీసులు అప్రమత్తంగా ఉండాలి



**రామభద్రపురం, మార్చి 28, మేజర్‌న్యూస్**

శాంతి భద్రతల పరిరక్షణలో మహిళా పోలీసులు కీలకంగా వ్యవహరింలని ఎస్ఐ వెలమల ప్రసాద్ సూచించారు. స్థానిక పోలీసు స్టేషన్లో శ క్రవారం మహిళా పోలీసులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో చోరీలు జరగకుండా ఉండేందుకు గ్రామస్థులకు అవగాహన కల్పించాలని. తెలిపారు. అలాగే మహిళలపై దాడులు, లైంగిక వేధింపులు నిరోధించడానికి చర్యలు తీసుకోవాలన్నారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలు వినియోగంపై కూడా అవగాహన కల్పిం చాలన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామాల మహిళా పోలీసులు పాల్గొన్నారు.

## ముగిసిన కుసి కార్పోరేషన్ ఇంటర్వ్యూలు

**రామభద్రపురం, మార్చి 28, మేజర్‌న్యూస్**



మండల కేంద్రంలో శు క్రవారం బీసీ కా ర్పో రే ష న్ ఇం ట ర్వ్యూ లు నిర్వహించారు. 71 యూనిట్లకు గామా 455 మంది దరఖాస్తు చేయగా 449 మంది హాజరయ్యారు. వీరిని స్టేట్ బ్యాంకు మేనేజర్ హరేంద్ర, యూనియన్ బ్యాంకు మేనేజర్ స్వరాజ్, భూసాయవలని యనియన్ బ్యాంకు మేనేజర్ వాసులు దరఖాస్తులు తీసుకున్నారు.. ఈ ఇంటర్వ్యూలు జెడ్పీటీసీ అప్పికొండ సరస్వతమ్మ, మండల పరిషత్ ఏవో సన్యాసిరావు, జూనియర్ అసిస్టెంట్ చిట్టూరు శ్రీనివాసరావులు పాల్గొన్నారు.

# ట్రాక్టర్ క్రింద పడి డ్రైవర్ పోలరాజు మృతి

## దర్యాప్తు చేస్తున్న సీఐ సతీష్ కుమార్



**బొబ్బిలిరూరల్, మార్చి 28 మేజర్ న్యూస్**

బొబ్బిలి పోలీస్ స్టేషన్ పరిధిలోని బొబ్బిలి మండలం చిత్రకోట బొడ్డ వలస ఈ నెల 28 వ తేదీ తేదీ శుక్రవారం ఉదయం 10:00 గంటలు సమయం లో పెద్దిరెడ్డి పోలరాజు సన్నాఫ్ లేట్ సూర్యనారాయణ, వయసు 56 ట్రాక్టర్ ప్రమాదం లో మృతి చెందారు. ఈ ప్రమాదం పై సిఐ కె సతీష్ కుమార్ మాట్లాడుతూ ట్రాక్టర్ డ్రైవరు బొబ్బిలి మండలం చిత్రకోట బొడ్డవలస పంచాయతీ గ్రామంలో ఉన్న కొండ గొర్రె నీలమ్మ మెట్టు భూమిలో ఉన్న టేకు మొక్కలకు నీళ్ల ట్యాంకుతో ఉన్న ట్రాక్టర్ %ూా 39 దీ% 1561 నెంబర్ గల దానితో నీరు పోస్తుండగా పొలంలో ఎత్తు పల్లాలు ఉండటం వలన ఎత్తు నుండి దిగువునకు వెళ్లే క్రమంలో ట్రాక్టర్ అదుపుతప్పి ప్రమాదవశాత్తు తిరగబడిపోవడం వల్ల ట్రాక్టర్ ఇంజన్ కింద పెద్దిరెడ్డి పోలిరాజు ఉండి పోవడం వలన తల నుజ్జు నుజ్జు అయి మృతి చెందాడు. పిర్యాది పెద్దిరెడ్డి సూర్యనారాయణ సన్నాఫ్ లేట్ పోలిరాజు వయసు 28 సంవత్సరములు, కాశీ పేట గ్రామము సీతానగరం మండలం మన్యం జిల్లా అను అతను చనిపోయిన ఆ సామి యొక్క కుమారుడు ఇచ్చిన ఫిర్యాదు పై బొబ్బిలి సిఐ కె. సతీష్ కుమార్ , ఆదేశాలపై ట్రాఫిక్ ఎస్ఐ వి. జ్ఞాన ప్రసాద్ కేసు నమోదు చేసి సాక్షులను విచారించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తము బొబ్బిలి సిహెచ్సికి తరలించి మృత దేహం ను పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించడం అయినది. తదుపరి కేసును పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## ఇందిరమ్మ కాలనీలో వివాదం లో ఉన్న అసైన్డ్ భూములను పరిశీలించిన మాజీ ఎంపీ హర్షకుమార్

**బొబ్బిలి, మార్చి 28: మేజర్ న్యూస్:**



ఇందిరమ్మ కాలనీ దగ్గరలో 9 ఎకరాల అసైన్డ్ ల్యాండ్ కు సంబంధించి, స్థానిక ఎమ్మెల్యే కు,9 మంది లబ్ధిదారులకు మధ్య నడుస్తున్న వివాదం నేపథ్యంలో శుక్రవారం మాజీ ఎంపీ హర్షకుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లబ్ధిదారులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కాంగ్రెస్ పార్టీ మాజీ ఎంపీ హర్ష కుమార్( రాజమండ్రి), బొబ్బిలి విచ్చేసి ఆ స్థలాలను లబ్ధిదారులతో కలిసి పరిశీలించడం జరిగింది. 1991 వ సంవత్సరంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన భూములను,2025 లో స్వాధీనం చేసుకోవడం దారుణం అని అన్నారు. పేదల భూములు పేదలకు ఇచ్చేయాలని డిమాండ్ చేశారు. వారి కోసం న్యాయ పోరాటం చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ మువ్వల శ్రీనివాసరావు,సిపిఐ పార్టీ నాయకుల ఒమ్మి రమణ, సంబంధించిన లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ కార్పొరేషన్ రుణాల ఇంటర్వ్యూలకు 352 మంది హాజరు



**నెల్లిమర్ల, మార్చి 28, మేజర్ న్యూస్:**

మండలంలో బీసీ కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు మొదటి దశ ఇంటర్వ్యూలు శుక్రవారం ప్రశాంతంగా నిర్వహించారు. ఎంపీడీఓ రామకృష్ణ రాజు ఆధ్వర్యంలో 18 పంచాయతీలకు మొదటిరోజు ఇంటర్వ్యూలు జరిపారు. అభ్యర్థుల ధ్రువపత్రాలు పరిశీలించారు. 409 మంది అభ్యర్థులకు గాను 352 మంది హాజరయ్యారు. వచ్చే నెల 2న మిగిలిన అభ్యర్థులకు నిర్వహిస్తామని ఎంపీడీఓ తెలిపారు. మండల పరిషత్ ఏఓ సుదర్శనం, బీసీ కార్పొరేషన్ ప్రతినిధులు, బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

## ముగిసిన బీసీ కార్పొరేషన్ ఇంటర్వ్యూలు



**రామభద్రపురం మేజర్ న్యూస్**

మండల కేంద్రంలో శుక్రవారం బీసీ కార్పోరేషన్ ఇంటర్వ్యూలు నిర్వహించారు. 71 యూనిట్లకు గామా 455 మంది దరఖాస్తు చేయగా 449 మంది హాజరయ్యారు. వీరిని స్టేట్ బ్యాంకు మేనేజర్ హరేంద్ర, యూనియన్ బ్యాంకు మేనేజర్ స్వరాజ్, భూసాయవలని యనియన్ బ్యాంకు మేనేజర్ వాసులు దరఖాస్తులు తీసుకున్నారు.. ఈ ఇంటర్వ్యూలు జెడ్పీటీసీ అప్పికొండ సరస్వతమ్మ, మండల పరిషత్ ఏవో సన్యాసిరావు, జూనియర్ అసిస్టెంట్ చిట్టూరు శ్రీనివాసరావులు పాల్గొన్నారు.

## ఏసీబీ వలలో చిక్కిన ఆర్ ఐ కన్న బాబు

**నక్కపల్లి మార్చి 28 మేజర్ న్యూస్**



మండలంలో ఏసీబీ అధికారులు ఆకస్మికంగా మండల తాసిల్దార్ కార్యాలయంలో ఏసీబీ డి.ఎస్.పి రమ్య నేతృత్వంలో సోదాలు నిర్వహించారు. ఈ సోదాల్లో స్థానిక తహసిల్దార్ కార్యాలయాల్లో పనిచేస్తున్న ఆర్ ఐ ఎం కన్నబాబు 12 వేల రూపాయలు లంచం తీసుకుంటూ పట్టుపడ్డారు. ఈ సందర్భంగా డిఎస్పి రమ్య స్థానిక విలేకరులతో మాట్లాడుతూ చినదొడ్డిగళ్ళు గ్రామానికి చెందిన ఒక రైతు తన పొలానికి సంబంధించి బోరు పర్మిషన్ నిమిత్తం దరఖాస్తు చేసుకోగా ఆ పని నిమిత్తం ఆర్ ఐ కన్నబాబు 15 వేల రూపాయలు లంచం డిమాండ్ చేస్తున్నట్టు తెలిపారు. ఫిర్యాదుదారుడు నేరుగా ఏసీబీ అధికారులకు దృష్టికి తీసుకుని వెళ్లి ఫిర్యాదు చేయడంతో శుక్రవారం ఉదయం తాసిల్దార్ కార్యాలయంలో రైతు దగ్గర నుండి 12 వేల రూపాయలు లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నట్లు తెలిపారు. అతనిపై పూర్తి విచారణ చేపట్టి కేసు నమోదు చేసి రిమాండ్ తరలిస్తున్నట్లు తెలిపారు.

# మార్చి 31 పోరుబాట సదస్సును విజయవంతం చేయండి.

## - బియూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ వెంకటేశ్వర్లు

శ్రీకాకుళం మార్చి 28 మేజర్ న్యూస్:



రి విద్యారంగం– ఆర్థిక రంగం సమస్యల సాధన కోసం యుటిఎఫ్ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న సదస్సులో భాగంగా ఈ నెల 31న శ్రీకాకుళంలో జిల్లాలో జరుగు సదస్సు కోసం యుటిఎఫ్ ఉత్తరాంధ్ర నాయకత్వ సన్నాహక సమావేశం యుటిఎఫ్ రాష్ట్ర కోశాధికారి రెడ్డి మోహన్ రావు అధ్యక్షతన ఆన్లైన్లో నిర్వహించడమైనది.ఈ సందర్భంగా యుటిఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన జీవో 117 ను రద్దుచేసి దానికి ప్రత్యామ్నాయంగా ప్రస్తుత ప్రభుత్వం చేపడుతున్న సంస్కరణలు ప్రభుత్వ పాఠశాలలను విద్యార్థులకు దూరం చేసేవిగా, పాఠశాల సంఖ్య తగ్గించేదిగా ఉన్నాయని. 12 వేలకు పైగా ఉన్న ఏకోపాధ్యాయ పాఠశాల సంఖ్య ఇంకా పెరిగి 20వేలకు పైగా చేరేలా ఉన్నాయని, మోడల్ ప్రాథమిక పాఠశాల పేరుతో 3,4,5 తరగతుల తరలింపు వలన ప్రాథమిక పాఠశాలలు కుదింపు, యూపీ పాఠశాలను, హై స్కూల్ ౦2 పాఠశాలను డౌన్ గ్రేడ్ చేయడంవల్ల 6,7,8 తరగతుల విద్యార్థులు విద్యకు దూరమై డ్రాప్స్ గా మారి చైల్డ్ మ్యారేజెస్ పెరిగే అవకాశం ఉందని, 11వ తరగతి రద్దు చేయడం వల్ల బడుగు బలహీన వర్గాల పిల్లలు విద్యను కొనుక్కోవాల్సి వస్తుందని , ప్రభుత్వాలు చేపట్టిన చర్యలు వలన 10 లక్షల మంది విద్యార్థులు ప్రైవేట్ పాఠశాల తరలిపోయారని ప్రస్తుతం 34 లక్షల మాత్రమే ప్రభుత్వపాఠశాలల్లో ఉన్నారని, ఈ సంస్కరణ వల్ల ఇంకా తగ్గే ప్రమాదం ఉంది.ప్రతి గ్రామపంచాయతీలో 5 తరగతులు, 5 మంది ఉపాధ్యాయులు, 5 తరగతి గదులతో, విద్యార్థుల సంఖ్యతో సంబంధం లేకుండా మోడల్ ప్రాథమిక పాఠశాల ఏర్పాటు చేయాలని ,ప్రాథమికోన్నత పాఠశాలను యధాతథంగా కొనసాగించాలని, ప్లస్ 2 పాఠశాలను కొనసాగించాలని ఈ సదస్సు ద్వారా ప్రభుత్వాన్ని కారణం ఉన్నామని తెలియజేశారు.ఉద్యోగ ఉపాధ్యాయులకు గత ప్రభుత్వం 11వ పిఆర్సి అరియర్లు, డిఏ,పిఎఫ్, ఏపీజిఎల్లై, మెడికల్ బిల్లు , సరెండర్ లీవ్ వంటి ఉద్యోగుల దాచుకున్న డబ్బులు చెల్లించకుండా 25 వేల కోట్లు పైగా బకాయిలు పెట్టింది ఇప్పుడు అవి 30 కోట్లకు చేరాయి. ఈ కూటమి ప్రభుత్వం అరకొరగా బకాయిలు చెల్లిస్తుంది ఇంకా 20 కోట్లు ఉన్నాయని ఈ బకాయిలు వెంటనే చెల్లించాలని, 12వ పిఆర్సి చైర్మన్ రాజీనామా చేసి 9నెలలు కావస్తున్న ఇప్పటికీ నూతన చైర్మన్ నియమించలేదని వెంటనే చైర్మన్ నియమించి ఐఆర్ 30% ప్రకటించాలని చెల్లించాలని కోరారు. సిపియస్ విధానం రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని ప్రవేశపెట్టాలని, కనీసం కేంద్రం ప్రవేశపెట్టి మెమో నెం 57 ను అమలుచేసి 2003 డీఎస్సీ వారికి వెంటనే పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం, పాఠశాలల పరిరక్షణ కోసం, బకాయిలు చెల్లించడం కోసం శ్రీకాకుళంలో మార్చి 31వ తేదీన అంబేద్కర్ ఆడిటోరియంలో జరుగు రాష్ట్ర సదస్సుకు ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శులు,అన్ని జిల్లాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణ, చట్ట వ్యతిరేక కార్యకలాపాల నిర్మూలనకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి

## జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి

పలాస, మార్చి 28, మేజర్న్యూస్



కాశీబుగ్గ సబ్ డివిజన్ పరిధిలో నేరాల కట్టడి, చట్ట వ్యతిరేక కార్యకలాపాల నిర్మూలనకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి అని శ్రీకాకుళం జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి కాశీబుగ్గ పోలీసు అధికారులను ఆదేశించారు.వార్షిక తనిఖీల్లో భాగంగా శుక్రవారం కాశీబుగ్గ డీఎస్పీ కార్యాలయాన్ని జిల్లా ఎస్పీ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్యాలయ పరిసరాలు, ముఖ్యమైన రికార్డుల నిర్వహణ, పెండింగ్ గ్రీవెన్స్ కేసులు, పాత నేరస్థులు, సస్పెక్ట్ షీట్స్ తదితర అంశాలు పై వివరాలను అడిగి తెలుసుకున్నారు. శాంతి భద్రతల పరిరక్షణ, నేర నియంత్రణ, మహిళా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత గా విధులు ఉండాలని, అట్రాసిటీ, ప్రాపర్టీ, మహిళ సంభదిత కేసుల దర్యాప్తు త్వరిత గతిన పూర్తి చేసి,ఫోక్సో వంటి కేసులలో నిర్ణీత 60 రోజుల్లో దర్యాప్తు పూర్తి చేసి ఛార్జ్ షిట్ లను కోర్టులో దాఖలు చేయాలన్నారు.బాలికలు, మహిళలు మిస్సింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అత్యధిక ప్రాధాన్యతతో వాటిని విచారించి,అదృశ్యమైన వారి జాడ తెలుసుకోవాలని ఆదేశించారు.సబ్ డివిజన్ పరిధిలో రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని,నిరంతరం డ్రోన్ కెమెరాలు వినియోగించి చట్ట వ్యతిరేకమైన అసాంఘిక కార్యక్రమాలపై నిఘా ఏర్పాటు చేసి చట్ట ప్రకారం చర్యలు చేపట్టాలని సూచించారు.అలాగే వార్షిక తనిఖీల్లో భాగంగా శుక్రవారం కాశీబుగ్గ సబ్ డివిజన్ పరిధిలోని కవిటి పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్పీ మహేశ్వర రెడ్డి సందర్శించి ముఖ్యమైన రికార్డులు నిర్వహణ కేసుల దర్యాప్తు ఫైల్ ను క్షుణ్ణంగా పరిశీలించారు.ప్రతిరోజు గ్రామాల్లో సందర్శించి గ్రామాల్లో ఏటువంటి అసాంఘిక కార్యాకలపాలు, గొడవలు, ఘర్షణకు జరగకుండా గ్రామస్థులతో మమేకమై,ముందస్తు సమాచారం సేకరించి పటిష్ట చర్యలు చేపట్టాలని అధికారులను జిల్లా ఎస్పీ సూచించారు.ప్రతి రోజు వాహనాలు తనిఖీలు నిర్వహించి గంజాయి వంటి మత్తు పదార్థలు అక్రమ రవాణాను అరికట్టాలని సూచించారు.ఈయన వెంట కాశీబుగ్గ డిఎస్పీ వి.వెంకట అప్పారావు తోపాటు సబ్ డివిజన్ పరిధిలో గల సీఐలు ఉన్నారు.

### సి ఐ శంకర్రావు, ఎస్సై లోకేష్ కుమార్ ఆధ్వర్యంలో

# ఇప్పలవలసలో సంకల్పం, యాంటీ డ్రగ్ అవేర్నెస్ ప్రోగ్రాం







మెరకముడిదాం, మార్చి 28, మేజర్న్యూస్

మండలంలో ఇప్పలవలస గ్రామంలో సంకల్పం పేరుతో యాంటీ డ్రగ్ అవేర్నెస్ ప్రోగ్రాం ను చీపురుపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ జి. నాగరాజు, బుదరాయవలస సబ్ ఇన్స్పెక్టర్ జె.లోకేష్ కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించినట్లు బుదరాయవలస ఎస్సై లోకేష్ కుమార్ తెలియజేశారు. దీంతోపాటు ప్రస్తుతం సమాజంలో జరుగుతున్న సైబర్ నేరాలు వాటి నియంత్రణపై ప్రజలకు అవగాహన కల్పించారు. రోడ్డు ప్రమాదాలపై జాగ్రత్తగా ఉండాలని సూచించారు. జూదం మత్తు పానీయాలకు లోనవ్వకుండా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని ఈ సందర్భంగా కోరారు. గ్రామాల్లో ఏవైనా అసాంఘిక కార్యక్రమాలు జరిగితే వెంటనే పోలీసులు దృష్టిలోకి తీసుకురావాలని అలాంటి వాటిపై వెంటనే చర్యలు తీసుకుంటామని గ్రామస్తులకు తెలియజేశారు.

### పలాస వ్యవసాయమార్కెట్ కమిటీ చైర్మన్‌గా

# మల్లా శ్రీనివాసరావు

పలాస,మార్చి 28,మేజర్ న్యూస్.



పలాస వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా మల్లా శ్రీనివాసరావు ను నియమిస్తు రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది.పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష, తెదేపా పలాస నియోజకవర్గ సమన్వయకర్త వై వెంకన్న చౌదరి కి వీరవిధేయుడిగా ఉన్న శ్రీనివాసరావును రెండోసారి ఎఎంసి చైర్మన్ పదవి వరించింది.ఈయన 2015 నుంచి 2020 వరకూ ఎఎంసి చైర్మన్ గా పనిచేసిన అనుభవం ఉంది.ప్రముఖ జీడి వ్యాపారిగా గుర్తింపు ఉన్న శ్రీనివాసరావు ప్రస్తుతం జీడిపప్పు ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు.గతం లో ఈయన రాష్ట్ర టీడీపీ కోఆర్డినేషన్ కమిటీ కార్యదర్శిగా,ఖుర్దా డివిజన్ రైల్వే అభివృద్ధి కమిటీ సభ్యునిగా పనిచేసారు.దీంతో పాటుగా అనేక పార్టీ పదవుల్లో కొనసాగారు.ఈయన భార్య మల్లా లతారాణి గతంలో పలాస కాశీబుగ్గ మున్సిపల్ కౌన్సిలర్ గా బాధ్యతలు నిర్వహించారు.తనకు పదవి ఇవ్వడానికి కృషి చేసిన ఎమ్మెల్యే గౌతు శిరీష,యార్లగడ్డ వెంకన్నచౌదిరి, కేంద్ర, రాష్ట్ర మంత్రులు కింజరాపు రామ్మోహన్నాయుడు, కింజరాపు అచ్చెన్నాయుడు, పార్టీ అధ్యక్షుడు కలమట వెంకటరమణ, మాజీ మంత్రి గౌతు శ్యామ సుందర శివాజి కి కృతజ్ఞతలు తెలిపారు. తనపై ఎంతో నమ్మకంతో ఈ పదవి ఇచ్చారని,ఎఎంసి అభివృద్ధికి కృషి చేస్తానని శ్రీనివాసరావు తెలిపారు

# రేషన్ కార్డుదారులకు ఇకెవైసి తప్పనిసరి

## పలాస తహశీల్దార్ కళ్యాణ చక్రవర్తి



**పలాస, మార్చి 28, మేజర్‌న్యూస్.**

రేషన్ కార్డు లబ్దిదారులు ఇకెవైసి చేయించుకోవడం తప్పనిసరి అని పలాస మండల తహసిల్దార్ టి కల్యాణ చక్రవర్తి అన్నారు. గురువారం తహసిల్దార్ కళ్యాణ చక్రవర్తి కి ఇకెవైసి కేంద్రాల వద్ద ఇబ్బందులు పడుతున్న పలువురు ఫిర్యాదు చేయడంతో తహసిల్దార్ కళ్యాణ చక్రవర్తి నెహ్రూనగర్ లోని వాడ శ్రీకాంత్ డిపోను పరిశీలించగా మండుటెండలో లబ్దిదారులు బారులు తీరి ఉండడాన్ని గుర్తించారు.దీనిపై ముందుగా డీలర్ శ్రీకాంత్ మాట్లాడగా సర్వర్ లేటు అవుతుండడంతో ఇకెవైసి వేగంగా కావడం లేదని,లబ్దిదారులకు పూర్తిస్థాయి సమాచారం లేకపోవడంతో చాలా మంది రాలేకపోతున్నారని,గడువు తక్కువుగా ఉండటం వల్ల పూర్తిస్థాయిలో జరిగే అవకాశాలు కనిపించడం లేదని అన్నారు. దీనిపై తహసిల్దార్ డిపో వద్ద నుంచే జిల్లా ఉన్నతాధికారులతో మాట్లాడి రేషన్ కార్డు లబ్దిదారులు ఇకెవైసికి పడుతున్న ఇబ్బందులు వివరించి వాటిని నివృత్తి చేయాలని కోరారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ నెలాఖరులోగా లబ్దిదారులు ఇకెవైసి చేయించుకోవాలని, సమయం తక్కువుగా ఉందని,అందుకోసం ఉన్నతాధికారులతో మాట్లాడి నెట్ స్పీడ్ పెంచమని కోరామన్నారు.రేషన్ కార్డులో ఉన్న ప్రతీ ఒక్కరూ తంబ్ వేయాల్సి ఉంటుందని, పిల్లలు చదువు నిమిత్తం ఇతర ప్రాంతాలలో ఉన్నట్లయితే వారు చదువుకున్న ప్రాంతాలలో ఉన్న డిపోల వద్దకు ఆధార్ కార్డు తీసుకువెళ్లి తంబ్ వేసుకొని వెసులుబాటు కూడా ఉందన్నారు.దీనిని ప్రజలు అంతా గుర్తించి ఇకెవైసి తప్పని సరిగా చేయించుకోవాలని తహసిల్దార్ కళ్యాణ చక్రవర్తి స్పష్టం చేశారు.

# ఉద్యోగుల మ్యాచింగ్ గ్రాంట్ సంపూర్ణ విడుదల హర్షనీయం

### ఏపీసీపీఎస్ఈఏ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మెండ.రామారావు, తలగాన చంద్రశేఖర్



**శ్రీకాకుళం, మార్చి 28, మేజర్‌న్యూస్**

సిపిఎస్ ఉద్యోగులకు 2,300 కోట్ల రూపాయలు మ్యాచింగ్ గ్రాంట్ బకాయిలను వారి వ్యక్తిగత ఖాతాలలో సంపూర్ణంగా జమ చేయడం పట్ల ఏపీసీపీఎస్ఈఏ, శ్రీకాకుళం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మెండ.రామారావు, టి. చంద్రశేఖర్ సంతోషం వెలిబుచ్చారు. ఈ సందర్భంగా నివాసంలో మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో 12 నెలల మ్యాచింగ్ గ్రాంట్ బకాయిలు ఎప్పుడూ బకాయిల్లో ఉండేవని , దానివలన సిపిఎస్ ఉద్యోగులు లక్షల్లో నష్టపోయే వారని అన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం సిపిఎస్ ఉద్యోగుల బకాయిలను 0 నెలలకు తీసుకురావడం చాలా ఆనందంగా ఉందని, గడచిన 18 సంవత్సరాల కాలంలో జీరో నెలలు మ్యాచింగ్ గ్రాంట్ ఉండటం చాలా అరుదని అన్నారు. మ్యాచింగ్ గ్రాంట్ ను ఒకేసారి విడుదల చేసిన గౌరవ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి, కూటమి ప్రభుత్వానికి జిల్లాలో ఉన్న సుమారు 420 వేల మంది సిపిఎస్ ఉద్యోగులు ధన్యవాదాలు తెలియజేస్తున్నారని అన్నారు. అదేవిధంగా సిపిఎస్ ఉద్యోగులకు ఇన్కమ్ టాక్స్ కట్టిన డిఏ బకాయిలు 2021 నుండి గ్రీన్ ఛానల్ లోనే ఉన్నాయని వాటిని కూడా త్వరలోనే చెల్లిస్తారన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. సిపిఎస్ ఉద్యోగులకు కూటమి ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన హామీలను త్వరలోనే నెరవేర్చాలని వారు కోరారు.

# పి.భీమవరంలో ఐదు త్రాగునీటి చేతి బోర్లకు శంకుస్థాపన చేసిన కూటమి నేతలు



**బుచ్చయ్యపేట, మార్చి 28, మేజర్‌న్యూస్**

మండలంలో పి భీమవరం గ్రామ పంచాయతీలో వాడి రైతుల వ్యవసాయ కల్లాలు దగ్గర ఐదు త్రాగునీటి చేతి బోర్లు కు గురువారం విశాఖ డైరీ డైరెక్టర్ గేదెల సత్యనారాయణ చేతుల మీదగా శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే కే ఎస్ ఎన్ ఎస్ రాజు ఆదేశాలతో మండల పరిషత్ నిధులతో ఏర్పాటు చేసినట్లు కూటమి నేతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ డి నాగేశ్వర దేవి, తెదేపా మండల పార్టీ అధ్యక్షులు గోకివాడ కోటేశ్వరరావు, మండల ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు దేవర అప్పారావు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. స్థానిక నాయకులు పినపోలు రామదాసు, కంఠంరెడ్డి శ్రీరామ్మూర్తి, వలివిరెడ్డి రాజు కలిసి కూటమి నేతలను సాలువతో ఘనంగా సత్కరించారు. వీరితో పాటు గ్రామంలో ఉన్న కూటమి నేతలు పాల్గొన్నారు.

# కొనాల శ్రీనుకు ఘన నివాళులు.

**నక్కపల్లి మార్చి 28 మేజర్ న్యూస్**



మండలం లోని చీడిక గ్రామానికి చెందిన గిరిజన నాయకులు, వైస్సార్సీపీ తరపున స్థానిక సంస్థల ఎన్నికల్లో జడ్ పి టి సి అభ్యర్థి గా పోటీ చేసి స్వల్ప తేడాతో ఓడిపోయాన కొనాల శ్రీను మృతి పట్ల రాష్ట్ర కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ రామకృష్ణ సంతాపం వ్యక్తం చేశారు. శ్రీను మరణ వార్త తెలుసుకున్నా ఆయన అక్కడకు చేరుకొని ఘనంగా నివాళులు అర్పించారు. శ్రీను మరణం గిరిజన ప్రాంతంలో ఉన్న గిరిజనులకు పెద్ద లోటు అని రామకృష్ణ అన్నారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఆయనతోపాటు పరామర్శించిన వారిలో మాజీ సర్పంచ్ గండేపల్లి ప్రకాష్ రావు ఉన్నారు.

# ఖాదర్ బాబా దర్బార్ ఒక తపో క్షేత్రం

### సత్య సాయి ట్రస్ట్ ప్రతినిధి దివ్యామృత స్వామిజీ

**విజయనగరం టౌన్, మార్చి 28, మేజర్ న్యూస్**



సూఫీ మహనీయులు హజరత్ ఖాదర్ బాబా దర్బార్ ఒక తపో క్షేత్రమని సత్య సాయి ట్రస్ట్ ఉచిత క్యాన్సర్ హాస్పిటల్ కార్య నిర్వాహక ప్రతినిధి దివ్యామృత స్వామిజీ తన అనుభూతిని వ్యక్తం చేశారు. ఇదొక అన్నపూర్ణ క్షేత్రమని, ఇక్కడకి అందరూ రావోచ్చునని, ఈ క్షేత్రంలో అడుగుపెట్టిన ప్రతీ ఒక్కరీ అత్మజ్యోతి వెలుగించబడుతుందని అన్నారు. ఇక్కడ జరుగుతున్న సేవే ఒక ఆధ్యాత్మిక సందేశమని ఉద్బోధించారు. శృంగవరపుకోట మండలం చిన ఖండేపల్లి వద్ద సత్యసాయి ట్రస్ట్ తరుపున సుమారు రూ. 150 కోట్లతో నిర్మితమౌతున్న ఉచిత క్యాన్సర్ హాస్పిటల్ ప్రధాన నిర్వాహక ప్రతినిధిగా ఉన్న దివ్యామృత స్వామీజీ శుక్రవారం భీమిలి ఆనంద ఆశ్రమ స్వామీజీ రామకృష్ణ నంద, శిష్య బృందంతో కలిసి బాబామెట్టలోని ఖాదర్ బాబా వారి దర్బార్ ను సందర్శించారు. వీరికి ఖాదర్ షా దర్గా దర్బార్ ముతవల్లి( ధర్మకర్త) మొహమ్మద్ ఖలీలుల్లా షరీఫ్ షా తాజ్ ఖాదరీ సాబిరీ(ఖలీల్ బాబు), వారి తనయుడు అహమ్మద్ బాబు దర్బార్ సంప్రదాయం ప్రకారం సాదర స్వాగతం పలికి, బాబా వారి శేష వస్త్రాలతో సత్కరించారు. అనంతరం బాబా వారి హుజూర్ లో పుష్పార్చన చేసి విశ్వశాంతికై ప్రత్యేక ప్రార్ధన చేశారు. ఈ సందర్భంగా రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని దర్బార్ లో జరుగుతున్న 27 వరోజు ఇఫ్తార్ విందును ఉపవాస దీక్షాపరులు, బాబా భక్తులు, ప్రజలకి దివ్యామృత స్వామిజీ, రామకృష్ణ నందాజీ తమ చేతుల మీదుగా వడ్డన చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

# మొండి బకాయి దారులకు నోటీసులు ఇవ్వండి

### నరసన్నపేట మేజర్ పంచాయతీ సాధారణ సభలో సభ్యుల డిమాండ్



**నరసన్నపేట మార్చి 28 మేజర్ న్యూస్ :**

నరసన్నపేట మేజర్ పంచాయతీ సాధారణ సమావేశం సర్పంచ్ బూరల్లి శంకర్ అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ మొండి బకాయిదారులపై చర్యలు చేపట్టాలని సభ్యులు సూచించారు. కమర్షియల్ భవనాలు వినియోగదారుల నుండి ఐదు లక్షల కంటే ఎక్కువ బకాయి ఉన్న యజమానులకు తక్షణమే నోటీసు అందించాలని, ఇంటి పన్ను, నీటి పన్ను బకాయిల వసూలుకు సిబ్బంది చర్యలు వేగవంతం చేయాలని సూచించిన పాలకవర్గ సభ్యులు. గత కొన్ని సంవత్సరాలుగా మంచినీటి కొళాయి కనెక్షన్ కలిగిన వారి నుండి సుమారు 30 లక్షల రూపాయల వరకు బకాయిలు ఉన్నాయని, వాటి వసూలుకు తక్షణమే చర్యలు చేపట్టాలని వార్డ్ మెంబర్లు సూచించారు. గ్రామపంచాయతీ సిబ్బంది నిర్దేశిత సమయాలు నిర్ధారణకై బయోమెట్రిక్ యంత్రాన్ని ఏర్పాటు చేయాలని సభ్యులు ఏకగ్రీవంగా సూచించారు. గ్రామపంచాయతీ స్థలాల్లో అక్రమణదారుల నుండి అద్దె వసూలులో జాప్యంపై సభ్యులు ధ్వజమెత్తారు. మేజర్ పంచాయతీ కాంట్రాక్ట్ కార్మికుల నియమకాలకు టెండర్ పద్ధతిని ఉపయోగించాలని, ప్రతి సంవత్సరము టెండర్లు పిలిచి నియామకాలు చేపట్టాలని సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది. ఈ సమావేశంలో మేజర్ పంచాయతీ ఉప సర్పంచ్ కృష్ణ బాబు, ఈ. ఓ ద్రాక్షాయిని, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు